# కరీంనగర్ వార్త



కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్నసిరిసిల్ల

సోమవారం 26, జూన్ 2023 | 16 పేజీలు


## బిజెపిలో ఇమడలేకపోతున్న ఈటల..?

**ఆ ముగ్గురు పొమ్మనలేక పోగపెడుతున్నారు..?**

**పార్టీ మారాలంటూ ఈటల సన్నిహితులు, కార్యకర్తలు ఒత్తిడి తీసుకువస్తున్నారు**

**మీరు గీత దాటి వస్తారా.. మమ్మల్ని దాటి పొమ్మంటారా**



**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర రాజకీయాలలో ఏ రాజకీయ పార్టీలో ఉన్న 2004 నుండి ఇప్పటి వరకు ప్రజా నాయకుడు.

2 లో..




## యువత డ్రగ్స్‌కు బానిస కావద్దు

**జగిత్యాల జిల్లా ఎస్పీ ఎగ్గడి భాస్కర్** 2 లో..

**డ్రగ్స్ గంజాయి నివారణకు జిల్లా పోలీసు శాఖ పటిష్ట చర్యలు**

**తల్లిదండ్రులు పిల్లల ప్రవర్తనపై దృష్టి సారించాలి**



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త** : ప్రపంచ మాదకద్రవ్యాల నివారణ దినోత్సవంను పురస్కరించుకొని డ్రగ్స్ కు యువత బానిస కావద్దు–బంగారు భవిష్యత్తు నాశనం చేసుకోవద్దని జిల్లా ఎస్పీ ఎగ్గడి భాస్కర్ యువతకు సూచించారు. డ్రగ్స్ వాడకం సంతోషంతో మొదలై దు:ఖంతోనే అంతమౌంతుందని అన్నారు.









# బిజెపిలో ఇమడలేకపోతున్న ఈటల..?

మొదటి పేజీ తరువాయి..

అన్న పదానికి సేవకుడేనన్న నానుడికి కట్టుబడి ప్రజల నీడలో తనదైన ఒక గుర్తింపు తెచ్చుకున్న ఆనాటి లెఫ్టిస్టు బావాలు గల వ్యక్తి 2004 ఎన్నికల నుండి 2021 ఉప ఎన్నికల వరకు తనదైన ప్రజాస్వామ్య పంతలో ప్రజానాయకుడిగా 20సంవత్సరాల కాలంలో ఏడుసార్లు శాసనసభ్యునిగా గెలుపొందడమంటే నేటి సమకాలిన రాజకీయాలలో అంత సులభసాధ్యం కాదు. 2018 ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీలో గెలుపొంది రెండోవ సారి చిట్టచివరి క్షణంలో మంత్రి పదవి పొంది నాటి నుండి అధిష్ఠానంలో కేసిఆర్కు, ఆయన కుటుంబంలోని అనుమాయులకు ఆయన ఎదుగుదల, ఆయన ప్రజాసంబంధాలు వాళ్లు ఓర్వలేక ఎన్నో ఇక్కట్లకు గురిచేసి నచ్చని కోడలు సీతమ్మతల్లిలా ప్రవర్తించిన బురద చల్లి అగచాట్లకు గురిచేసి అవతాలికి సాగనంపారు. ఆనాటి నుండి ప్రజాస్వామ్యబద్ధంగా బిఆర్ఎస్ ప్రభుత్వంలో కుటుంబ రాచరికపాలన నడుస్తుందని, ప్రజాస్వామ్య పాలనకు పునాదులు వేసి కూకటివేళ్లతో కేసిఆర్ ప్రభుత్వాన్ని కూల్చివేయాలన్న సకల్పంతో తనకున్న లెఫ్టిస్టు బావాలను పక్కనబెట్టి అప్పటి రాజకీయ పరిస్థితులకు అనుగుణంగా తన మనోభావాలకు వ్యతిరేకంగా భారతీయ జనతా పార్టీలో అడుగుపెట్టిన ఈటల రాజేందర్ 2021 అక్టోబర్లో జరిగిన ఉప ఎన్నికలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగం అస్త్ర, చస్త్రాలు ఉపయోగించిన ఎట్టకేలకు ఈటల రాజేందర్ విజయం సాధించడం పూర్తిగా ఈటల రాజేందర్కు ఉన్న వ్యక్తిగత ప్రజాబలం ఆయన చేసిన సేవలు, ఆయన ప్రజలకు అందుబాటులో ఉన్న విధానం, ఆయనకు ఉన్న ప్రజాబలం దానికి తోడు జాతీయ పార్టీ అయిన భారతీయ జనతా పార్టీ అభ్యర్థి కావడంతో బిజెపి సిగలో మూడో పుష్పంగా ఈటల విరబూసాడు. అయిన 24మాసాలు గడిచిన భారతీయ జనతా పార్టీ బిఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన అవినీతి అక్రమాలపైగానీ, కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతిలో గానీ, లిక్కర్ స్కాం కేసులో కేసిఆర్ కూతురు కల్వకుంట్ల కవితపై గానీ, ఎనిమిది సంవత్సరాలలో తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్లో జరుగుతున్న వందలాది కోట్ల రూపాయల పేపర్ లీకేజీ స్కాంలపై గానీ, కేంద్రంలో అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో కేసిఆర్ ప్రభుత్వాన్ని ప్రజల ముంగిట దోషిని చేయాలని బయటకు వచ్చిన ఈటల రాజేందర్, కాంగ్రెస్ నుండి బిజెపిలోకి వచ్చిన కోమటిరెడ్డి రాజగోపాల్రెడ్డిల ఆశయాలు.. ఆకాంక్షలు ఇక ఏమాత్రం నెరవేరుతాయో లేదోనన్న డోలయమానంలో వారిపురు కొట్టిమిట్టాడుతున్న తరుణంలో కర్ణాటక రాష్ట్రంలో అనుహ్య రీతిలో అక్కడి బిజెపి ప్రభుత్వం అధికారం కోల్పోవడం, సాధారణ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపొందడంతో దక్షిణాది రాష్ట్రాలలో గత వారం రోజులుగా ఈ నైఋతి పవనాలు వీచినట్లుగా కాంగ్రెస్ పవనాలు వీస్తున్నాయి. కర్ణాటక ఎన్నికల ముందు వరకు తెలంగాణలో బిజెపి పార్టీ రాష్ట్ర నాయకులు.. నాయన పులివచ్చే...? అదిగో పులివచ్చే.. ఇదిగో పులివచ్చే అంటూ కేసిఆర్ సర్కార్పై అవినీతిని బట్టబయలు చేసిందిలేదు. కేసిఆర్ను, కవితలను అరెస్టులు చేస్తారని ఉత్తర కుమారుల ప్రగల్బాలు పలికిన బిజెపి నేతలు ఈ రోజు వరకు కూటిలోని రాయిని తీయలేకపోయారు. దీనితో ఇటు రాష్ట్రంలో అటు దేశంలో బిఆర్ఎస్ బిజెపిలు ఒకరిపై ఒకరు అవాక్కులు, చెవాక్కులు, మాటల తుటాలు ఒక్కసారిగా ఇరువైపులా ఆగిపోవడంతో బిఆర్ఎస్కు, బిజెపికి అంతర్గత రాజకీయ ఒప్పందాలు జరిగాయని రాజకీయ విశ్లేషకులు, మేధావులు, రాజకీయ ప్రతిపక్ష పార్టీలు, ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియా, సోషల్ మీడియా, ప్రచార సాదనాలు కోడై కూస్తుండడంతో.. నిన్న మొన్నటి వరకు తెలంగాణలో బిఆర్ఎస్ పార్టీకి, బిజెపి పార్టీయే ప్రత్యామ్నాయ పార్టీగా అన్ని వర్గాల వారు భావించారు. ఒక్కసారిగా ఋతుపవనాలు ఎదురు తిరగడంతో మేఘాలు కమ్ముక్కుపోయాయి. బిజెపి పార్టీకి రెండు మాసాల క్రితం ఉన్న గ్రాఫ్ ఈరోజుకు తగ్గిపోయిందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. వీటికి తోడు ఈటల రాజేందర్ ఆశయం, కోమటిరెడ్డి రాజగోపాల్రెడ్డి ఆశయం రాష్ట్రంలో పరిపాలన మార్పు జరగాలన్నది, ఇక బిజెపి పార్టీతో అవుతుందా..? కాదా.. అన్న మీమాంసలో కొట్టుమిట్టడుతున్నారు. దీనికి తోడు భారతీయ జనతా పార్టీలోని ఆరితేరిన ముగ్గురు సీనియర్ నేతలు ఈటల ప్రజల ఆధారణ, రాజకీయ వ్యూహాలను దూసుకుపోతున్న తీరును ఎక్కడికక్కడ కట్టడి చేసి ఆ ముగ్గురు ఒక్కటై అన్న రేపు 2023 చివరలో జరగబోతున్న అసెంబ్లీ సాధారణ ఎన్నికలలో రాష్ట్ర సిఎంగా ఓసి అయితే నువ్వు.. బిసి అయితే నేను.. ఎస్సి అయితే మీరు అంటూ కూడబలుకుకొని ఈటల రాజేందర్ను ఆరుమాసాలుగా పొమ్మనలేక పొగబెడుతుండడంతో ఈటల రాజేందర్ లోలోపల కుమిలిపోయినట్టు ఆయన సన్నిహిత వర్గాలు విశ్వసనీయంగా తెలిపాయి. ఈటల రాజేందర్కు పది మాసాల క్రితమే తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్షునిగా.. ? లేదా ఎన్నికల క్యాంపెనింగ్ ఛైర్మన్గా నియామకానికి బిజెపి అధిష్టానం సిద్ధపడినట్టు దానిని రాష్ట్ర బిజెపి నేతలు అడ్డుకున్నట్లు కరీంనగర్ జిల్లాలో శికారులు పుకారులు చేస్తున్నాయి. ఈ తరుణంలో ముదిరాజ్ సమాజిక వర్గానికి చెందిన బిసి నాయకుడు అయిన ఈటల రాజేందర్ను ఒకనాటి సొంత పార్టీ అభ్యర్థి అయిన కోమటిరెడ్డి రాజగోపాల్రెడ్డిని కాంగ్రెస్ పార్టీ కేంద్ర అధిష్టానం, రాష్ట్ర అధిష్టానం తమ పార్టీలోకి ఆహ్వానించినట్లు రాజకీయ వర్గాలు విశ్వసనీయంగా చర్చించుకుంటున్నాయి. బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఇప్పుడున్న అతివృష్టి, అనావృష్టి రాజకీయ పరిస్థితుల్లో కేసిఆర్ను ఎదుర్కొవడానికి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ముందు వరుసలో దూసుకుపోతుండడంతో పలు రాజకీయ పార్టీలకు చెందిన నేతలతో పాటు బిఆర్ఎస్ పార్టీలో ఎమ్మెల్యే భంపాం టికెట్లు రావని నిర్ధారణ చేసుకున్న వారు పలువురు మాజీలు కాంగ్రెస్ పార్టీవైపు అడుగులు వేస్తున్నట్లు విశ్వసనీయంగా తెలుస్తుంది. జూలై 2వ తేదిన ఖమ్మం జిల్లాలో జరుగుతున్న కాంగ్రెస్ పార్టీ సదస్సులో రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీ, ఏఐసిసి అధ్యక్షులు మల్లిఖార్జున ఖార్గే సమక్షంలో మాజీ మంత్రి జూపెల్లి కృష్ణారావు, పొంగులేటి శ్రీనివాస్రెడ్డితో పాటు పలువురు జాయిన్ అవుతున్నారు.

**హుజురాబాద్లో ఈటలపై సన్నిహితుల కార్యకర్తల ఒత్తిడి..** కేసిఆర్ను ఈటల రాజేందర్ ఎదుర్కొవాలంటే బలమైన జాతీయ రాజకీయ పార్టీ ప్రస్తుత తెలంగాణలో రాజకీయంగా రెండోవ స్థానంలో ఉన్న కాంగ్రెస్ పార్టీలోకి ఈటల రాజేందర్ ఆయన అనుచరవర్గం కాంగ్రెస్లోకి పోదాం అంటూ ఆయనపై తీవ్రంగా ఒత్తిడి తీసుకువస్తున్నారు. బిజెపి పార్టీలో ఉంటే వారు ముందుకు పోరు, మనల్ని ముందుకు పోనివ్వరు. రెంటికి చెడ్డ విధంగా మన పరిస్థితులు మారనున్నాయి. ఈటల రాజేందర్ కోరుకున్నట్లుగా కేంద్ర బిజెపి అధిష్ఠానం ఈయనకు సంపూర్ణ అధికారాలతో కూడిన బాధ్యత గల పదవి వారు ఇవ్వరు...? ఈ రాష్ట్ర అధిష్టానం ఇవ్వనియ్యరు. రేపు జరిగే ఎన్నికల్లో హుజూరాబాద్ నుండి బిజెపి పార్టీ అభ్యర్థిగానైనా, స్వతంత్ర్య అభ్యర్థిగానైనా పోటీ చేస్తే రాష్ట్రంలోని 119 స్థానాలలో గెలిచే మొదటి స్థానం హుజూరాబాద్ స్థానమే అవుతుంది. రేపు నువ్వు బిజెపి తరుపున గెలిచి ఏం లాభం, స్వతంత్ర్య అభ్యర్థిగా గెలిచి ఏం లాభం అంటూ పలు గ్రామాల సర్పంచులు, సింగిల్విండోల అధ్యక్షులు, బిజెపి జిల్లా, మండలాల నాయకులు సూటిగా ప్రశ్నించారు. హుజురాబాద్ నియోజకవర్గం నుండి వ్యక్తిగతంగా గెలుపునీదే అయినప్పుడు రాజకీయంగా గెంటివేసి అవినీతి పాలనకు నిన్ను అడ్డు తొలగించుకున్న కేసిఆర్ ప్రభుత్వాన్ని ప్రజాక్షేత్రంలో పడగొట్టడానికి బావస్వారూప్యం గల ఏ రాజకీయ పార్టీతోనైనా చేతులు కలిపి పోటి చేయ్యడానికి మనం ఎందుకు ఆలోచించకుండదు. బిజెపిలో ఎందుకు...? కొనసాగాలంటూ కార్యకర్తలు ఈటలను నిలదీస్తున్నారు. కాం గ్రెస్ పార్టీలోకి వెళ్దాం.. నీ ఆశయాలను నెరవేర్చుకుందాం.. నియోజకవర్గాన్ని బాగుపర్చుకుందాం.. అంటూ ఈటల రాజేందర్ను ద్వితీయశ్రేణి నేతలు, శ్రేయశీల కార్యకర్తలు ఒత్తిడి తెస్తున్నారు. మీరు ఏ పార్టీలోకి వెళ్లిన మీ వెంట మేము వస్తాం. బిజెపి పార్టీలో మనం ఎంతకాలం ఉన్న ఎదుగు ఉండదు.. బొదుగు ఉండదు. మీరు గీత దాటి మా వెంట వస్తారా.. మమ్మల్ని గీత దాటి పొమ్మంటారా.. అంటూ హుజూరాబాద్ నియోజకవర్గంలో పాత బిఆర్ఎస్ పార్టీ నేతలు, బిజెపి నేతలు, బిఆర్ఎస్ నుండి ఈటల వెంట వచ్చిన నేతలు, కార్యకర్తలు ఈటలపై తీవ్రంగా ఒత్తిడి తెస్తున్నారు. గత కొంత కాలం నుండి ఈటల రాజేందర్ బిజెపి క్రియాశీల కార్యక్రమాలకు దూర దూరంగా ఉంటున్నట్లు రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. ఈటల రాజేందర్ బిజెపి పార్టీలో ఇమడక కాంగ్రెస్ పార్టీలోకి రావడం అంటూ జరుగుతే దాదాపు మరో రెండు మాసాలలో జరగవచ్చునని ప్రస్తుత తరుణంలో జరగకపోవచ్చని, రెండు రోజుల క్రితం ఢిల్లీలో బిజెపి అధిష్ఠానం ముందు ఈటల, రాజగోపాల్ పెట్టిన విజ్ఞప్తులు అధిష్టానం ఏ మేరకు నెరవేరుస్తుందో వేచి చూసి సరైన సమయంలో సరైన నిర్ణయం తీసుకుంటారని రాజకీయ వర్గాలు వేచిచూస్తున్నాయి.

**ఈటల కాంగ్రెస్కు వస్తే.. 40ఏళ్ల చరిత్ర పునరావృతం అవుతుంది...** ఒకనాడు రాష్ట్రంలో కమాలాపూర్ శాసనసభ నియోజకవర్గం, హుజురాబాద్ శాసనసభ నియోజకవర్గానికి ఒక ప్రత్యేకత ఉండేది. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావించిన తర్వాత 1983లో జరిగిన శాసనసభ సాధారణ ఎన్నికలలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 202 స్థానాలు తెలుగుదేశం పార్టీకి రాగా, కరీంనగర్ పాత జిల్లా పరిధిలోని 13 శాసనసభ స్థానాలలో 12స్థానాలు తెలుగుదేశం పార్టీ గెలుపొందగా ఆనాడు కమలాపూర్లో టిడిపి అభ్యర్థి బింగి దామోదర్పై కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మాదాడి రామ్చంద్రారెడ్డి విజయకేతనం ఎగురవేసాడు. ఆనాటి నుండి ఈనాటి వరకు కనుమరుగైన కమలాపూర్ నుండి ప్రస్తుత హుజురాబాద్ శాసనసభ నుండి కాంగ్రెస్పార్టీ అభ్యర్థిగా ఎందరో పోటీ చేసిన ఎవరు గెలువలేదు. ఈటల రాజేందర్ ఆయన సన్నిహితులు కార్యకర్తలు, నియోజకవర్గ ప్రజల విజ్ఞప్తులను మన్నించి కాంగ్రెస్ పార్టీలోకి వస్తే ఆయన గెలుపు నల్లేరుపై నడకేనని 40 ఏళ్ల చరిత్ర పునరావృతం అవుతుందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

# యువత డ్రగ్స్కు బానిస కావద్దు

మొదటి పేజీ తరువాయి..

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** ప్రపంచ మాదకద్రవ్యాల నివారణ దినోత్సవంను పురస్కరించుకొని డ్రగ్స్కు యువత బానిస కావద్దు-బంగారు భవిష్యత్తు నాశనం చేసుకోవద్దని జిల్లా ఎస్పీ ఎగ్గడి భాస్కర్ యువతకు సూచించారు. డ్రగ్స్ వాడకం సంతోషంతో మొదలై దు:ఖంతోనే అంతమౌంతుందని అన్నారు. తల్లిదండ్రులు పిల్లల ప్రవర్తనపై అనునిత్యం దృష్టిపెట్టాలని ప్రవర్తనలో మార్పులు ఎప్పటికప్పుడు గమనిస్తూ సరైన మార్గ నిర్దేశం చేయాలని సూచించారు.డ్రగ్స్కు అలవాటు పడిన తర్వాత బాధపడిత ప్రయోజనం లేదని భవిష్యత్తును అందకారంలోకి వెళ్లిన వారవుతారని అన్నారు.మెదడు,నరాల వ్యవస్థ దెబ్బతిని శాశ్వత మానసిక వైకల్యం వచ్చే అవకాశాలుంటాయని అన్నారు.మాదకద్రవ్యాలు అమ్ముడం,సేవించడం రెండు నేరమని అన్నారు.నార్కోటిక్ డ్రగ్స్ అండ్ సైకోట్రాఫిక్ సబ్స్టాన్స్ యాక్ట్ 1985 ప్రకారం శిక్షార్హులు అవుతారని అన్నారు.చట్టాలు బలంగా ఉన్నాయని తర్వాత బాధపడి లాభం లేదని అన్నారు.పోలీస్ శాఖ జిల్లాలో డ్రగ్స్,గంజా నివారణ పట్ల యువతకు అనేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.గడిచిన 2022 సంవత్సరంలో జిల్లాలో గంజాయికి సంబంధించి మొత్తం 11 కేసులు నమోదయ్యాయి.ఇందులో 30 మందిని అరెస్టు చేయడంతోపాటు 17.620 కెజిల గంజాయిని,11 గంజాయి మొక్కలను సీజ్ చేయడం జరిగింది.2023 సంవత్సరంలో జిల్లాలో గంజాయికి సంబంధించి మొత్తం 05 కేసులు నమోదయ్యాయి.ఇందులో 13 మందిని అరెస్టు చేయడంతో పాటు 71.238 కెజిల గంజాయిని సీజ్ చేయడం జరిగింది.

## డానీ పోస్టు... మోడర్నిజంకి వ్యతిరేకం..

# మార్కిజం.. లెనినిజం

**మావోయిజాలని ఎత్తిపడదాం.. మావోయిస్టు రాష్ట్ర కమిటీ అధికార ప్రతినిధి జగన్**

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త**



ఇటీవల ఒక తెలుగు దినపత్రికలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంపై పలు విధాలైన వ్యాసాలు రాయడం జరిగిందని, ఆ వ్యాసాలపై పలువురు మేధావుల నుండి విమర్శలు సైతం వచ్చాయి. అయినప్పటికి డానీ వ్యాసాలు, మార్కిజం యొక్క అవగాహనకు పూర్తి వ్యతిరేకమైనవిగా మేధావులు గుర్తించారని డానీ తన తప్పుడు అవగాహనకి మద్దతుగా మార్కిజాన్ని వాడుకుని చరిత్రను వక్రీకరించడాన్ని భారత కమ్యూనిస్టు పార్టీ (మావో వాద్దస్టు) తెలంగాణ రాష్ట్ర కమిటీ అధికార ప్రతినిధి జగన్ ఆదివారం ఒక ప్రకటనలో డానీ రాసిన కథనాలను తీవ్రంగా ఖండించారు. మార్కిజాన్ని ఎవరైనా కేవలం అస్తిత్వవాదానికి, లేదా మతవాదానికి పరిమితం చేస్తూ ఆయా అస్తిత్వవాదం, మతవాదం యొక్క దృక్పథాల నుండి విశ్లేషణ చేయడమనేది మార్క్స్ వాదానికి పూర్తిగా విరుద్ధమైనదని జగన్ తన వాదనలో తీవ్రంగా దుయ్యబట్టారు. అదేవిధంగా మార్కిజంలో కాలీలు ఉన్నాయని, ఆ కాలీల పూరింపు అనేది అస్తిత్వాల ద్వారా జరగాలనే అవగాహన కూడా మార్కిజానికి వ్యతిరేకమైనదిగా అర్థం చేసుకోవాలి అన్నారు. ఈ విధంగానే డానీ అస్తిత్వవాదపు ముసుగులో మార్కిజాన్ని వాడుకుంటూ చరిత్రపై.. వర్గ పోరాటాలపై విశ్లేషణ చేయడమనేది మార్కిజం యొక్క సారానికి పూర్తిగా వ్యతిరేకమైందని జగన్ దుయ్యబట్టారు. డానీ నిజాం ముస్లిం కాబట్టే కమ్యూనిస్టులు సాయుధ పోరాటం చేసారని, తన వ్యాసంలో వ్యాఖ్యానించడం డానీ మొత్తం ఈ పోరాటానికి సూత్రదారి ఆర్య సమాజ్ అని, పాత్రదారి కాంగ్రెస్ అని కేవలం వీరికి కాల్బలం కమ్యూనిస్టులని, కమ్యూనిస్టు ప్రాపంచిక దృక్పథాన్ని మతవాత, బుర్జువాల సరసన చేర్చడం అనేది చరిత్రను తప్పుదోవ పట్టించే దుశ్చర్యగానే మనం చూడాలన్నారు. ఆనాటి కమ్యూనిస్టు పార్టీ యొక్క రివిసిస్టు నాయకత్వం విధానాలతోనే పోరాటం ఉపసంహరించుకోవడం జరిగిందన్నారు. అప్పటికే పోరాటం విముక్తి ప్రాంతాల దిశా కొనసాగడం, ప్రజాప్రభుత్వాలు ఏర్పడడం, భూ పంపిణీ, ఆస్తి పంపిణీలు జరగడం మనందరికి తెలిసిన విషయమేనని మావోయిస్టు నేత జగన్ తన ప్రకటనలో పేర్కొన్నారు. పోరాట విజయాలను అవగాహన చేసుకోవడంలోను అదేవిధంగా దేశవ్యాప్త సమగ్ర విప్లవ పంథాను నిర్ధారించుకోవడంలోని లోపం మూలంగా ఆనాటి రివిజనిస్టు కమ్యూనిస్టులోని వైరుధ్యాలు మొత్తం దేశవ్యాప్తంగా పుంజుకున్న తేబాగా-పున్న ప్రావాయిలర్, వర్లీ గిరిజన-తెలంగాణ సాయుధ పోరాటాలని నీరుగార్చాయని విషయాన్ని అవగాహన చేసుకోవాలని జగన్ తన లేఖలో పేర్కొన్నారు. నక్సల్బరి పోరాటం ద్వారా విప్లవ కమ్యూనిస్టు నాయకత్వం మాత్రమే తిరిగి ఆనాటి దీర్ఘకాలిక సాయుధ పోరాటం వారసత్వాన్ని ఎత్తిపట్టి ముందుకు తీసుకుపోవడం జరిగిందని జగన్ తన లేఖలో వివరించారు.

ఈ చారిత్రక సత్యాలను డానీ కేవలం పోస్టు మోడర్నిజం యొక్క పునాదిని విస్మరించి వక్రీకరించడం తన యొక్క మార్కిస్టు వ్యతిరేకతని తన వ్యాసంలో ప్రదర్శించుకున్నాడని జగన్ తన లేఖలో తీవ్రంగా దుయ్యబట్టారు. చరిత్రని అదేవిధంగా ఒక నిర్దిష్ట సామాజిక దశను అర్థం చేసుకోవడం అనేది ఒకనొక మౌలిక పద్ధతి నుండి అవగాహన చేసుకోవాలని మార్కిజం చెబుతుందన్నారు. నిర్దిష్ట ఉత్పత్తి శక్తులకు అనుగుణంగా ఉత్పత్తి సంబంధాలు ఉంటాయని ప్రతివర్గ పోరాటం ఉత్పత్తి సంబంధాలపై ఆధునిక ఉత్పత్తి శక్తులు చేస్తున్న తిరుగుబాట్ల చరిత్ర అని మార్కిస్టు అవగాహన అయితే డానీ ఈ అవగాహనకు బదులు చరిత్రని వర్గపోరాటాన్ని పోస్టు మోడర్నిజం పునాదిగా విశ్లేషణ చేస్తూ తన వాదానికి మార్కిజాన్ని ఏ రూపంలోనైన వాడుకోవాలని చూస్తున్నాడని జగన్ తన లేఖలో వాపోయారు. స్వతహా పోస్టు మోడర్నిస్టు అయిన డానీ ఎవరైనా పోస్టు మోడర్నిజం, పోస్టు మార్కిజం, పోస్టు సోషలిజం అని విమర్శిస్తే ఆయా వాదనలని తన కుతర్కంతో సోషలిజాన్ని పూర్తిగా ఆస్వాదించకుండాగానే అనంతర వాదానికి చోటు ఎక్కడ అని ప్రశ్నిస్తాడు. ఉత్పత్తి సాధనల నిరంతర అభివృద్ధి ఫలితంగా ఉత్పత్తి సంబంధాలలోను, సామాజిక సంబంధాలలోను నిరంతరమైన మార్పులు సంభవిస్తాయని జగన్ పేర్కొన్నారు. దాని ఫలితంగా స్థిరపడుతున్న సంబంధాలన్నీ పటపంచలయ్యే పరిస్థితుల్లో కనుమరుగై ఆయా నిర్దిష్ట సంబంధాల తాలుకు వర్గాల నుండి విభిన్నమైన బావజాల వాదనలు ప్రజల ముందుకు వస్తాయి. ఆ విధంగా వివిధ వర్గాలు మార్కిజం అనంతరమైన, ఆధునికం అనంతరమైన సోషలిజం, అనంతరమైన వాదనలను మార్కిజానికి- సోషలిజానికి- ఆధునికానికి వ్యతిరేకంగా ముందుకు తీసుకువచ్చాయి. ఈ అవగాహన లేని డానీ పోస్టు మోడర్నిజం రూపంలో చరిత్రని అవగాహన చేసుకుంటూ ఒక క్యాన్సర్ పుండులా తెలుగు సమాజంలో మార్కిజానికి వ్యతిరేకంగా వ్యాపించడం ప్రమాదకరమని మావోయిస్టు అధికార ప్రతినిధి జగన్ తన లేఖలో పేర్కొన్నారు. కావున అన్ని వర్గాల ప్రజలు డానీ ఒక పోస్టు మోడర్నిస్టు అతని వాదనలు మార్కిజం-లెనినిజం-మావోయిజం యొక్క మౌలిక దృక్పథానికి వ్యతిరేకమైనదని అతని అవగాహన నుండి మనం మార్కిజాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని జగన్ తన లేఖలో విజ్ఞప్తి చేసారు. అందుకోసం మార్కిజాన్ని నిరంతరంగా అధ్యాయనం చేయాలి, ఈరోజు చరిత్రని, వర్గపోరాటాలని వక్రీకరించే పరిస్థితిని మార్కిస్టు అవగాహన పెంచుకుని ఎదుర్కోవాలి. డానీ వంటి కుహనా మేధావుల నుండి మార్కిజం నేర్చుకునేది ఏమి ఉండదు. డానీ పోస్టు మోడర్నిజాన్ని ప్రజలు, ప్రజాస్వామ్య వాదులు పూర్తిగా వ్యతిరేకించి పోరాడాలని మావోయిస్టు రాష్ట్ర అధికార ప్రతినిధి జగన్ తన లేఖలో పేర్కొన్నారు.

## 48 సంవత్సరాల తర్వాత అపూర్వ కలయిక.. గురువులకు సన్మానాలు..

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:



చిన్ననాటి స్మృతులను గుర్తుచేసుకోవడానికి విద్యాభ్యాసం చేసిన రోజుల నాటి స్నేహితులను, విద్యనేర్పిన గురువులను సత్కరించుకోవడానికి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాలు వృద్ధాప్యంలో ఎంతో మానసిక మనోధైర్యాన్ని నూరిపోస్తుందని ముక్క శివకుమార్, అయిత యుగేందర్‌లు అన్నారు. ఆదివారం జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ బాలుర పాఠశాలలో 1975-76 బ్యాంచ్‌కు చెందిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం స్థానిక మాంగళ్య ఫంక్షన్ హాల్‌లో కన్నుల పండుగగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో శివకుమార్, యుగేందర్‌లు మాట్లాడుతూ ఆనాడు తల్లిద ంద్రుల కష్టార్జితానికి ప్రభుత్వ పాఠశాలలో గురువులు అంకితభావంతో వారు చేస్తున్న వృత్తిని దైవంగా భావించి వారు అందించిన విజ్ఞానాన్ని నేర్చుకుని పద్ధతులను అలవరుచుకుని అందరు జీవితంలో ఒక్కొక్క రంగంలో స్థిరపడి కొడుకులకు, బిడ్డలకు పెళ్లిళ్లు చేసి విశ్రాంతి తీసుకుంటున్న తరుణంలో 48 సంవత్స రాల గత స్మృతులను నెమరువేసుకోవడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు. తరగతి గదిలో ఆనాడు 50మంది విద్యార్థులు ఉన్న ఈరోజు ఎవరు ఎక్కడెక్కడ ఉంటున్నారో... సమాచారం సేకరించ లేకపోయామని వాపో యారు. చదువుకున్న పాఠశాలకు పూర్వ విద్యార్థుల అందరి తరు పున ఎదైనా మంచి కార్యక్రమం చేయాలని తీర్మాణం చేసారు. ఈ సందర్భంగా వారికి విద్యనేర్పిన ఆనాటి ఒకరిద్దరు గురువులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్ పవన్‌కుమార్, రిటైర్డ్ హెడ్ మాస్టర్ శీలం సారభద్రయ్యస్వామి, ముక్కా వెంకటేశ్వర్లు, మ్యాకమల్ల సుధాకర్‌లతో పాటు పలువురు పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## పాత్రికేయున్ని బెదిరించిన వ్యక్తిపై ఫిర్యాదు

పాలకుర్తి, ప్రభాతవార్త.

పాలకుర్తి మండలం బసంతనగర్‌కు చెందిన ముత్యం అనిల్ గౌడ్‌పై స్థానిక విలేకరులు పోలీస్ స్టేషన్‌లో ఆదివారం ఫిర్యాదు చేశారు. ముత్యం అనిల్ గౌడ్, అతని సోదరుడు ముత్యం రాము చేసే మట్టి వ్యాపారంపై మండలానికి చెందిన ఆంధ్రజ్యోతి దినపత్రిక విలేఖరి బాలసాని శ్రావణ్ గౌడ్‌ను వార్త ప్రచురించినందుకు చంపుతానని బెదిరించినట్లు బాధితుడు శ్రావణ్ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో తెలిపారు. వివరాల్లోకి వెళ్తే... శనివారం కన్నాల క్రషర్ల వద్ద అక్రమంగా మట్టి తరలిస్తున్నారని రెవెన్యూ అధికారులకు అందిన సమాచారం మేరకు పాలకుర్తి తహశీల్దార్ సునీత, ఆర్ఐ నంద కుమార్ సంఘటన స్థలానికి చేరుకొని, అక్కడ మట్టి తరలింపులో వినియోగిస్తున్న ఒక ప్రొక్లైన్, ఒక టిప్పర్‌ను సీజ్ చేశారు. ఈ సీజ్‌చేసిన వ్యవహారాన్ని రెవెన్యూ అధికారులు స్థానిక విలేకరులకు సమాచారం ఇచ్చారు. దీంతో ఆంధ్రజ్యోతిలోనే కాకుండా మిగతా అన్ని పత్రికల్లో కూడా దీనిపై వార్తలు ప్రచురితం అయ్యింది. ఈ విషయం జీర్ణించుకోలేక రాము గౌడ్ సోదరుడు అనిల్ ఆంధ్రజ్యోతి విలేఖరి బాలసాని శ్రావణ్ గౌడ్‌కు ఫోన్ చేసి తమ పేర్లు ఎలా రాస్తారని బెదిరించారు. తాను ఒక రౌడీ షీటర్‌నని, చంపుతానని శ్రావణ్‌ను బెదిరించారు. తమ పేర్లు పెట్టి ఎలా వార్త రాస్తారంటూ శ్రావణ్‌ను నానా దుర్భాషలాడారు. దీంతో బాధితుడు శ్రావణ్ ఆదివారం బసంతనగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.




### బెదిరింపును ఖండించిన పాలకుర్తి ప్రెస్‌క్లబ్...

మట్టి తరలింపునకు సంబంధించి ఆంధ్రజ్యోతి విలేకరి శ్రావణ్‌ని అనిల్ గౌడ్ బెదిరించడం పట్ల పాలకుర్తి ప్రెస్‌క్లబ్ కార్యవర్గం తీవ్రంగా ఖండించింది. ఈ మేరకు ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు కొంకటి రవీందర్, ప్రధాన కార్యదర్శి గొర్రె తిరుపతి శ్రావణ్ గౌడ్‌ను బెదిరించడం పట్ల వారు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. పత్రికా స్వేచ్ఛకు భంగం కలిగించే విధంగా అనిల్ గౌడ్ బెదిరింపులకు పాల్పడటం పట్ల మీడియా బయపడదని ఈ మేరకు కొంకటి రవీందర్, గొర్రె తిరుపతి అన్నారు. బెదిరింపులకు పాల్పడ్డ అనిల్ గౌడ్‌పై పోలీసులు చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.

## ముదిరాజ్‌లకు పాడి కౌశిక్ రెడ్డి క్షమాపణ చెప్పాలి

చందుర్తి, ప్రభాతవార్త.



ముదిరాజ్‌లపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి ముదిరాలకు క్షమాపణ చెప్పాలని మండల ముదిరాజ్ సంఘం సభ్యులు డిమాండ్ చేశారు. చందుర్తి మండల కేంద్రంలోని ముదిరాజ్ మండల సంఘం ఆధ్వర్యంలో ఆదివారం నిరసన వ్యక్తం చేశారు. ముదిరాజ్ మండల అధ్యక్షులు తుపాకుల రవి మాట్లాడుతూ ఒక పక్క ముఖ్యమంత్రికెసిఆర్ ముదిరాజ్ తల్లి పాలు తాగి పెరిగానని చెప్తూ ముదిరాజ్‌లను కడుపులో పెట్టుకొని చూసుకుంటూ అత్యున్నత పదవులు ముదిరాజ్‌లకు కేటాయిస్తూ ఉంటే ఈ కౌశిక్ రెడ్డి ముదిరాజ్‌లను అవహేళన చేస్తూ అసభ్య పదజాలాలను మాట్లాడుతూ యావత్ ముదిరాజ్ జాతిని అవమానించడం బాధాకరమని అన్నారు. ఖబర్దార్ కౌశిక్ రెడ్డి వెంటనేముదిరాజ్ జాతికి క్షమాపణలు చెప్పాలని, లేదంటే ఊర్లల్లో తిరగనియ్యకుండా చేస్తామని అన్నారు. కార్యక్రమంలోనాయకులు జంగలి సురేష్, శ్రీరాముల శ్రీనివాస్, ప్యాట్ల సతీష్, పిట్టల రాజేశం, పిట్టల దేవయ్య, గామ రాజు, రాజేష్ తదితరులున్నారు.

## సిసి రోడ్డు ప్రారంభం

పాలకుర్తి, ప్రభాతవార్త.

మండలంలోని బామ్లానాయక్ తండాలో ఎన్టీపీసీ యాజమాన్యం సిఎస్ఆర్ కింద 65లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన సిసి రోడ్డును ఆదివారం ఎన్టీపీసీ అధికారులు ప్రారంభించారు. సిఎస్ఆర్ కార్యక్రమంలో భాగంగా బామ్లానాయక్ తండాను ఎన్టీపీసీ యాజమాన్యం దత్తత తీసుకుంది. అనేక సిఎస్ఆర్ కార్యక్రమాల ద్వారా గ్రామ అభివృద్ధికి ఎన్టీపీసీ యాజమాన్యం దోహద పడుతుంది. ఈ కార్యక్రమంలో భాగంగానే 65లక్షల రూపాయల వ్యయంతో కొత్తగా సిసి రోడ్డు నిర్మాణాన్ని చేపట్టింది. రోడ్డు పూర్తి కావడంతో ఆదివారం ఎన్టీపీసీ అధికారులు ఇండిపెండెంట్ డైరెక్టర్ విద్యాధర వైశ్యంపాయన్, జితేంద్ర జయంతి లాల్ కన్నా, సంగీత వారియర్, ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ సునీల్‌కుమార్ తదితరులు హాజరయ్యారు. సర్పంచ్ రాజు నాయక్ అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో ఉప సర్పంచ్ తిరుపతి, పాలక వర్గ సభ్యులు శ్యామ్యూల్, రాజు, సమ్మక్క , శారద, జైపాల్ తదితరులతోపాటు గ్రామస్తులు పాల్గొన్నారు.




## కార్యకర్త కుటుంబానికి పార్టీ సభ్యత్వ పాలసీ చెక్ అందజేత

గోదావరిఖని, ప్రభాతవార్త.



బిఆర్ఎస్‌పార్టీ కార్యకర్తగా సేవలందించి, ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన రామగుండం కార్పొరేషన్ 13వ డివిజన్‌కు చెందిన పబ్బ రాజేందర్ కుటుంబానికి ఎమ్మెల్యే చందర్ ఆదివారం పార్టీ సభ్యత్వ రూ.2లక్షల ఇన్సూరెన్స్ చెక్‌ను మృతుని భార్య పబ్బ మమతకు అందజేశారు. ఈ సందర్భంగా రాజేందర్ పార్టీకి చేసిన సేవలను కొనియాడారు. ప్రతీ కార్యకర్తకు బిఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని ఆయన అన్నారు. రాబోయే కాలంలో రాజేందర్ కుటుంబానికి ఏ అవసరం వచ్చినా తాను అండగానిలుస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నాయకులు రాకం వేణు, బొడ్డు రవీందర్ తదితరులున్నారు.

## అన్నపూర్ణకాలనీలో మహాజన్ సంపర్క్ అభియాన్

గోదావరిఖని, ప్రభాతవార్త.

బిజెపి 3వ డివిజన్ 50వ బూత్ అధ్యక్షులు పల్లికొండ శ్రీనివాస్ ఆధ్వర్యంలో మల్కాపూర్ మండలం ఎన్టీపీసీ అన్నపూర్ణ కాలనీ మహాజన్ సంపర్క్ అభియాన్‌కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి గత 9 సంవత్సరాల్లో ప్రధాని మోడీ నిర్వహించిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను నిర్వహించి, ఇంటింటికి



స్టిక్కర్లు అంటించి, మిస్డ్ కాల్ ఇప్పించారు. కార్యక్రమంలో రామగుండం నియోజక వర్గ అసెంబ్లీ కన్వీనర్ పిడుగు క్రిష్ణ, నాయకులు పల్లికొండ నర్సింగ్, జూళ్ల విజయ్, మిట్టపల్లి సతీష్ కుమార్, మంథని శ్రీకాంత్, సాగి కిషన్ రావు, ఈదునూరి చిరంజీవి, దబ్బెట కమలాకర్, ఈదునూరి శ్రీకాంత్, కిసరి సాయి తదితరులున్నారు.

## విప్లవ కార్మికోద్యమ నేత డివి క్రిష్ణ ఆశయాలు కొనసాగిద్దాం

గోదావరిఖని, ప్రభాతవార్త.



విప్లవ కార్మికోద్యమ నేత సిపిఐఎంఎల్ ప్రజా పంథా రాష్ట్ర కార్యదర్శి డివి క్రిష్ణ ఆశయాలు కొనసాగిద్దామని పార్టీ రాష్ట్ర నాయకులు నంది రామయ్య పిలుపునిచ్చారు. ఎన్టీపీసీ ఐఎఫ్‌టియు కార్యాలయంలో డివి క్రిష్ణ ప్రథమ వర్ధంతి సభను ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా డివిక్రిష్ణ చిత్ర పటానికి నంది రామయ్య పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ నెల 26వ తేదీన హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ప్రథమ వర్ధంతి సభ జరుగుతుందని, అన్ని వర్గాల ప్రజలు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు జూపాక శ్రీనివాస్, తోకల రమేష్, ఆడేపు శంకర్, మార్త రాములు, గొల్లపలి చంద్రయ్య, కోడిపుంజుల లక్ష్మి, తూళ్ల శంకర్, ఇనుగాల రాజేశ్వర్, పి.రాజేందర్, ఎ.సారయ్య, కలువల రాయమల్లు తదితరులున్నారు.

# మూడవ సారైన టెండర్లకు మోక్షం లభించేనా

**నిధులు మంజూరైన ముందుకు సాగని పనులు**

**రెండు సార్లు టెండర్లు నిర్వహించిన ముందుకు రాని గుత్తేదార్లు**

**లింగన్నపేట లోలెవల్ వంతెనతో ఏటా తప్పని తిప్పలు**



*గంభీరావుపేట, ప్రభాతవార్త:*

మూడవ సారైన టెండర్లు దాఖలు జరిగి హైలెవల్ బ్రిడ్జి నిర్మాణపు పనులకు మోక్షం లభించేనా అని ప్రాంత ప్రజలు అనుమానాలు వ్యక్తంచేస్తున్నారు. నిధులు మంజూరైన టెండర్లకు గుత్తేదార్లు ఎవ్వరు ముందుకు రాకపోవడం హైలెవల్ బ్రిడ్జి నిర్మాణపు పనులు ఎక్కడ వేసిన గొగ్గలి అక్కడే అన్న చాందంగా వుందని ప్రజలు వాపోతున్నారు. టెండర్లకు నోటీఫీకేషన్ జారి చేసిన ఎవ్వరు ముందుకు రాకపోవడం ప్రతి ఏట మాదిరిగా ఈ ఏట కూడా ప్రాంత ప్రజలకు తిప్పలు తప్పెట్లు లేదు. గంభీరావుపేట-లింగన్నపేటకు రాకపోకలు లేకుండా వున్న రోజుల్లో అప్పటి ప్రజల విజ్ఞప్తుల మేరకు లింగన్నపేట వాగుపై అప్పటి మంత్రి పాటిరాజం కృషితో లోలెవల్ వంతెనను నిర్మించారు. తదానంతరం ఈ ప్రాంతంలో రద్ది పెరిగిపోవడం, ప్రతి ఏట వర్షాకాలంలో ఎగువ మానేరు ఉప్పొంగి ప్రవహించిన ప్రతి సారి లింగన్నపేట వాగు పొంగి పొర్లి ప్రాంతంలో రాకపోకలు నిలిచిపోతున్నాయి. సిద్దిపేట-కామారెడ్డికి ప్రధానరహదారయి వుండి, లోలెవల్ వంతెనపై వరద వెళ్లిన ప్రతిసారి ప్రాంత ప్రజలు కష్టాలు ఎదుర్కోవల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. వరద వచ్చిన సమయంలో బస్సు వంతెనపై చిక్కుకుని తృటిలో ప్రాణపాయం తప్పిన సంఘటనలు లేకపోలేదు. ప్రాంత ప్రజలు, ప్రజాప్రతినిధుల విజ్ఞప్తుల మేరకు మంత్రి కెటిఆర్ స్పందించి హైలెవల్ బ్రిడ్జి నిర్మాణానికి గత సంవత్సరం డిసెంబర్‌లో రూపాయలు 17 కోట్లు మంజూరు చేశారు. అడ్మినిస్ట్రేషన్ కింద 17 కోట్లు మంజూరయి, 10.50 లక్షల ఎస్టిమేషన్‌తో మొదటి సారి జనవరిలో ఆన్‌లైన్ టెండర్‌కు ఆహ్వానించారు. మొదటి సారి ఎవ్వరు టెండర్ దాఖలు చేయకపోవడంతో ఆ తదుపరి రెండవ సారి టెండర్లకు ఆహ్వానించిన గుత్తెదారులు ఎవ్వరు ముందుకు రాకపోవడం ముచ్చటగా మూడవ సారి ఇటీవల టెండర్లకు ఆహ్వానించారు. టెండర్ ప్రక్రియ పూర్తయి అగ్రిమెంట్ జరిగితే కాని గుత్తెదారు పనులు చేపట్టే అవకాశాలున్నాయి. హైలెవల్ బ్రిడ్జి నిర్మాణానికి గుజరాత్, మధ్యప్రదేశ్ లేబర్లు కావల్సిండి, ముడిసరుకు తదితర కారణాలతో గుత్తెదారులు ఎవ్వరు కాంట్రాక్టు పనులు తీసుకోవడానికి ముందుకు రావడంలేదని తెలుస్తుంది. ఈ పాంత ప్రజల పుణ్యమాని ఒక వేళ మూడవ సారి టెండర్ పూర్తయి పనులు చేయడానికివ గుత్తెదారు ముందుకు వచ్చి సవ్యంగా అన్ని పనులు జరిగితే పనులు పూర్తికావడానికి కనీసం రెండేళ్లయిన పట్టె అవకాశాలున్నట్లు కనిపిస్తున్నాయి. ఈ ఏడు కూడా వర్షాకాలంలో ఎప్పటి లాగే ప్రాంత ప్రజలకు తిప్పలు తప్పెట్లుగా కనిపించడంలేదు.



**టెండర్లు పూర్తయితే పనులు ప్రారంభం**

**ఆర్అండ్‌బి ఎఇ నరేందర్**

పై విషయమై ఆర్అండ్‌బి ఎఇ నరేందర్‌ను వివరణ కోరగా రెండు సార్లు ఆన్‌లైన్ ద్వారా టెండర్లకు ఆహ్వానించిన గుత్తెదారులు ఎవ్వరు ముందుకు రాలేదని తెలిపారు. మూడవ సారి ఇటీవలనే మళ్లీ టెండర్లకు ఆహ్వానించినట్లు వివరించారు. టెండర్ల ప్రకియ పూర్తయితేకాని పనులు జరిగే అవకాశాలున్నట్లు పేర్కొన్నారు. టెండర్ల దాఖలుకై కొంత మంది గుత్తెదారులతో మాట్లాడుతున్నట్లు తెలిపారు.

# ఘనంగా పెద్దమ్మ తల్లి బోనాలు

*కోరుట్ల, ప్రభాతవార్త*

పట్టణంలోని అయిలాపూర్‌రోడ్‌లోని శ్రీపెద్దమ్మ తల్లి ఆలయంలో బోనాల పండుగ ఘనంగా నిర్వహించారు. ఆలయ వార్షికోత్సవ వేడుకల్లో భాగంగ ప్రతి యేడు ఆషాడ మాసంలో పెద్దమ్మ తల్లికి బోనాలు సమర్పించడం ఆనావాయితీ. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకార్చనలు చేపట్టారు. ముదిరాజ్ కుల సంఘ మహిళలంతా పెద్ద ఎత్తున బోనాలను ఎత్తుకొని పురవీధుల గుండా ఊరేగింపుగా వచ్చి అమ్మవారికి నైవేద్యంగా సమర్పించి, మొక్కులు తీర్చుకున్నారు. ఈ వేడుకల్లో కోరుట్ల ఎమె ల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు సతీమణి కల్వకుంట్ల సరోజన పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించుకొని, మొక్కులు తీర్చుకున్నారు. బోనం ఎతు కొని వచ్చి అమ్మవారికి సమర్పించగా, ఆలయ పక్షాన ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మెట్‌పల్లి చైర్మెన్ రాణవేని సుజాత, ఇబ్రహీం పట్నం ఎంపీపీ భీమేశ్వరి, మున్సిపల్ వైస్ చైర్మెన్ గడ్డమీది పవన్, వార్డు కౌన్సిలర్ పోగుల ఉమారాణిలక్ష్మిరాజం, కోఆప్షన్ సభ్యురాలు రేంజర్ల కళ్యాణ, ముదిరాజ్ సంఘ సభ్యులు, నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

**యెఖీన్‌పూర్‌లో...**

కోరుట్ల పట్టణంలో విలీన గ్రామమైన యెఖీన్‌పూర్‌లో ముదిరాజ్ కుల సంఘం ఆధ్వర్యంలో పెద్దమ్మ తల్లికి బోనాలను ఘనంగా సన్మానించారు. పోతరాజుల విన్యాశాలు, శివశక్తుల పూనకాల నడుమ గ్రామ వీదుల గుండా బోనాలను ఎత్తుకొని అమ్మ వారికి సమర్పించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ సంఘ సభ్యులు, నాయకులు, భక్తులు పాల్గొన్నారు.





# పోస్టర్‌ను అవిష్కరించిన జగిత్యాల డిసీసీ అధ్యక్షులు

*పెగడపల్లి, ప్రభాతవార్త :*

రాజీవ్‌గాంధీ యూత్ క్విజ్ కాంపిటీషన్ సంబంధించిన కర పత్రాన్ని జగిత్యాల డిసీసీ అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ అవిష్కరించారు. ఈ సందర్భంగా లక్ష్మణ్‌కుమార్ మాట్లాడుతూ నియోజకవర్గంలో యువత పెద్ద ఎత్తున క్విజ్ కాంపిటీషన్‌లో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

**అంబేద్కర్ విగ్రహ నిర్మాణానికి రూ.10 వేయిలు విరాళం.........**

మండలంలోని నందగిరి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేయనున్న అంబేద్కర్ విగ్రహ నిర్మాణానికి జగిత్యాల డిసీసీ అధ్యక్షులు లక్ష్మణ్‌కుమార్ తన వంతుగా రూ.10 వేయిల విరాళాన్ని కమిటి సభ్యులకు అందజేశారు. లింగాపూర్ గ్రామంలో పోచమ్మ విగ్రహ ప్రతిష్ఠాపనలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బుర్ర రాములుగౌడ్, లింగాపూర్ సర్పంచ్ ఈరెల్లి శంకర్, ఎంపిటిసీ పూసాల శోభ తిరుపతి, ఉపాధ్యక్షులు తగడొంద రాజు, ప్రధాన కార్యదర్శి చాట్లవిజయ భాస్కర్, సింగల్‌విండో డైరెక్టర్లు తోట మల్లేశం, మద్దెల సుధీర్, సత్తిరెడ్డి, నాయకులు అనీల్ గౌడ్, బలరాంరెడ్డి, కుంచె రాజేంధర్, రమణారెడ్డి, చంద్రశేఖర్ గౌడ్, అశోక్ రెడ్డి, గంగాధర్, పవన్ రెడ్డి, లింగంపెల్లి సత్యం, రాజేశం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# కోరుట్ల వార్త

## కల్లూర్‌లో ఉచిత వైద్యశిభిరం

*కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:*



ఐఎంఎ కోరుట్ల వారి అధ్వర్యంలో మండలంలోని కల్లూర్ గ్రామాన్ని దత్తత తీసుకోని గ్రామంలో ఉచిత వైద్య శిభిరం నిర్వహించారు. ఈ శిబిరంలో ఉచిత వైద్యం, రక్తపరిక్షలు నిర్వహించి 250 మందికి ఉచిత మందులు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎంఎ అధ్యక్షుడు డా. రేగొండ రాజేష్, ఐఎంఎ జనరల్ సెక్రటర్రీ డా. కటుకం జగదీశ్వర్, సీనియర్ వైద్యులు అనూప్‌రావు, విజయ్‌కుమార్, మహదేవ్, సంపత్ కుమార్, ఇంద్రనీల్, నరేష్, రవికిరణ్, రమేష్, మహిళ వైద్యురాల్లు, శ్రీలత, అనూరాధ, దీప్తి, దంతవైద్యులు నిపుణులు అనురాగ్, శ్రీనివాస్, శ్రీకాంత్, గ్రామసర్పంచ్ వనతడుపుల అంజయ్య, ఉపసర్పంచ్ సంకె రాకేష్, ఎంపీటీసీ చిట్నేని లతరమేష్ వార్డుసభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం

*కోరుట్ల, ప్రభాతవార్త*



పట్టణంలోని మహాత్మ విద్యానికేతన్ స్కూల్‌లో 1997-98 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం మండలంలోని వెంకటాపూర్ గుట్ట ప్రాంతంలో ఘనంగా జరిగింది. పూర్వ విద్యార్థులందరూ 25సంవత్సరాల తర్వాత ఒకే చోట కలుసు కొని, పాత జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ సిల్వర్ జూబ్లీ ఉత్సవాలు ఆనందంగా జరుపుకున్నారు. పలు కారణాలచే మృతి చెందిన తమ తోటి పూర్వపు విద్యార్థులకు, ఉపాధ్యాయులకు శ్రద్ధాంజలి ఘటించారు. ఆనాటి మరుపురాని మధురమైన సంఘటనలు, చిలిపి చేష్టలను గుర్తుకు తెచ్చుకొని ఆధ్యంతం ఉల్లాసంగా, సంతోషంగా గడిపారు. విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరే విధంగా విద్యాబుద్దులు నేర్పినా ఆనాటి ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు గుండేటి కిరణ్, గంగాధరి పరమేశ్వర్, రాజు, రఘువర్, రహీం, రాజేంద్ర ప్రసాద్, ప్రవీణ్, అశోక్, ధనుంజయ్, సందీప్, లక్ష్మీనారాయణ, విజయ్, కరుణాకర్, మహేందర్, సునీత, మానస, రూప, కవిత, అర్చన, దేవి, స్వప్న, విశాలాక్షి, జమున, పద్మ, సునీత, విజయలక్ష్మీ పాల్గొన్నారు.

## చేతుల పోచమ్మకు బోనాలు

*కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:*



మండలంలోని చిన్నమెట్‌పలి గ్రామంలో చేతుల పోచమ్మకు బోనాలను సమర్పించారు. ఈ సందర్భంగా శివసత్తుల పూనకాలతో పోతరాజుల విన్యాసాలతో అట పాటలతో ఊరేగింస్తూ అల యనికి చేరుకోని బోనం సమర్పించి. పాడి ,పంట, బాగుండాలని పోచమ్మను వేడుకున్నారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ నూతిపెల్లి గంగరాజు, ముత్తయ్య, ఉపసర్పంచ్ మారు శ్రీనివాస్, ఎంపీటీసీ పంచిరి విజయ్, పీఏసీఎస్ చైర్మెన్ బండి భూమయ్య, అన్ని కులాల సంఘా పెద్దమనుషులు, వార్డుసభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో స్కావెంజర్లను నియమించాలి

*ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ:*

ప్రభుత్వ పాఠశాలలో స్కావెంజర్లను నియమించాలని పాఠశాలలో విద్యార్థులు నమోదు శాతానికి పెంచుటకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని టిఎస్‌యూటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎం.రాజశేఖర్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం తెలంగాణరాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ నల్లగొండ జిల్లా కార్యాలయంలో జిల్లా కమిటి సమావేశం అధ్యక్షులు ఎడ్ల సైదులు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న రాష్ట్ర కార్యదర్శి ఎం. రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు నమోదుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ప్రభుత్వ పాఠశాలల్లో పారిశుద్ద కార్మికులను వెంటనే నియమించాలని కోరారు. పారిశుద్ద కార్మికులు లేకపోవడం వల్ల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పాఠశాలను పరిశుభ్రం చేస్తున్నారు. అదే విధంగా నల్లగొండ జిల్లాలో అక్రమ డిప్యూటేషన్ల పేరుతో ఉపాధ్యాయుల్లో హడావుడి ప్రారంభమైందని, ఉపాధ్యాయులు ఎక్కువ ఉండి విద్యార్థులు తక్కువగా ఉన్న పాఠశాలల్లో ఉపాధ్యాయులను డిప్యూటేషన్‌పై మొదట స్కూల్ కాంప్లెక్స్ పరిధిలో, అతర్వాత మండలం, తర్వాత నియోజకవర్గంలో సర్దుబాటు చేయాలని లేకుంటే అక్రమంగా డిప్యూటేషన్ల వస్తే పెద్ద ఎత్తున పోరాటాలుచేసి అడ్డుకుంటాం అని హెచ్చరించారు. కావున వెంటనే ప్రభుత్వం బదిలీల మరియు ప్రమోషన్ల షెడ్యూలు విడుదల చేయాలని కోరారు. అనంతరం ఎవరెస్ట్ బెస్ క్యాంప్ అధిరోహించిన జిల్లా కార్యదర్శి విజయలక్ష్మి జిల్లా కమిటి సమావేశంలో అభినందించడం జరిగింది. అదేవిధంగా కుటుంబ సంక్షేమనిధి జిల్లా కన్వీనర్‌గా గేర నర్సింహ ఏకగ్రీవంగా నియమించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్య దర్శి పెరుమాళ్ళ వెంకటేశం, ఉపాధ్యాక్షులు శ్రీనివాసచారి, అరుణ, రాష్ట్ర కమిటి సభ్యురాలు అరుణ, కోశాదికారి నర్రా శేఖర్‌రెడ్డి, జిల్లా కార్యదర్శులు గేర నర్సింహ, శ్రీనివాస్‌రెడ్డి, ఏకుల శ్రీనివాసు, రమాదేవి, విజయలక్ష్మి, ప్రచురణల కమిటి కన్వీనర్ శ్యాం కుమార్, అకాడమిక్ కన్వీనర్ పడిగిపాటి నర్సింహ, ఆడిట్ కమిటి సభ్యులు పగిళ్ళ సైదులు, వివిధ మండలాల బాధ్యులు నాగయ్య, జైపాల్, రమణ, ప్రభాకర్, సతీష్, బిక్కుమల్ల రాములు, తదితరులు పాల్గొన్నారు




# జగిత్యాల వార్త



## పీపుల్స్ మార్చ్ పాదయాత్ర

### విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు

*నకిరేకల్, జూన్ 25 ప్రభాతవార్త :*

సిఎల్‌పి నాయకుడు మల్లు భట్టి విక్రమార్క చేపట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్రను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతున్నామని కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి దైద రవీందర్ అన్నారు. ఆదివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నకిరేకల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి పీపుల్స్ మార్చ్ పాదయాత్రను విజయవంతం చేశారన్నారు. ఈ సమావేశంలో గార్లపాటి రవీందర్‌రెడ్డి, కంపసాటి శ్రీనివాస్, గాజుల సుకన్యశ్రీనివాస్, యూసుఫ్, మజీద్, రాజశేఖర్, మహేష్, సతీష్, దేవిక, చాణిక్య, సురేష్, ప్రభు, సాయి, మధు, శ్రవణ్ తదితరులు ఉన్నారు.

## మోడీ సంక్షేమ పథకాలపై ఇంటింటి ప్రచారం

*బీబీనగర్, జూన్ 25 ప్రభాతవార్త*



బీబీనగర్ మండలం జమీలాపేట, రాయరావుపేట, జియాపల్లి, బాగ్ దాయరా గ్రామాల్లో ఆదివారం ప్రధాన మోడీ 9 సం.రాల కాలంలో చేపట్టిన అభివృద్ధి పనులను ఇంటింటికి తిరుగుతూ విస్తృత ప్రచారం కల్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు సుర్కంటి జంగారెడ్డి, ఓబిసి మోర్చా కార్యవర్గ సభ్యులు సాయి కుమార్, శక్తి కేంద్ర ఇంచార్జీ సంగీతం సందీప్, బాలరాజు, ఆయా గ్రామాల బిజెపి నాయకులు వినోద్‌కుమార్, దర్శన్, మన్నె శ్యామ్, రాజేందర్, కోట శ్రీనివాస్, ఎరుకల శివ, బొర్ర వెంకటేశం, గడ్డం కృష్ణ, పన్నాల బాలనర్సింహా, నాగరాజు, రమేష్, నర్సింగ్, కృష్ణ, చంద్రమౌళి, శివ, సునిల్ తదితరులున్నారు.

# ఏళ్ళుగా నిలిచిపోయిన భీమా నిధులు

**-లబ్ధిదారులకు తప్పని నిరీక్షలు**

**-యాదాద్రి జిల్లాలో నిలిచిన రూ.6.60 కోట్ల నిధులు**

*గుండాల, ప్రభాతవార్త :*

జిల్లాలో రైతు భీమా పథకంలో నిధుల సమస్య వెంటాడుతుంది. ఫలితంగా జిల్లాలో సుమారు రూ.66.60 కోట్ల నిధులు చనిపోయిన బాధిత కుటుంబాలకు అందాల్సి ఉంది. వివరాల్లోకి వెళితే రైతు భీమాపథకంలో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లాలో 2022 -2023 సంవత్సరములో 1,19,612 మంది రైతులు అర్హులుగా గుర్తించి భీమా నమోదు చేయడం జరిగిందిన 14.08.1963 నుండి 14.08.2004 మధ్య కాలంలో పుట్టిన రైతులు ఈ పథకానికి అర్హులు. 2018 -2019, 2019 -2020 మరియు 2020 -2021, 2021 -2022, 2022 -2023 సంవత్సరములలో ఇప్పటి వరకు 2,961 మంది చనిపోయినట్లు వివరాలు నమోదు కాగా 2,829 మందికి ఒక్కొక్కరికి రూ.5లక్షల చొప్పున రూ.14,145లక్షలను వారి నామిని ఖాతాలో జమచేయడం జరిగింది. మిగిలిన రైతుల వివరాలు ఎల్ఐసీకి పంపించినట్లు వ్యవసాయ శాఖ అధికారులు రికార్డులు వెల్లడిస్తున్నాయి. 2018 సంవత్సరంలో 568 మంది చనిపోతే 563 మందికి 2,815 రైతు భీమా పరిహారం ఇవ్వగా మరో ఐదు రైతు కుటుంబాలకు రైతు భీమా పరిహారం అందాల్సి ఉంది. 2019 సంవత్సరంలో 563 మంది చనిపోతే 562 మందికి 2,810 రైతు భీమా పరిహారం ఇవ్వగా మరో రైతు కుటుంబానికి రైతు భీమా పరిహారం అందాల్సి ఉంది. 2020 సంవత్సరంలో 785 మంది చనిపోతే 782 మందికి 3910 రైతు భీమా పరిహారం ఇవ్వగా మరో ముగ్గురు రైతు కుటుంబాలకు రైతు భీమా పరిహారం అందాల్సి ఉంది. 2021 సంవత్సరంలో 598 మంది చనిపోతే 595 మందికి 2975 రైతు భామీ పరిహారం ఇవ్వగా మరో ఐదు రైతు కుటుంబాలకు రైతు భీమా పరిహారం అందాల్సి ఉంది. 2021 2022, 2022-2023 సంవత్సరంలో 2961 మంది చనిపోతే 2829 మందికి రైతు భామీ పరిహారం ఇవ్వగా మరో 132 రైతు కుటుంబాలకు రైతు భీమా పరిహారం అందాల్సి ఉంది. అలాగే గుండాల మండలంలో ఈ ఆర్ధిక సంవత్సరంలో 15 మంది చనిపోతే ఏడుగురికి రూ.5లక్షల చొప్పున బాధిత కుటుంబాలకు రైతు భీమా పథకం కింద పరిహారం అందించగా మరో 8 మంది లబ్దిదారులకు రైతు భీమా పథకం కింద పరిహారం అందాల్సి ఉంది. బాధిత కుటుంబాలకు సకాలంలో పరిహారం అందించి ఆపన్నహస్తం అందించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# కూలీ డబ్బులు చెల్లించాలని నిరసన

*కొండమల్లేపల్లి, జూన్ 25 ప్రభాతవార్త*

ఒరిసా ్ర రాష్ట్రానికి చెందిన సుమారు 20మంది ఇటుక బట్టీల వలస కార్మికులు తాము పనిచేసిన యజమాని తమకు రావాల్సిన కూలీ డబ్బులు చెల్లించడం లేదని తెలుపుతూ హైదరాబాద్-నాగార్జునసాగర్ జాతీయ రహదారిపై ఆదివారం నిరసన వ్యక్తం చేశారు. మండలంలోని చిన్నఅడిశర్లపల్లి గ్రామం నుంచి గుమ్మడవెల్లి గ్రామానికి వెళ్లే రహదారిపై ఆంధ్రా ప్రాంతానికి చెందిన విజయరాఘవులు అనే వ్యక్తి ఇటుక బట్టీలను నిర్వహిస్తున్నారు. ఐతే ఇటుక బట్టీలలో పనిచేయడానికి ఒరిస్సా రాష్ట్రానికి చెందిన కూలీలను మధ్యవర్తి ద్వారా పిలిపించుకుని పనులు చేయిస్తున్నాడు. కూలీల ఒప్పంద గడువు ముగిసినప్పటికీ తమకు రావాల్సిన బకాయి డబ్బులు చెల్లించకపోవడంతో కూలీలు ఆగ్రహం వ్యక్తం చేస్తూ నిరసన చేపట్టారు. ఈవిషయాన్ని గమనించిన ఓ బాటసారి పోలీసులకు సమాచారం అందించడంతో పోలీసులు వచ్చి ఇటుక బట్టీల యజమాని విజయరాఘవులు నుంచి రావల్సిన బకాయి డబ్బులు కూలీలకు ఇప్పించడంతో కూలీలు తమ రాష్ట్రానికి వెళ్లారు. ఐతే ఇటుక బట్టీల యజమాని తమకు విశ్రాంతి తీసుకోకుండా పనిచేయాలని హింసించేవాడని దీంతో పనిమానేసి తమ రాష్ట్రానికి వెళ్తున్నామని కూలీలు ఆరోపించారు. సంబంధిత



అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో ఇటుక బట్టీల వ్యాపారులు తమ ఇష్టానుసారంగా బాల కార్మికులకు, బాలింతలకు, గర్భిణీలను పనిలో పెట్టుకుని పనిచేయించుకుంటున్నా పట్టించుకునేనాథుడే లేడు. బట్టీల వ్యాపారులు తమ ఇష్టం వచ్చినట్లు ఆడించే ఆట పాడించే పాట అన్న చందంగా వ్యవహరిస్తున్నారని తనఖీ చేసి సదరు బట్టీల నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణం

*మఠంపల్లి జూన్ 25 ప్రభాతవార్త*



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శాస్రోక్తంగా నిర్వహి ంచారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకొని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచార్యులు, లక్ష్మి నర్సింహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మెటుపల్లి వార్త

# ముదిరాజ్‌ల ఆధ్వర్యంలో పాడి కౌశిక్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం

**మల్లాపూర్ – ప్రభాతవార్త :**
మల్లాపూర్ మండల కేంద్రంలోని భరతమాత కూడలి వద్ద అన్ని గ్రామాల ముదిరాజ్ సంఘ సభ్యుల ఆధ్వర్యంలో పాడి కౌశిక్‌రెడ్డి దిష్టిబొమ్మను డప్పులతో ఊరేగించి డౌన్ డౌన్ అంటూ నినాదాలు పలుకుతూ దగ్ధం చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ అమర వీరులస్థూపం దగ్గర ఒక మహిళ సంక్షేమ పథకాలు అందడం లేదని అడుగుతుండగా అక్కడే న్యూస్ కవర్ చేస్తున్న కెమెరా మ్యాన్‌ని కారులో తీసుకెళ్ళి ఫోన్ లాక్కొని చంపుతానని బెదిరించి కులం పేరుతో నోటికి కష్టం వచ్చినట్లు బూతులు మాట్లాడిన కౌశిక్‌రెడ్డిని వెంటనే అరెస్ట్ చేసి పదవి నుండి తొలగించాలని లేకపోతే పెద్ద ఎత్తున రాష్ట్రమంతా ముదిరాజ్‌లు ధర్నాలు రాస్తారోకోలు చేస్తామని, ముదిరాజ్‌ల జోలికి వస్తే వదిలేది లేదని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.



## బిజెపి ఆధ్వర్యంలో ఎమర్జెన్సీ వ్యతిరేక దినం



**మెట్‌పల్లి అర్బన్ – ప్రభాతవార్త :**
భారతీయ జనతా పార్టీ పట్టణశాఖ ఆధ్వర్యంలో ఎమర్జెన్సీ వ్యతిరేక దినంను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనాటి ఎమర్జెన్సీ కాలంలో జైలుకు వెళ్ళి వచ్చిన సీనియర్ నాయకులు చిట్యాల బాలయ్యను శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ చెట్లపల్లి సుఖేందర్‌గౌడ్, పట్టణాధ్యక్షుడు బొడ్ల రమేష్, బిజెవైఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు గోపవేని రమేష్‌యాదవ్‌లు పాల్గొన్నారు.

## ముత్యంపేట్‌లో లయన్స్‌క్లబ్ ఉచిత వైద్య శిబిరం



**మల్లాపూర్ – ప్రభాతవార్త :**
లయన్స్‌క్లబ్ ఆఫ్ మల్లాపూర్ ఆధ్వర్యంలో మల్లాపూర్ మండలంలో ముత్యంపేట్ గ్రామంలో కరీంనగర్ రేకుర్తి వైద్య బృందం ఆద్వర్యంలో ఆదివారం ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరంను ఎస్సై నవీన్‌కుమార్ ప్రారంభించారు. ఇట్టి శిబిరంలో 130 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా వీరిలో 40 మందికి కంటి శస్త్ర చికిత్సలు అవసరమైనవి వీరిని బస్సులో కరీంనగర్ రేకుర్తి హస్పిటల్‌కు పంపించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్‌సి ఉషాకిరణ్, జడ్సి కోట జీవన్, లయన్స్‌క్లబ్ ప్రెసిడెంట్ సాదుల వెంకటస్వామి, సెక్రటరి మహ్మద్ రఫీ, ట్రెజరర్ సిద్దయ్య, ఫాస్ట్ ప్రెసిడెంట్ రాంప్రసాద్,క్లబ్ అధ్యక్షుడు కనుక సంజీవ్, సభ్యులు లింగమూర్తి, ఆర్పి లక్ష్మారెడ్డి, పవన్‌కళ్యాణ్, ఆశా వర్కర్స్, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎంపిపి పెళ్ళిరోజు వేడుకలు



**ఇబ్రహీంపట్నం – ప్రభాతవార్త :**
ఇబ్రహీంపట్నం ఎంపిపి జాజాల భీమేశ్వరి–జగన్‌రావుల పెళ్ళిరోజు వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఎంపిపి దంపతుల పెళ్ళిరోజును పురస్కరించుకుని మండలంలోని ఎంపిపి స్వగ్రామమైన గోధూర్ గ్రామంలో గ్రామాభివృద్ధి కమిటి ఆధ్వర్యంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కేక్‌ను ఎంపిపి దంపతులు కట్ చేసి చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామాభివృద్ధి కమిటి చైర్మెన్ బూరం సంజీవ్, బండి విజయ్, అల్లెపు నాగేష్, సుద్దాల చరణ్, రాజు, వంశీ, నవీన్, పెంట తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా పెద్దమ్మ తల్లికి బోనాలు

**మెట్‌పల్లి టౌన్ – ప్రభాతవార్త :**
ఆషాడ మాసం సందర్భంగా మెట్‌పల్లి పట్టణంలో పెద్దమ్మ తల్లి ఆలయంలో అమ్మవారికి మహిళ భక్తులు అంగరంగ వైభవంగా ఆదివారం భక్తి శ్రద్ధలతో బోనాలను సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా భక్తులు బోనాలు మెత్తుకుని డప్పు చప్పుళ్ళతో మేల తాళాలతో నృత్యాలు చేస్తూ ర్యాలీగా వెళ్ళి పెద్దమ్మ తల్లికి బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు జరిపారు. కాగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులుభక్తులు పాల్గొన్నారు.

# ఓదెల నుండి పెద్దపల్లి జిల్లా కేంద్రం వరకు డబుల్ రోడ్డు మంజూరు

**– ఎమ్మెల్యే దాసరికి కృతజ్ఞతలు తెలిపిన ఏఎంసి వైస్ చైర్మన్ ఐరెడ్డి వెంకట్ రెడ్డి**

**ఓదెల, ప్రభాత వార్త:**
ఓదెల మండల కేంద్రం నుండి పెద్దపల్లి జిల్లా కేంద్రానికి 36 కోట్ల రూపాయలతో డబుల్ రోడ్డు ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి మంజూరు చేశారని పెద్దపల్లి మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ ఓదెల మండల బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ఐరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... 2018 అసెంబ్లీ ఎన్నికలలో ఎమ్మెల్యే దాసరి మనోహార్ రెడ్డి తన సొంత మేనిఫెస్టోలో పెట్టిన ప్రకారం ఎన్నో సంవత్సరాల కల నెరవేరిందని ఓదెల మండల ప్రజలతో పాటు నియోజకవర్గ ప్రజలకు అలాగే శ్రీ మల్లిఖార్జున స్వామి దేవస్థానానికి ఇతర ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు రవాణా సౌకర్యం దగ్గరగా బాగుంటుందని ఓదెల నుండి పెద్దపల్లి జిల్లా కేంద్రం నుండి పెద్దబొంకూర్, కొత్తపల్లి మీదుగా కొలనూర్ ఐకెపి సెంటర్ మీదుగా ఓదెల మండల కేంద్రం వరకు డబుల్ రోడ్డుకు 36 కోట్ల రూపాయలు మంజూరు చేసినటువంటి సిఎం కేసీఆర్ కు అలాగే పెద్దపల్లి అభివృద్ధి ప్రధాత ఎమ్మెల్యే దాసరి మనోహార్ రెడ్డి కి ఐరెడ్డి వెంకట్ రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రమాదవశాత్తు యువకుడు మృతి

**చందుర్తి, ప్రభాతవార్త:**
ప్రమాదవశాత్తు యువకుడు మృతి చెందిన సంఘటన ఆదివారం చందుర్తి మండలంలో చోటుచేసుకుంది. మండల పరిధిలోని ఆశిరెడ్డిపల్లె గ్రామంలో బీహార్ రాష్ట్రానికి చెందిన సుజిత్ కుమార్ (19) యువకుడు అసిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన దోకూరి పున్నంరెడ్డి డైరిఫామ్‌లో ప్రమాదవశాత్తు కాలుజారి మృత్యువాతకు గురయ్యాడు. సుజిత్ కుమార్ గత 40 రోజులుగా డైరిఫామ్‌లో కూలి పనిచేస్తున్నాడు. ప్రతి రోజు మాదిరిగానే తెల్లవారిజామున పశువులకు దానా వేసే క్రమంలో ప్రమాదవశాత్తు కాలు జారి అక్కడేవున్న డ్రైనేజి అంచుపై పడడంతో తలకు తీవ్ర గాయమయి అక్కడిక్కడే మృతిచెందాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు శవాన్ని పోస్టుమార్టంకై సిరిసిల్ల ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై రమేష్ తెలిపారు.



# ఐక్యతతో హక్కులు సాధించుకోవాలి : జిల్లా అధ్యక్షులు కూర అంజిరెడ్డి



**గంభీరావుపేట, ప్రభాతవార్త:**
ఐక్యతతో ఉండి ప్రతి ఒక్క సభ్యులు తమ హక్కులను సాధించుకోని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని జిల్లా రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షులు కూర అంజి రెడ్డి పిలుపనిచ్చారు. ఆదివారం గంభీరావుపేట మండం కేంద్రంలోని రెడ్డి సంఘ భవనంలో ఏర్పాటు చేసిన మండల స్థాయి సభ్యుల సమావేశంలో పాల్గొని బీమా చెల్లించిన సంఘ సభ్యులకు బీమా పత్రాలను అందచేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలాల వారిగా కమిటీలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రానున్న రోజుల్లో జిల్లా స్థాయిలో భవన నిర్మాణం పూర్తవనున్నట్లు వివరించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు గడ్డమీది శ్రీకాంత్, జిల్లా ప్రధానకార్యదర్శి రాంరెడ్డి, ఉపాధ్యక్షులు లక్కిరెడ్డి కమలాకర్‌రెడ్డి, అక్కపల్లి రాజనర్సింహరెడ్డి, ముత్యాల రాజిరెడ్డి, పాతూరి మహేందర్‌రెడ్డి, బాల్‌రెడ్డి, రాజిరెడ్డి, అర్జున్‌రెడ్డి, విజయేందర్‌రెడ్డి, సంజీవరెడ్డి, రాంచంద్రారెడ్డిలతో పాటు పలువురు పాల్గొన్నారు.

# పాడి కౌశిక్ రెడ్డి బహిరంగ క్షమాపణ చెప్పాలి

### -ముదిరాజ్ మహాసభలు మంథని ఇంచార్జ్ అట్టెం రమేష్ డిమాండ్

రామగిరి-ప్రభాతవార్త

ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డిని తక్షణమే అరెస్టు చేయాలని డిమాండ్ చేసిన ముదిరాజ్ మంథని నాయకులు.రామగిరి మండలం సెంటినరీ కాలనీలో ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మను ముదిరాజ్ మహాసభ మంథని నాయకులు దహనం చేశారు.ఈ సందర్భంగా ముదిరాజ్ మహాసభలు మంథని నియోజకవర్గ ఇంచార్జ్ అట్టెం రమేష్ మాట్లాడుతూ కౌశిక్ రెడ్డిని మహిళలు నిలదీసేటప్పుడు ఓ యూట్యూబ్ చానల్ కెమెరామెన్ వీడియో తీసినందుకు అతడిని తిట్టి,కొట్టడమే కాకుండా ముదిరాజ్ కులస్తులని కించపరిచిన ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డిని బిఆర్ఎస్ పార్టీ నుండి తక్షణమే సస్పెండ్ చేయాలని ముఖ్యమంత్రి కేసీఆర్ కు విజ్ఞప్తి చేసారు.పాడి కౌశిక్ రెడ్డి బహిరంగ క్షమాపణ చెప్పేంత వరకు ప్రతిరోజు నిరసనలు ఉంటాయని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో కౌశిక్ రెడ్డి ఎక్కడ కనబడిన భౌతిక దాడులకు కూడా వెనుకాడ బోమని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు పిల్లి శేఖర్, పోతరవేని క్రాంతి,నూనె రాజేశం,సాగర్ల తిరుపతి,మట్టె రాజ్ కుమార్, యాదగిరి,ఓదెలు, మొగిలి,రవి రాజయ్య, సరోజన,కవిత, రాజేశ్వరి,పద్మ,జ్యోతి తదితరులు పాల్గొన్నారు.






## నరేష్ మృతి బీఆర్ఎస్ పార్టీకి తీరని లోటు

### -జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్

రామగిరి-ప్రభాతవార్త



బీఆర్ఎస్ పార్టీ మాజీ రామగిరి మండల యూత్ అధ్యక్షుడు గారబోయిన నరేష్ మృతి తీరని లోటని పెద్దపల్లి జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ అన్నారు.ఆదివారం రామగిరి మండలం రత్నాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని రాంనగర్ లో గారబోయిన నరేష్ దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించిన పెద్దపల్లి జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్.వారి వెంట బీఆర్ఎస్ నాయకులు కెంగర్ల మల్లయ్య,పూదరి సత్యనారాయణ,తదితరులు పాల్గొన్నారు.

## సెంటినరీ కాలనీలో గడప గడపకు బీజేపి ప్రచారం

రామగిరి-ప్రభాతవార్త



రామగిరి మండలం సెంటినరీ కాలనీలో మహాజన్ సంపర్క్ అభియాన్,గడప గడపకు బీజేపి నినాదంలో భాగంగా బీజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చంద్రుపట్ల సనీల్ రెడ్డి ఆదేశాల మేరకు రామగిరి బీజేపి పార్టీ ఆధ్వర్యంలో సెంటినరీ కాలనీ షాపింగ్ కాంప్లెక్స్ లో ప్రతీషాప్ కి తిరుగుతూ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పారదర్శక పాలనను వివరించి బీజేపి పథకాలను తెలియజేసారు.అనంతరం రామగిరి బీజేపి ఇంచార్జి మొలుమూరి శ్రీనివాస్ మాట్లాడుతూ అభివృద్దే దేశ అభివృద్ధి అని 9 సంవత్సరాల కేంద్ర ప్రభుత్వం పరిపాలనలో గ్రామాలకు డైరెక్టు గా నిధులు ఇచ్చిన ఘనత బీజేపి ప్రభుత్వందే అన్నారు.గతంలో రాష్ట్రాలకు నిధులు ఇస్తే ముఖ్యమంత్రులు ఇష్టారాజ్యంగా తమకు నచ్చిన నిమోజక వర్గాలకు నిధులు మళ్ళించే వారని ఇప్పుడు దేశ ప్రదాని గ్రామాలకు ఇవ్వడం వలన గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం చేసే ప్రతి పనిలో కేంద్రం వాటా ఉందని ప్రజలు గమనించాలని రాబోయే రోజుల్లో మంథని లో భారతీయ జనతా పార్టీ జెండా ఎగరవేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఐటీ మరియు సోషల్ మీడియా నియోజకవర్గ జాయింట్ కన్వీనర్ తొట్ల రాజు,సీనియర్ నాయకులు పెద్దోళ్ళ ఐలయ్య,శ్రీమల్ల తిరుమల్,చక్రి,తీగల శ్రీదర్,శ్రీకాంత్,కందుల రమేష్,జంగపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రక్తకణాలు దానం చేసిన వైకే ఫౌండేషన్ రాష్ట్ర పిఆర్ఓ యశ్వంత్ గౌడ్

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



కరీంనగర్ జిల్లా కేంద్రం లోని మెడికవర్ ఆసుపత్రిలో ఉన్న గోదా వరిఖని యైటింక్ల యిన్ కాలనీకి చెందిన రాజయ్యకు అత్యవసరంగా ఓ పాజిటివ్ రక్త కణాలు కావాలని వైకే ఫౌండేషన్ కరీంనగర్ జిల్లా ఇన్‌చార్జి బుర్ర బాబు గౌడ్‌కు సమాచారం ఇవ్వగా, స్పందించిన వైకే ఫౌండేషన్‌రాష్ట్ర పిఆర్ఓ పంజాల యశ్వంత్ గౌడ్ ఆదివారం నేరుగా కరీంనగర్‌కు వెళ్లి ఎంజీఆర్ బ్లడ్ బ్యాంక్‌లో ఓ పాజిటివ్ రక్త కణాలు దానం చేసి మానత్వం చాటుకున్నాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అత్యవసర పరిస్థితుల్లో రక్తం, రక్త కణాలు ఎవరికి అవసరం ఉన్న వచ్చి ఇవ్వడానికి సిద్ధంగా ఉంటానని, అలాగే యువకులు రక్తదానం చేయడానికి ముందుకు రావాలని వైకే ఫౌండేషన్ ఆశయాల కోసం నిరంతరం తాను కృషి చేస్తానని అన్నారు. ఈ సందర్భంగా యశ్వంత్‌ను వైకే ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కండెం సురేష్, యువకులు అభినందించారు. రక్తకణాల దాత యశ్వంత్‌కు రాజయ్య కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## జర్నలిస్ట్ తులసిచందుకు ప్రభుత్వం రక్షణ కల్పించాలి

### మాలమహానాడు జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం

గంభీరావుపేట, ప్రభాతవార్త:

స్వతంత్ర జర్నలిస్ట్‌గా మతోన్మాదం, మనువాద ఆగడాలు అరాచకాలను ప్రశ్నించినందుకు జర్నలిస్ట్ తులసిచందుకు ఫోన్లు చేసి చంపుతామని బెదిరిస్తున్న ఆర్ఎస్ఎస్ ఆగడాలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు మాలమహానాడు జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం అన్నారు. ఆదివారం గంభీరావుపేట మండల కేంద్రంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశంలో శాంతి మతసామరస్యాలను పెంపొందించాలనే దృఢ సంకల్పంతో అనేక సామాజిక మాధ్యమాలలో విశ్లేషణలు చేస్తున్న ఆమెపై బెదిరింపులకు పాల్పడటం ప్రజాస్వామిక హక్కును కాలరాయడమే అన్నారు. చంపుతామని బెదిరించడం ఆటవిక చర్యగా అభివర్ణించారు. గతంలో ప్రశ్నించిన గౌరి లంకేష్, కల్బుర్గి ధన్నారే ధబోల్కర్‌లను హతమార్చిన మతోన్మాద గుండాలు ఇప్పుడు తులసిచందును హత్య చేస్తామని బెదిరిస్తున్నారని ఆరోపించారు. తులసిచందుకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తిస్థాయి రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రజలందరూ తులసిచందుకు సంఘీభావంగా నిలవాలని కోరారు. సమావేశంలో మాలమహానాడు నాయకులు దోసల ప్రేమ్‌కుమార్, లక్కం బాబు, రాకేష్, గణేష్, సత్యం, దోసల శ్రీకాంత్ నాండెడ్ మనోజ్‌కుమార్‌లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## బసంతనగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం

పాలకుర్తి, ప్రభాతవార్త.



మండలంలోని బసంతనగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం జరిగింది. 1993-94 సంవత్సరానికి సంబంధించిన విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. 30 సంవత్సరాల అనంతరం పాఠశాలలో చదువుకున్న అప్పటి విద్యార్థులంతా వివిధ హోదాల్లో నేడు సమ్మేళనానికి హాజరయ్యారు. తమ కుటుంబ సభ్యులతోకలిసి కార్యక్రమానికి హాజరైన అప్పటి పూర్వ విద్యార్థులు జ్ఞాపకాలను గుర్తు చేసుకొని సంబుర పడ్డారు. తాము చదివిన తరగతి గదులను, ఆడిపాడిన పాఠశాలప్రాంగణమంతా కలియ తిరిగి గత స్మృతులను నెమరు వేసుకున్నారు. అనంతరం వారి కుటుంబ సభ్యులతో ఆడి పాడి ఆనందంగా గడిపారు. కార్యక్రమంలో శేఖోరాం సిమెంట్ గుర్తింపుకార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి దాడి మహేష్‌తోపాటు గద్దల మహేందర్, మామిడిపల్లి ఎల్లయ్యతోపాటు పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

## మృత్యువు ఓడించింది....

వీర్నపల్లి, ప్రభాతవార్త:



రెక్కాడితే గాని డొక్కాడని ఆ నిరుపేద కుటుంబ పరిస్థితిని అనారోగ్యం కుదువుకు గురిచేసింది. మూత్రపిండాల వ్యాధి మృత్యువు రూపంలో ఇంటి పెద్ద దిక్కును కబలించింది. ఈ విషాద ఘటన వీర్నపల్లి మండలం రంగంపేటలో ఆదివారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... గ్రామానికి చెందిన కమ్మరి మహేష్(38) ఇటీవల దళిత బంధు పథకానికి ఎంపికయ్యాడు. ఊరిలో ఫాస్ట్‌ఫుడ్ సెంటర్, చెప్పుల షాపు నిర్వహించుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. మూత్రపిండాల వ్యాధికి గురైన మహేష్ ఆదివారం సాయంత్రం ఇంటి వద్ద మృతి చెందాడు. మృతుడికి భార్య రమ, కుమారులు అరవింద్, రాకేష్, కుమార్తెలు శ్రావణి, హిమబిందు, జున్ను ఉన్నారు. దీంతో మృతుడి ఇంటి వద్ద బంధువులు, కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి. చిన్నారులు ఎడ్చిన తీరు చూపరులను కంటతడి పెట్టించింది. బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని సర్పంచి లింగం, ఎంపీటీసీ రేణుక ప్రభుత్వాన్ని కోరారు.

## రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలల బంద్ విజయవంతం చేయాలి

పెద్దపల్లి, ప్రభాతవార్త.



రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలల బంద్‌ను విజయవంతం చేయాలని ఎబివిపి పెద్దపల్లి జిల్లా కన్వీనర్ అజయ్ ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక వసతులు కల్పించాలని, ఫీజుల నియంత్రణ చట్టం అమలు చేయాలనని, ప్రభుత్వ పాఠశాలలో యూనిఫారంలు, బుక్స్ అందించాలని, మూసివేయబడ్డ 8624 ప్రభుత్వ పాఠశాలలను తిరిగి పునర్ ప్రారంభం చేసి ప్రభుత్వ పాఠశాలలో విద్యను పటిష్టపరచాలని, గుర్తింపు లేకుండా నడుస్తున్న పాఠశాలపైన వెంటనే చర్యలు తీసుకోవాలని, డిఈఓ, ఎంఇఓ రిక్రూట్మెంట్ విడుదల చేసి, వెంటనే ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని, అధిక ఫీజులు వసూలు చేస్తూ నిబంధనలకు విరుద్ధంగా అధిక రేట్లకు పాఠ్య పుస్తకాలు అమ్ముతున్న పాఠశాల యాజమాన్యాలపై వెంటనే చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన భోజనాన్ని అందించాలని తదితర డిమాండ్లతో నేడు రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలల బంద్‌కు పిలుపునివ్వడం జరిగిందని, ఈ బంద్‌ను విజయవంతం చేయాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

# మూడు ముక్కలైన బిఆర్ఎస్ పార్టీ ?

- అసమ్మతి కాదు ఆవేదన... ఎప్పుడు భజనపరులేనా?
- సహకరించిన వారు గుర్తుకు రాకపోతే ఎలా ?
- రామగుండంలో పెరుగుతున్న పొరపచ్చాలు
- ఒడ్డు దాటాక బోడ మల్లన్న అంటే ఎలా
- ఎమ్మెల్యేను ప్రశ్నిస్తున్న మొదటి తరం నాయకులు



**గోదావరిఖని, ప్రభాతవార్త:** రామగుండం టిఆర్ఎస్-బిఆర్ఎస్ పార్టీలో సీనియర్ నాయకులకు పార్టీ అధినేత మధ్య అంతర్గత విబేధాలు తీవ్ర స్థాయిలో పెరిగిపోతున్నాయి. ఈ విబేధాలు ఎప్పుడూ మొదలయ్యాయో గానీ చిలికి చిలికి గాలి వానగా తయారైంది. టిఆర్ఎస్ పార్టీ కోరుకంటి చందర్‌కు పార్టీ టికెట్ ఇవ్వకుండా పక్కన పెట్టిన పరిస్థితులలో పాపం చందరన్న అంటూ ఆయన వెంబడి తిరిగి మనోధైర్యం చెప్పి భుజం భుజం కలిపి నడిచిన వారిని కాదంటున్నారని పలువురు సీనియర్ నాయకులు ఆవేదన చెందుతున్నారు. రామగుండం కార్పొరేషన్ ఏరియాలో కార్పొరేటర్లు ఇప్పటికే గ్రూపులు గ్రూపులుగా విడిపోయి రహస్యంగా సమావేశాలు నిర్వహిస్తుండగా, ఇలా ఎమ్మెల్యే కష్ట కాలంలో సహకరించిన పాత మిత్రులను ఆవేదనకు గురి చేయడం గమనార్హం. చందర్ ఎమ్మెల్యేగా గెలుపొందిన నాటి నుంచి క్రమ క్రమంగా మాకు ప్రాధాన్యత తగ్గిస్తూ వస్తున్నారని వారు మనస్థాపం చెందుతున్నారు. ఇలా మనస్థాపం చెందిన వారు ఒకరిద్దరు ఇప్పటికే వేరుగా ఉండే పరిస్థితులకు నెట్టినట్లు కనిపిస్తుంది. ఎమ్మెల్యేగా గెలిచి పార్టీ తరుపున నిలబడిన తరువాత తనతో ఉన్న వారిని విస్మరించి, కొత్తగా వచ్చిన వారికి అన్ని రకాల ప్రాధాన్యతలు పెంచుతూ పాత వారిని పక్కకు పెట్టేందుకు వ్యూహం పన్నినట్లుగా భావిస్తున్నారు. అర్హత ఉన్న మిత్రలను ఒక్కొక్కరిని పక్కన పెట్టి కొన్ని సందర్భాలలో విభజించారని వారు భావిస్తున్నారు. తాము ఎంత ఓపికతో ఉన్నామో తమకు అంత నిర్లక్ష్యం చేశారని వారంటున్నారు. ఒకప్పుడు తనకు డబ్బులు సహాయం చేసి కొన్ని నెలల తరబడి ఆయనకు అన్ని రకాల సూచనలు, సలహాలు చేస్తూ ఆయనను ఎమ్మెల్యేగా గెలిపించడమే ఏకైక లక్ష్యంగా అందరం సామూహికంగా పని ఒత్తిళ్లను తట్టుకొని హుషారుగా పని చేసే ఫలితం కూడా అందాల్సిన సమయంలో మాకు అందకపోతే మేము ఇంత అవమానాన్ని తట్టుకోలేక పోతున్నామని వారు ఆవేదన చెందుతున్నారు. చందర్‌తోపాటు తెలంగాణ ఉద్యమం నుంచి కలిసి పని చేసిన వారిని కాదని, ఈ వేర్వేరు పార్టీల నుంచి వచ్చిన వారికి అందలం వేసుదేమిటని వారు నిలిదీస్తున్నారు. ఇక ఈ దఫా మొత్తం భజనపరులకే పీటలు వేస్తారా అని వారు ఆవేశంగా వారికి వారే నిందించుకుంటున్నారు. ఒకరిద్దరు సీనియర్ నాయకులు పడిన కష్టాలను, అవమానాలను కూడా ఎమ్మెల్యే విస్మరించడం సరికాదని వారంటున్నారు. మొదటి నుంచి తనను ప్రోత్సహించిన నాయకులనుకాదంటే ఇప్పుడు తనను ఒంటరి చేస్తారని కూడా వారు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. అన్ని అర్హతలు కలిగి ఉన్న దళితులకు సైతం ఒక దళిత బంధు కల్పించలేదని వారన్నారు. ఎక్కడ అయినా చిన్న చితక కాంట్రాక్టు పని కూడా తమ పిల్లలకు సహాయం చేయలేదని మరికొందరు ఆవేదన చెందారు. ఇదిలా ఉండగా, పార్టీలో సీనియర్ నాయకులు మొదటి నుంచి సహకరించిన వారిని కాదన్న ఎమ్మెల్యే చందర్ రాజకీయ భవిష్యత్ ఎలా నిర్మించుకుంటారో కాలమే ఫలితాలను చూపిస్తుంది.

## జూన్ 28లోపు ఖాళీ పోస్టుల భర్తీ కొరకు
# దరఖాస్తు చేసుకోవాలి

- డిసిఓ చెరుకు సుస్మిత

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలోని మహాత్మ జ్యోతి బా పూలే గురుకులాల యందు ఖాళీగా ఉన్న పోస్టులలో తాత్కలిక భర్తీ కొరకు ఆసక్తి గల వారు జూన్ 28లోపు తమ దరఖాస్తు సమర్పించాలని పెద్దపల్లి డిసిఓ చెరుకు సుస్మిత ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని మహాత్మ జ్యోతి బాపూలే వెనుకబడిన తరగతుల గురుకుల పాఠశాల, కళాశాలలో మ్యాథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ, బాటని, జువాలజీ పొలిటీ, ఎకనామిక్స్, సివిక్స్, ఇంగ్లీష్, సోషల్, హిందీ, తెలుగు, బయాలజీ సబ్జెక్స్‌కి గాను తాత్కలిక పద్ధతిలో బోధించేందుకు దరఖాస్తులను ఆహ్వానించడం జరుగుతుందని, పెద్దపల్లి జిల్లాలోని ఆసక్తి గల అభ్యర్థులు సంబంధిత సబ్జెక్టల నందు పిజి, బిఎడ్ కలిగి ఉండాలని, దరఖాస్తులను పెద్దపల్లి డిసిఓ పాయింట్ రంగంపల్లిలో ఉన్నటువంటి ఎంజెపిటి బిసి డబ్ల్యూ ఆర్ఎస్ఎల్ పెద్దపల్లి బాలికల కళాశాల యందు జూన్ 28లోపు సమర్పించాలని తెలిపారు. పెద్దపల్లి జిల్లాలో నూతనంగా ఏర్పాటుచేసిన మహాత్మ జ్యోతి బాపూలే, మహిళా డిగ్రీ కళాశాలలో చదువుకొనుటకు ఆసక్తి గల విద్యార్థినీలు హెచ్‌టిటిపి:// ఎంజెపి ఎబిసిడబ్ల్యూఆ ర్ఇఐఎస్.సిజిజి.జిఓవి.ఐఎన్ వెబ్ సైట్‌లో అప్లై చేసుకోవాలని డిసిఓ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## అర్హులైన వారికి స్థలంతో పాటు
# ఇంటి నిర్మాణానికి మంజూరు చేయాలి



**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :** సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని నిరుపేదలకు ఇంటి నిర్మాణానికి మూడు లక్షలు ఇవ్వలని సిపిఎం జిల్లా కార్యదర్శి మూషం రమేష్ డిమాండ్ చేశారు. అదివారం డబుల్ బ్రెడ్ రూం రాని నిరుపేదలకు ఇంటి స్థలంతో పాటు నిర్మాణానికి డబ్బులు అందజేయాలని మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళకు సిపిఎం పార్టీ అధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ముషం రమేష్ మాట్లాడుతూ డ్రా పేర్లు రాని లబ్దిదారులకు ఇంటి స్థలంతో పాటు నిర్మాణానికి మూడు లక్షల అందించే విధంగా ప్రయత్నాలు చేస్తున్నామని, మంత్రి దృష్టికి విషయం తీసుక వెళ్లి రాని వారికి ఇంటి స్థలంతో నిర్మాణానికి నగదు మంజూరు చేసే విధంగా చర్యలు తీసుకోంటుమాని హామి ఇవ్వడం జరిగిందని అన్నారు అని తెలిపారు. సమస్య పరిష్కరం కొరకు సోమవారం కలెక్టర్‌కు వినతి పత్రం అందజేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కోడం రమణ, లక్ష్మణ్, పోచమల్లు, రాజశేఖర్, తిరుపతి, సప్న, కవిత, స్వరూప, కీర్తన తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యంతోనే ఆరోగ్య తెలంగాణ

- జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** ప్రభుత్వం స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యంతో కలిసి పనిచేస్తేనే ఆరోగ్య తెలంగాణ సాధ్యమవుతుందని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్ అన్నారు. జగిత్యాల రూరల్ మండలంలోని కల్లెడ గ్రామంలో ఆరోగ్య, సిటి ఆసుపత్రి వైద్యుడు డాక్టర్ గంధం వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశంలో ఒకే గొడుగు కింద ఇండియన్ మెడికల్ అసోసియేసన్ ఆధ్వర్యంలో ఆవో గావ్ చలో అనే కార్యక్రమంలో భాగంగా వైద్యులు గ్రామాల్లో వైద్య శిబిరాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్య తెలంగాణ లక్ష్యంగా అనేక కార్యక్రమాలు చేపడుతుందన్నారు. ఇందులో భాగంగా పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు బస్తీ, పల్లె దవాఖానాలను ఏర్పాటు చేసిందన్నారు. వ్యాధుల భారిన పడిన తర్వాత ఇబ్బందులు ఎదుర్కొనే కంటే ముందుగానే పరీక్షలు చేయించుకొని చికిత్సలు పొందాలని సూచించారు. తెలంగాణ ప్రభుత్వం స్వచ్ఛత కోసం పాటుపడుతుందని, ఇందులో భాగంగా ప్రతి గ్రామ పంచాయతీకి ట్రాక్టర్, ట్యాంకర్ అందజేసిందని తెలిపారు. ఎక్కడ చెత్త ఉంటుందో అక్కడ రోగాలుంటాయని, ఎక్కడ పరిశుభ్రంగా ఉంటుందో అక్కడ రోగాలుండవన్నారు. కేంద్ర ప్రభుత్వం అందించే స్వచ్ఛత అవార్డుల్లో 30 శాతం అవార్డులు తెలంగాణ రాష్ట్రానికే దక్కడం గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మహేశ్వర్‌రావు, పాక్స్ చైర్మన్ జోగినిపెల్లి సందీప్‌రావు, బిఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు దావ సురేష్, వైద్యులు, తదితరులు పాల్గొన్నారు.

## జీవన పురోగతికి తమవంతుగా
# కర్తవ్యాన్ని నిర్వర్తిస్తున్న లారీ డ్రైవర్లు

- కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్
- లారీ అసోసియేషన్ యూనియన్ కార్యాలయం ప్రారంభం

**గోదావరిఖని, ప్రభాతవార్త:** ఎన్నో నిద్ర లేని రాత్రులు గడుపుతూ కడుపునకు సరిగా తినకున్న గమ్యస్థానానికి సరైన సమయంలో సరుకు రవాణా చేసి జీవన పురోగతికి తమవంతుగా లారీ డ్రైవర్లు కర్తవ్యాన్ని నిర్వరిస్తున్నారని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ అన్నారు. గోదావరిఖని గంగానగర్‌లో లారీ అసోసియేషన్ యూనియన్ నూతన కార్యాలయం ప్రారంభోత్సవ కార్యక్రమం ఆదివారం జరిగింది. ముఖ్య అతిథిగా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలో జరుగబోయే ఎన్నికల్లో రామగుండం ఎమ్మెల్యేగా తాను గెలిచాక ఎటువంటి సమస్యలున్న, ప్రధానంగా లారీ పార్కింగ్ విషయంలో కానీ, లారీ ట్రాన్స్‌పోర్టు విషయంలో కానీ ఎటువంటి సమస్య ఉన్న తాను అండగా ఉంటానని, నిత్యం రోడ్లపై పయనించే లారీ డ్రైవర్స్‌కుఎటువంటి ఆరోగ్య భద్రత లేదని, త్వరలోనే లారనీ అసోసియేషన్ ఓనర్స్ అండ్ డ్రైవర్‌కు ఇన్సూరెన్స్‌కు స్కీముపయోగ పడే విధంగా త్వరలోనే ఏర్పాటు చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు మహమ్మద్ రషీద్, జనరల్ సెక్రటరీ పీనాస్, వైస్ ప్రెసిడెంట్ డేవిడ్, జాయింట్‌సెక్రటరీ మోసిన్, సయ్యద్ ఫాజిల్, కోశాధికారి రమణా, అబ్దుల్ ఖలీల్, అజ్మత్, నర్సింహులు, కాంగ్రెస్ కార్పొరేటర్లు, నాయకులు మహంకాళి స్వామి, ముస్తాఫా, ఆసిఫ్‌తోపాటుపలువురు పాల్గొన్నారు.



# అంతర్జాతీయ మాదకద్రవ్యాల నివారణ దినోత్సవం

**జగిత్యాల,ప్రభాతవార్త :** జగిత్యాల పట్టణంలోని స్వామి వివేకానంద మినీ స్టేడియంలో సోమవారం ఉదయం 7 గంటలకు మాదకద్రవ్యాల నివారణోత్సవం సందర్భంగా రన్ ప్రారంభమై ప్రధాన కూడళ్ల గుండా సాగుతుందని, ఈ కార్యక్రమంలో వివిధ కళాశాలల, పాఠశాలల విద్యార్థిని, విద్యార్థులు, ఉపాధ్యాయులు, పట్టణ పౌరులు, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొంటారని సామాజిక కార్యకర్త తవుటు రామచంద్రం తెలిపారు. మాదకద్రవ్యాల నివారణ దినోత్సవం సందర్భంగా తవుటు రామచంద్రం రూపొందించిన కరపత్రం, మధ్యాహ్నం మూడు గంటలకు పద్మనాయక కళ్యాణ మండపంలో అధికారుల సమక్షంలో ఆవిష్కరణ ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులు, పట్టణ పౌరులందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఒక ప్రకటనలో నిర్వాహకులు కోరారు. సమాజానికి పట్టిన చీడలాగా డ్రగ్స్ దాపురించాయని, భావి భారత పౌరులైన విద్యార్థిని, విద్యార్థులు ఈ మత్తు పదార్థాలకు బానిసై, తమ జీవితాలను సర్వనాశనం చేసుకుంటున్నారని, ఈ చీడను నామరూపాలు లేకుండా తొలగించాల్సిన అవసరం ఉందని, ఇందులో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, నిర్వాహకులు తెలిపారు.

# సీజ్ చేసిన వాహనాలు ఎక్కడ ?

**పాలకుర్తి, ప్రభాతవార్త:** మండలంలో అక్రమంగా జరుగుతున్న మట్టి దందాపై రెవెన్యూ అధికారులు శనివారం దాడులు నిర్వహించారు. వారికున్న సమాచారం మేరకు పాలకుర్తి తహశీల్దార్ సునీత, ఆర్ఐ నంద కుమార్ కన్నాల క్రషర్‌ల వద్ద అక్రమంగా రవాణా అవుతున్నమట్టి తరలింపునకు ఉపయోగిస్తున్న ప్రొక్లెన్, ఒక టిప్పర్‌ను సీజ్ చేశారు. తదుపరి చర్యల కోసం ఆ వాహనాలను పోలీస్ స్టేషన్‌కు తరలిస్తున్నట్లు పాలకుర్తి తహశీల్దార్ సునీత స్థానిక విలేకరులకు సమాచారం ఇచ్చారు. శనివారం రాత్రికి కానీ, ఆదివారం గానీ సీజ్ చేసిన వాహనాలు పోలీస్‌స్టేషన్‌లో వద్ద గానీ, అటు సంఘటన స్థలంలో గానీ లేవు. తహశీల్దార్ సునీతను ఆదివారం వాహనాల విషయంలో సంప్రదించగా, తాను పోలీసులకు సమాచారం ఇచ్చానని పేర్కొన్నారు. కానీ వాహనాలు మాత్రం అటు పోలీస్ స్టేషన్‌లో, ఇటు సంఘటన స్థలంలోగానీ లేకపోవడం ఆశ్చర్యాన్ని కలిగిస్తున్నాయి. మరీ ఈ వాహనాలకు రెక్కలు వచ్చాయా అనేటువంటి ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి.

# ఎమర్జెన్సీతో చీకటి రోజులు తెచ్చి అరాచకాలు, దౌర్జన్యాలతో దేశాన్ని ఏలిన చరిత్ర కాంగ్రెస్‌దే

**- స్వతంత్ర భారతదేశంలో ఎమర్జెన్సీ జూన్ 25 ఒక చీకటి యుగం**

**- ఎమర్జెన్సీ ముసుగులో ఇందిరా గాంధీ, కాంగ్రెస్ నేతల అరాచకాలు దౌర్జన్యాలు**

**- ఎమర్జెన్సీ వ్యతిరేక దినోత్సవ సదస్సులో మేధావుల వ్యాఖ్యలు, అభిప్రాయం**

**కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:** స్వతంత్ర భారత దేశ చరిత్రలో ఎమర్జెన్సీ ఒక చీకటి యుగమని, దేశంలో 1975 జూన్ 25 చీకటి రోజుగా చరిత్రలో నిలిచిపోయిందని, దేశంలో ఎమర్జెన్సీ తెచ్చి, అరాచకాలు దౌర్జన్యాలతో దేశాన్ని ఏలిన చరిత్ర కాంగ్రెస్ దేనని పలువురు మేధావులు అభిప్రాయపడ్డారు. మహా జన్ సంపర్క్ అభియాన్ ప్రోగ్రాంలో భాగంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఎమర్జెన్సీ దినోత్సవం మేధావుల సదస్సు ప్రోగ్రాం కోఆర్డినేటర్ కోమల ఆంజనేయులు ఆధ్వర్యంలో కరీంనగర్‌లోని వివేకానంద డిగ్రీ కళాశాల ఆడిటోరియంలో జూన్ 25 ఎమర్జెన్సీ వ్యతిరేక దినోత్సవ సందర్భంగా మేధావుల సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పలువురు మాట్లాడుతూ..1947లో దేశానికి స్వాతంత్ర వస్తే 28 ఏళ్లకే దేశ ప్రజలు దాన్ని కోల్పోయారని, ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్యానికి జూన్ 25న చీకట్లు కమ్ముకున్నాయన్నారు. తన పదవిని కాపాడుకునేందుకు రాజ్యాంగాన్ని కాలారసి, ఏకపక్షంగా అత్యవసర పరిస్థితిని విధించిన 1975-77 మధ్య కాలంలోని 21 నెలల కాలాన్ని భారత అత్యవసర పరిస్థితి(ఎమెర్జెన్సీ)గా వ్యవహరించడం జరుగుతుందన్నారు. భారత రాజ్యాంగంలోని 352(1) అధికరణంలో అంతర్గత కల్లోల స్థితిని ఉద్దేశించి ఏర్పరిచిన అంతర్గత అత్యవసర స్థితిని వినియోగించుకొని అప్పటి ప్రెసిడెంట్ ఫక్రుద్దీన్ అలీ ద్వారా 1975 జూన్ 15 అర్ధరాత్రి 11:45 నిమిషాలకు అధికారికంగా విధించారని, 1977 మార్చి 21లో ఉపసంహరించే వరేకు ఎమర్జెన్సీ కొనసాగిందని వివరించారు. ఎమర్జెన్సీలో ప్రధానంగా ఇందిరా గాంధీ రాజకీయ ప్రత్యర్థులను జైలు పాలు చేసి, ప్రతికలను సెన్సార్ చేశారని పేర్కొన్నారు. వాస్తవాలు చెప్పాలనే ప్రయత్నం చేసిన పత్రికలపై తీవ్ర నిర్భంధం విధించారని, ఆకాశవాణిలో ప్రభుత్వ అనుకూల వార్తలు మాత్రమే వినిపించేవన్నారు. ప్రశ్నించే మేధావుల, పాత్రికేయుల గొంతు



నొక్కారని, ఎన్నో సంస్థలను రద్దు చేశారని తెలిపారు. ఎంతో మంది ప్రముఖ రాజకీయ నాయకులను మీసా చట్టం కింద జైలుకు పంపాని, దేశంలోని చెరసాలలన్నీ రాజకీయ ఖైదీలతో కిక్కిరిసిపోయన్నారు. ఎమర్జెన్సీ ముసుగులో కాంగ్రెస్ నేతల అరాచకాలు, దౌర్జన్యాలకు అంతులేకుండా పోయిందన్నారు. ప్రభుత్వ యంత్రాంగాన్ని గుప్పెట్లో పెట్టుకుని విచ్చలవిడిగా అరాచకాలను కొనసాగించిందని చెప్పారు. దేశంలో చీకటి అధ్యాయం ఎమెర్జెన్సీ అని, అత్యంత వివాదాస్పదమైన కాలల్లో ఎమర్జెన్సీ ఒకటి దేశ చరిత్రలో నిలిచిపోయిందన్నారు. ఈ సందర్భంగా ఎమెర్జెన్సీకి వ్యతిరేకంగా పోరాటం చేసిన కోమల ఆంజనేయులు, కొమరవెల్లి సదానందం, మంతెన శ్రీమన్నారాయణ, జోగినిపల్లి సంపత్‌రావు, పలకల రాజిరెడ్డిలను బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడికృష్ణారెడ్డి ఈ సందర్భంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుగ్గిలపు రమేష్, పుల్లెల పవన్, కోమల ఆంజనేయులు, జిల్లా అధ్యక్షుడు గంగారెడ్డి కృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శులు తాళ్లపల్లి శ్రీనివాస్‌గౌడ్, కళ్లెం వాసుదేవ రెడ్డి, పార్లమెంట్ కన్వీనర్ బోయిన్పల్లి ప్రవీణ్‌రావు, లీగల్ సెల్ జిల్లా అధ్యక్షులు శ్రవణ్‌కుమార్, జిల్లా అధికార ప్రతినిధులు బొంతల కళ్యాణ్ చంద్ర తదితరులు పాల్గొన్నారు.

# రజక వృత్తిలో ఉన్నవారికి పెన్షన్ అందించాలి

**- రజకులు వచ్చే ఎన్నికల్లో ఫార్వర్డ్ బ్యాక్ పక్షాన ఐదు అసెంబ్లీ, ఒక ఎంపీ టికెట్లు కేటాయిస్తాం**

**- ఏఐఎఫ్‌బి రాష్ట్ర ఉపాధ్యక్షుడు అంబటి జోజిరెడ్డి**



**కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:** తెలంగాణ రజక సంఘం ఆధ్వర్యంలో కరీంనగర్ రెవెన్యూ గార్డెన్‌లో ఆదివారం రజకుల ఆత్మగౌరవ సభ జరిగింది. ఈ సభకి పలు పార్టీ నేతలు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హాజరైన ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అంబతి జోజిరెడ్డి మాట్లాడుతూ.. రజకుల సంక్షేమ అభివృద్ధి కోసం మా పార్టీ తరుపున కొట్లాడుతామని ఫార్వర్డ్ బ్లాక్ పక్షాన రాష్ట్రంలో రజకులకు ఐదు అసెంబ్లీ టికెట్లు, ఒక ఎంపీ టికెట్ ఇస్తామని అన్నారు. రజక విద్యార్థులు ఉన్నంత చదువులు చదవాలని ప్రభుత్వం 50 సంవత్సరాలు నిండిన రజక వృత్తి చేసుకుంటున్న వారందరికీ రూ.5వేల పెన్షన్ వసతి కల్పించాలని, రజకులు పోరాడుతున్న న్యాయమైన డిమాండ్లకు ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ పక్షాన మద్దతిస్తామని అన్నారు. తెలంగాణ రజక సంఘం రాష్ట్ర అధ్యక్షులు పూసల సంపత్ మాట్లాడుతూ.. రజకులు ఎదుర్కొంటున్న సమస్యలపైన రాష్ట్ర వ్యాప్తంగా పోరాటాలు కొనసాగిస్తామని, ప్రభుత్వం రజక బంధు ప్రవేశ పెట్టి ఒక్కో కుటుంబానికి రూ.10లక్షలు ఆర్థిక సాయం చేయాలని, ప్రతీ రాజకీయ పార్టీ రజకుల కోసం ఐదు అసెంబ్లీ టికెట్లు కేటాయించాలని అన్నారు. ప్రభుత్వం రజకులకు రూ.లక్ష ఇస్తూనే ఇవి తాత్కాలికమే రూ.5లక్షలు ఇస్తూ రజక నిరుద్యోగుల ఉపాధి కోసం రజకబంధు పెట్టి ఆదుకోవాలి, కరీంనగర్‌లో రజక విద్యార్థుల హాస్టల్ నిర్మాణం కోసం 10 ఎకరాల స్థలాన్ని కేటాయించి నిర్మాణాన్ని చేపట్టాలని, 55 సంవత్సరాలు దాటిన రజకులకు రూ.5వేలు పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. జూలై 15 నుండి పునర్నిర్మాణ ఉద్యమంలో భాగంగా తెలంగాణ రజక సంఘం గ్రామ, మండల నియోజకవర్గ జిల్లా కమిటీలను నిర్మాణం చేసుకొని ప్రత్యక్ష పోరాటాలకు సిద్ధం కావాలని తీర్మానించారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ బార్ అసోసియేసన్ కార్యదర్శి, న్యాయవాది లింగంపల్లి నాగరాజు, రజక సంఘం కార్యదర్శి, న్యాయవాది వనపర్తి శంకర్, రజక సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ పొన్నాల తిరువత్తి, రాపాల శంకర్, పొన్నాల శ్రీనివాస్, నగునూరి ఎల్లయ్య, గుండేటి మల్లేశ్వరి, ఎలగందుల అర్చన, కొలిపాక సుమలత, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## థల్ సైనిక్ ఇంటర్ గ్రూపు పోటీలలో పారమిత ఎస్‌సిసి కేడేట్ ప్రతిభ

**కరీంనగర్ ఎడ్యుకేషన్ ప్రభాతవార్త:** స్థానిక కరీంనగర్‌లోని పారమిత ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న బి.రేవంత్ కౌశిక్ జూలౌ మాసంలో ఆంధ్రప్రధశ్ రాష్ట్రంలోని కాకినాడలో జరుగనున్న ఇంటర్ గ్రూప్ ఫైరింగ్ పోటీలకు అర్హత సాధించాడని పారమిత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలాజీ తెలిపారు. ఇటీవల ఎన్‌సిసి గ్రూప్ నిజామాబాద్ వారి ఆధ్వర్యంలో సంగారెడ్డి పట్టణంలో నిర్వహించిన ఇంటర్ బెటాలియన్ పోటీలలో కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, సంగారెడ్డి బెటాలియన్లకు చెందిన కేడెట్లు ఈ పోటీలలో పాల్గొన్నారు. ఈ పోటీలలో ఫైరింగ్ విభాగంలో పారమిత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న రేవంత్ కౌశిక్ అత్యుత్తమ ప్రతిభ కనబరచారు. ఈ పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచన రేవంత్ కౌశిక్ కాకినాడలో జరుగబోయే ఇంటర్ గ్రూప్ పోటీలకు అర్హత సాధించినందుకు 9వ తెలంగాణ బెటాలియన్ సుబేదార్ మేజర్ సాగర్ సింగ్ చేతుల మీదుగా మెరిట్ ప్రశంస పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన రేవంత్ కౌశిక్‌ను పారమిత పాఠశాలల అధినేత డాక్టర్ ఇనుగంటి ప్రసాదరావు ప్రత్యేకంగా అభినందించారు. పాఠశాల డైరెక్టర్లు ప్రసూన, రాకేష్, రశ్మిత, అనుకర్‌రావు, వినోదరావు, యువిఎం ప్రసాద్, హనుమంత రావు, ప్రధానోపాధ్యాయులు బాలాజీ, ప్రశాంత్, కవిత, ఏస్ఓడి తిరుపతిరావు, ఎన్‌సిసి అధికాఇ రాంసాయి, ఎక్స్ సర్వీస్ మెన్ రమేష్, సమన్వయ కర్తలు ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.



వార్త కథనానికి స్పందన

## బాధిత వ్యక్తికి కొంత మేర ఆర్థిక సాయం అందజేత

**మల్లాపూర్ - ప్రభాతవార్త :** "ఆర్థిక సాయం కోసం ఎదురుచూపు" అనే శీర్షిక ఇటీవల ప్రభాత వార్తలో కథనం ప్రచురితంకు స్పందన లభించింది. వివరాళ్లోకి వెళితే మల్లాపూర్ మండలంలోని సిరిపూర్ గ్రామానికి చెందిన కర్రె జగదీష్ అనే వ్యక్తి రోడ్డు ప్రమాదానికి గురై కాలు, చెయి విరిగి నరకయాతన అనుభివిస్తూ వైద్యం నిమిత్తం దాతలు ఆర్థిక సాయం అందించాలని కోరుతున్నట్లు ప్రభాతవార్తలో ప్రచురితమైంది. ఇట్టి విషయం తెలుసుకున్న పోరండ్ల కౌశిక్ వారి యువసేన తరుపున రూ.5వేలను ఆర్థిక సాయంగా ఆదివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో మారిశెట్టి మహేష్, సభవత్ మల్లేష్, ఆకుల రవి, గణేష్, చంద్రశేఖర్, సతీస్, అనిల్, మహే ష్, ఆనంద్, తదిత రులు పాల్గొ న్నారు.



కరీంనగర్ వార్త





## మేయర్ సునీల్‌రావుకి రాజకీయ భిక్ష పెట్టిందే కాంగ్రెస్ పార్టీ

**- కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మల్యాల సుజిత్ కుమార్**

**కరీంనగర్ టౌన్‌ప్రభాతవార్త** కరీంనగర్ నగరంలోని గోదాంగడ్డ అయ్యప్ప దేవాలయం వద్ద గల ఆటో స్టాండ్ యూనియన్ సభ్యులతో ఆదివారం ఉదయం బ్రేక్ఫాస్ట్, చిట్‌చాట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మల్యాల సుజిత్‌కుమార్ గతంలో కాంగ్రెస్ పార్టీ, మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ చేసిన అభివృద్ధి కార్యక్రమాలు, పనులను వివరించారు. తిరిగి కాంగ్రెస్ పార్టీ వస్తే ప్రతీ సామాన్యుడికి, పేదవాడికి, యువతకి, విద్యార్థులకు, మహిళలకు, చిరు వ్యాపారస్తులకు సమన్యాయం కలుగుతుందని సంక్షేమ కార్యక్రమాలు విస్తృతమవుతాయని తెలిపారు. ఆటో డ్రైవర్లు తమ సమస్యలని చెప్పుకోగా వారికి కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే డీజిల్ ధరలు తగ్గుతాయని, వారి కుటుంబానికి కావాల్సిన వంట గ్యాస్ సిలెండర్ ఐదువందలకే కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తుందని, అలాగే వారికి ఆరోగ్య భద్రతని కల్పించే పథకాలు తిరిగి అమలులోకి వస్తాయని తెలిపారు. స్థానిక మేయర్ సునీల్‌రావు తన డివిజన్ ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని, వారందరికీ అండగా ఉంటామన్నారు. పొన్నం ప్రభాకర్‌ని, కాంగ్రెస్ పార్టీని చులకన చేసి మాట్లాడుతున్న సునీల్‌రావు గతం మార్చిపోవద్దని సూచించారు. సునీల్‌రావకు యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్ష పదవి ఇచ్చి కాంగ్రెస్ పార్టీ గుర్తింపు కలిపించింది. మార్కెట్ కమిటీ చైర్మన్‌ని చేసి నాయకున్ని చేయడమే కాకుండా తన కుటుంబ సభ్యులకు కూడా రాజకీయాల్లో అవకాశాన్ని కలిపించిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ నాయకులు పొన్నం శ్రీనివాస్, అనిల్, నవాజ్ హుస్సేన్, బుర్ర నాగరాజు, భరత్, సంతోష్, ఆటో యూనియన్ అధ్యక్షులు గుడాల రవి, ముజ్జు, మహజాయిద్, సదానందం, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన

**జమ్మికుంట, ప్రభాత వార్త:** ఇండియన్ మెడికల్ అసోసియేషన్ హుజురాబాద్, జమ్మికుంట ఆధ్వర్యంలో జమ్మికుంట మున్సిపల్ పరిధీలోని మోత్కులగూడెం ప్రభుత్వ పాఠశాలలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. పిల్లల వైద్యం, కీళ్ళ నొప్పులు, చర్మ వ్యాధీ, ముక్కు, చెవి, గొంతు, కంటి వైద్యం, స్త్రీల సంబంధిత, సాధారణ వైద్య విభాగం తో పాటు వివిధ జబ్బులకు వైద్య నిపుణులచే రక్త వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. 300 మంది వైద్య పరీక్షలు చేసుకుని మందులు తీసుకున్నారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ... పల్లెకు పోదాం ఛలో ఛలో కార్యక్రమంలో భాగంగా మోత్కులగూడెంకు చెందిన వైద్యుల సూచనల మేరకు స్థానిక కౌన్సిలర్ ల సహాకారంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహించినట్లు తెలిపారు. 300 మందికి వైద్య శిబిరానికి వచ్చి వైద్య పరీక్షలు చేయించుకోగా వారి వ్యాధులకు సంబంధించిన మందులు పంపిణీ చేశామని చెప్పారు. ఇదే విధంగా పలు గ్రామాలలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ హుజురాబాద్, జమ్మికుంట అధ్యక్షులు డాక్టర్ అంకం సుధాకర్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఉడుగుల సురేష్, గ్రామ వైద్యులు ఉడుగుల సురేష్, ఆకుల శ్రీనివాస్, కాంశెట్టి కిషోర్ లతో పాటు పట్టణ వైద్యులు సుధాకర్ రావు, పచ్చిక శ్రీకాంత్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సత్యం, వాణి, సొసైటి చైర్మన్ పొనగంటి సంపత్, స్థానిక కౌన్సిలర్లు పొనగంటి రాము, శ్రీలత, విజయ, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి ముదిరాజ్‌లకు బహిరంగ క్షమాపణ చెప్పాలి




**పెద్దపల్లి, ప్రభాతవార్త.**
ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి గత రెండు రోజుల క్రితం ముదిరాజ్ కులానికి సంబంధించిన విలేఖరిని నిర్బంధించి కొట్టడమే కాకుండా యావత్ ముదడిరాజ్ కులాన్ని అసభ్య పదజాలంతో దూషించిన తీరును వ్యతిరేకిస్తూ రాష్ట్ర వ్యాప్తంగాముదిరాజ్ కులస్తులు తెలుపుతున్న నిరసనలో భాగంగా పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ముదిరాజ్ నాయకులు అందరూ కలిసి పాడి కౌశిక్ రెడ్డికి వ్యతిరేకంగా ఆదివారం నిరసనలు తెలుపుతూ రాస్తారోకో నిర్వహించి, దిష్టిబొమ్మ దహనం చేశారు. పాడి కౌశిక్ రెడ్డి వెంటనే ముదిరాలకు క్షమాపణ చెప్పాలని, ఇంకోసారి అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని, వెంటనే ఎమ్మెల్సీ పదవీని నుంచి ఆయనను ప్రభుత్వం బర్త్ రఫ్ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు పిల్లి చంద్రశేఖర్, నాయకులు నూనె రాజేశం, అనవేని సదయ్య, వీరబోయిన రాజేందర్, రెడ్డి శేఖర్, తీగల సమ్మయ్య, పిడుగు సంపత్, చిట్టి సతీష్, పోతరవేని క్రాంతి, గోగుల అజయ్, వేల్పుల సరోజన, రాయినివేని కుమార్, రాయినివేని సంపత్, నెల్లికుమార్ తదితరులున్నారు.

# ఓదెల నుండి పెద్దపల్లి జిల్లా కేంద్రం వరకు డబుల్ రోడ్డు మంజూరు

### - ఎమ్మెల్యే దాసరికి కృతజ్ఞతలు తెలిపిన ఏఎంసి వైస్ చైర్మన్ ఐరెడ్డి వెంకట్ రెడ్డి



**ఓదెల, ప్రభాత వార్త:**
ఓదెల మండల కేంద్రం నుండి పెద్దపల్లి జిల్లా కేంద్రానికి 36 కోట్ల రూపాయలతో డబుల్ రోడ్డు ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి మంజూరు చేశారని పెద్దపల్లి మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ ఓదెల మండల బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ఐరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... 2018 అసెంబ్లీ ఎన్నికలలో ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి తన సొంత మేనిఫెస్టోలో పెట్టిన ప్రకారం ఎన్నో సంవత్సరాల కల నెరవేరిందని ఓదెల మండల ప్రజలతో పాటు నియోజకవర్గ ప్రజలకు అలాగే శ్రీ మల్లిఖార్జున స్వామి దేవస్థానానికి ఇతర ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు రవాణా సౌకర్యం దగ్గరగా బాగుంటుందని ఓదెల నుండి పెద్దపల్లి జిల్లా కేంద్రం నుండి పెద్దబొంకూర్, కొత్తపల్లి మీదుగా కొలనూర్ ఐకెపి సెంటర్ మీదుగా ఓదెల మండల కేంద్రం వరకు డబుల్ రోడ్డుకు 36 కోట్ల రూపాయలు మంజూరు చేసినటువంటి సిఎం కేసీఆర్ కు అలాగే పెద్దపల్లి అభివృద్ధి ప్రధాత ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి కి ఐరెడ్డి వెంకట్ రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం



**జమ్మికుంట, ప్రభాత వార్త:**
జమ్మికుంట పట్టణంలో ఆదివారం 1975 - 76 వ సంవత్సరం పదవ తరగతి బ్యాచ్ విద్యార్థులందరూ కలిసి అపూర్వ సమ్మేళనాన్ని ఏర్పాటు చేసుకున్నారు. సుమారు 47 సంవత్సరాల క్రితం కలిసి చదువుకున్న మిత్రబృందం పట్టణంలోని మాంగల్య ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసుకున్న అపూర్వ సమ్మేళనం ఆనందోత్సవాల మధ్య ఘనంగా నిర్వహించుకున్నారు. 47 సంవత్సరాల క్రితం కలిసి మెలసి చేసిన తీపి గుర్తులను నెమరు వేసుకుంటూ వృద్ధాప్యాన్ని సైతం మరిచిపోయి చిన్నపిల్లలు వలే కేరింతలు కొడుతూ సరదాగా గడిపారు. 40 మంది విద్యార్థుల బృందం ఒకే వేదికపై కలుసుకుని మంచి చెడులు మాట్లాడుకుంటూ ఆనందంగా గడిపినట్లు మిత్రబృందంలోని సభ్యులు ముక్కా వెంకటేశ్వర్లు, ఐతా యుగేందర్, ముక్క శివ ప్రసాద్, గుండా రమేష్ తదితరులు తెలిపారు. రాబోయే రోజుల్లో మరోకసారి కుటుంబ సభ్యులతో కలిసి మరోక కార్యక్రమాన్ని నిర్వహించేందుకు ప్రయత్నం చేస్తున్నామని వారు తెలిపారు.

## ఆధార్ కార్డు కలిగిన ప్రతీ వ్యక్తికి నెలకు రూ.5వేలు ఇవ్వాలి



**కమాన్‌పూర్, ప్రభాతవార్త.**
ఆధార్ కార్డు కలిగిన ప్రతీ వ్యక్తికి నెలకు 5వేల రూపాయలు ఇవ్వాలని న్యూ ఇండియా పార్టీ ప్రెసిడెంట్ జెవి రాజు పటేల్ అన్నారు. ఆదివారం కమాన్‌పూర్ మండల కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌ల ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. న్యూ ఇండియా పార్టీ నాలుగు ప్రధాన డిమాండ్ల అంశాలతో ముందుకు వెళ్తుందని అన్నారు. పార్టీ అధికారంలోకి వస్తే నాలుగు ప్రధాన డిమాండ్లు అయిన పౌరసత్వ బంధు పథకం, గ్రామ బంధు పథకం, వ్యవసాయ పథకం, దళిత బంధు పథకం ప్రస్తుతం కంటే మెరుగైన విధంగా అమలు చేస్తామని, న్యూ ఇండియా పార్టీని ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో ఎం.గోపాల్, ఎం.నారాయణ, జి.లక్ష్మీనారాయణ, ఎం.తిరుపతి రెడ్డి, రామగిరి రాయమల్లు, రానవేని లక్ష్మణ్‌తోపాటు తదితరులున్నారు.

# కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం

**వీణవంక, ప్రభాత వార్త:**
వీణవంక మండల కేంద్రంలో ఆదివారం ప్రభుత్వ విప్ పాడి కౌశిక్ రెడ్డి ముదిరాజు కులస్థులను అసభ్య పదజాలంతో దోషించడంతో నిరసనగా మండల ముదిరాజ్ కులస్థుల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి ఎమ్మెల్సీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఆయనకు వ్యతిరేకంగా నినాదాలు చేసి బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళనను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ కుల సంఘ నాయకులు మోటం వెంకటేష్, రాయిశెట్టి కుమార్, కొలిపాక తిరుమల, సారయ్య, అర్జున్, వెంకట స్వామి, రవి తదితరులు పాల్గొన్నారు.



## యువతను విస్మరిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు



**పెద్దపల్లి, ప్రభాతవార్త.**
కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యువతను విస్మరిస్తున్నాయని సిపిఐఎంఎల్ ఉమ్మడికరీంనగర్ జిల్లా కార్యదర్శి కె.రాజన్న అన్నారు. పివైఎల్ పెద్దపల్లి జిల్లా 6వ మహాసభను పెద్దంపేట్ భగత్ సింగ్ భవన్‌లో ఆదివారం నిర్వహించారు. పివైఎల్ అధ్యక్షుడు కాశిపేట ధర్మేందర్ ఈ సందర్భంగా జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాజన్న మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు ఇంటికో ఉద్యోగం ఇస్తామని వాగ్దానాలు చేసి, అధికారంలోకి వచ్చిన తరువాత ఉన్న ఉపాధి అవకాశాలను లేకుండా చేశాయని అన్నారు. ప్రభుత్వాల ప్రజావ్యతిరేక విధానాలపై పోరాడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు ఈ.నరేష్, కె.జ్యోతి, మేరుగు చంద్రయ్య, వెల్తురు సదానందం, కొల్లూరి మల్లేశం, పైడిపల్లి రమేష్, సమ్మెట తిరుపతి, బి.ఆనంద్, దూలం సతీష్, తిర్రి బాలక్రిష్ణ, ఓ.సుధాకర్, కాదాసి లింగమూర్తి తదితరులున్నారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత



**ముస్తాబాద్, ప్రభాతవార్త.**
మండలంలోని తుర్కపల్లె గ్రామానికి చెందిన కాశోల్ల జ్యోతి అనారోగ్యంతో ఆసుపత్రిలోచేరి ఖర్చుల పాలవగా, ఆ నిరుపేద కుటుంబం యొక్క ఆర్థిక పరిస్థితిని చూసి సర్పంచ్ కాశోల్ల పద్మ, దుర్గాప్రసాద్ వారికి సిఎంఆర్ఎఫ్ కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ మేరకు దరఖాస్తు చేసుకోగా వారికి మంజూరైన 21వేల రూపాయల సిఎంఆర్ఎఫ్ చెక్కును సర్పంచ్ ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారురాలు సిఎం కెసిఆర్, మంత్రి కెటిఆర్‌లకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో పలువురు నాయకులున్నారు.

## పాడి కౌశిక్ రెడ్డిని వెంటనే బర్త్‌రఫ్ చేయాలి

**కమాన్‌పూర్, ప్రభాతవార్త.**
ముదిరాజ్‌లపై అననుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డిని వెంటనే బర్త్ రఫ్ చేయాలని, 24గంటల్లోపు క్షమాపణ చెప్పాలని కమాన్‌పూర్ మండలం గుండారం గ్రామంలో ముదిరాజ్‌లు పెద్ద ఎత్తున మంథని-పెద్దపల్లి ప్రధాన రహాదారిపై ఆదివారం రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా రోడ్డుపై బైఠాయించి పాడి కౌశిక్ రెడ్డి ముదిరాజ్‌లకు క్షమాపణ చెప్పాలని రహాదారిపై కూర్చొని డిమాండ్ చేశారు. కార్యక్రమంలోగ్రామ సర్పంచ్ ఆకుల ఓదెలు ముదిరాజ్, కులస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# సెంటినరీ కాలనీలో గడప గడపకు బీజేపి ప్రచారం

రామగిరి-ప్రభాతవార్త



రామగిరి మండలం సెంటినరీ కాలనీలో మహాజన్ సంపర్క్ అభియాన్,గడప గడపకు బీజేపి నినాదంలో భాగంగా బీజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చంద్రుపట్ల సనీల్ రెడ్డి ఆదేశాల మేరకు రామగిరి బీజేపి పార్టీ ఆద్వర్యంలో సెంటినరీ కాలనీ షాపింగ్ కాంప్లెక్స్ లో ప్రతీషాప్ కి తిరుగుతూ ప్రదాన మంత్రి నరేంద్ర మోడీ పారదర్శక పాలనను వివరించి బీజేపి పథకాలను తెలియజేసారు. అనంతరం రామగిరి బీజేపి ఇంచార్జి మొలుమూరి శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామాల అభివృద్దే దేశ అభివృద్ధి అని 9 సంవత్సరాల కేంద్ర ప్రభుత్వం పరిపాలనలో గ్రామాలకు డైరెక్టు గా నిధులు ఇచ్చిన ఘనత బీజేపి ప్రభుత్వందే అన్నారు.గతంలో రాష్ట్రాలకు నిధులు ఇస్తే ముఖ్య మంత్రులు ఇష్టారాజ్యంగా తమకు నచ్చిన నియోజక వర్గాలకు నిధులు మళ్ళించే వారని ఇప్పుడు దేశ ప్రదాని గ్రామాలకు ఇవ్వడం వలన గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం చేసే ప్రతి పనిలో కేంద్రం వాటా ఉందని ప్రజలు గమనించాలని రాబోయె రోజుల్లో మంథని లో భారతీయ జనతా పార్టీ జెండా ఎగరవేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఐటీ మరియు సోషల్ మీడియా నియోజకవర్గ జాయింట్ కన్వినర్ తొట్ల రాజు,సీనియర్ నాయకులు పెద్దోళ్ళ ఐలయ్య, శ్రీమల్ల తిరుమల్,చక్రి,తీగల శ్రీదర్,శ్రీకాంత్, కందుల రమేష్,జంగపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మానేరు నుండి అక్రమంగా ఇసుక దోపిడీ

**- రెచ్చిపోతున్న ఇసుక మాఫియా**

**చోద్యం చూస్తున్న అధికారులు**

మంథని రూరల్ - ప్రభాతవార్త

మండలంలోని మానేరునది నుండి ఇసుక మాఫీయా పగలు రాత్రి తేడా లేకుండా ఇసుక దోపిడీ చేస్తున్నారు. మండలంలోని మానేరు తీర గ్రామాలైన గోపాల్‌పూర్, చిన్న ఒదాల, సోమన్‌పల్లి, వెంకటాపూర్ త దితర గ్రామాల నుండి అధికారుల కనుసన్నల్లోనే ఇసుక దోపిడీ సాగుతుందని ప్రజలు ఆరోపిస్తున్నారు. ప్రతి రోజు ఈ గ్రామాల నుండి అనేక ట్రాక్టర్లు ఇసుకను అక్రమంగా తరలిస్తున్నాయి. ఇసుక మాఫియా శనివారం రాత్రి నుండి సోమవారం తెల్లవారుజాము వరకు యదేచ్ఛగా మానేరు ఇసుకను యదేచ్ఛగా అక్రమ రవాణా చేస్తున్నారు. ఇసుక అక్రమ రవాణా జరుగుతున్న విషయం తెలిసినను సంబంధిత అధికారులు చూసిచూ డనట్లుగా వ్యవహరించటంతో అక్రమార్కులు నిర్భయంగా ఇసుకను తరలిస్తున్నారు. అక్రమంగా ఇసుకను తరలించే వారు తాము అధికారులతో మాట్లాడుకున్నామని తమను ఎవరూ పట్టుకోరని బహిరంగంగా చెప్పటం విశేషం. అక్రమంగా ఇసుకనను తరలించే ట్రాక్టర్ డ్రైవర్లు అతివేగంగా వాహనాలలను నడిపించటంతో అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని గ్రామాల ప్రజలు తెలిపారు. అక్రమంగా ఇసుకను తతరలించే వారి మూలంగా సాండ్‌టాకీ ౖల యజమానులు తీవ్రంగా నష ్టపోతున్నారు. అక్రమార్కులపైన చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని గతంలో పలుసార్లు సాండ్‌టాక్సీ యజమానులు మైనింగ్, రెవెన్యూ, పోలీసు అధికారులు వినతిపత్రాలు అందించారు. ఇప్పటికైన మానేరు తీరం నుండి సాగుతున్న అక్రమ ఇసుక దందాను అదికారులు అరికట్టి అక్రమార్కులపైన చట్టపరంగా చర్యలు తీసుకోవాలని మానేరు తీర గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

# ప్రైవేట్ విద్యా సంస్థల విద్యా వ్యాపారాన్ని అరికట్టాలి

పెద్దపల్లి, ప్రభాతవార్త.




నేడి సమాజంలో విద్యా వ్యాపారంగా మారిపోయిందని, కేజీల లెక్కన విద్యను అమ్ముకుంటున్నారని, ప్రైవేట్ విద్యా సంస్థల విద్యా వ్యాపారాన్ని అరికట్టాలని కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి కల్లెపల్లి అశోక్ డిమాండ్ చేశారు. ఆదివారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని కెవిపిఎస్‌కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సామాన్యులకు విద్య అందని ద్రాక్షగా మారిందని, నాణ్యమైన విద్య పేరిట ప్రైవేట్ పాఠశాలలు విచ్చలవిడిగా దందా ప్రారంభించారని వారన్నారు. పేద, మధ్య తరగతి పిల్లల తల్లిదండ్రులు వారి సంపాదన పాఠశాల ఫీజులకు సరిపోవడం లేదని వారన్నారు. ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు రంగు రంగుల కరపత్రాలతో విస్తృతంగా ప్రచారాలు నిర్వహిస్తూ పేద ప్రజలను ఆకట్టుకుంటున్నారని, విద్యతోపాటు పాఠశాలలో ఫీజులు, బట్టలు, బూట్లు, బెల్ట్, పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్‌ల పేరిట అధిక ధరలకు విక్రయిస్తూ వ్యాపారం చేస్తున్నారని వారన్నారు. వీటితోపాటు వ్యాన్ ఫీజు, ఇతర రకాల ఫీజులతో ప్రారంభంలో మాయ మాటలు చెప్పి తర్వాత తల్లిదండ్రులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. పాఠశాలలో అర్హత లేని ఉపాధ్యాయులతో నిర్వహిస్తూ కార్పొరేట్ స్థాయిలో అధిక ఫీజులు వసూలుచేస్తున్నారని వారన్నారు. విద్యా వ్యాపారం చేస్తున్న ప్రైవేట్ పాఠశాలల సంబంధించిన విద్యాధికారులు ప్రైవేట్ పాఠశాలలో ఇచ్చే మామూళ్ల మత్తులో చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని అన్నారు. అన్ని కలిపి ప్రైవేట్ పాఠశాలల్లో ఎల్కేజీ విద్యార్థులకు 30వేలకు రూపాయలకు పైగా, సామాన్య ప్రజలు ఫీజులు చెల్లించాల్సి వస్తుందని వారన్నారు. పాఠశాలల్లో ఎక్కడ మౌళిక వసతులు లేకపోయినప్పటికీ, ఫీజులు ఇష్టారాజ్యంగా వసూలు చేస్తున్నప్పటికీ పట్టించుకునే వారే లేరని, ప్రభుత్వం ఒకే ఫీజు విధానాన్ని తీసుకు రావాలని, అధిక ఫీజుల దందాలు అరికట్టాలని, అనుమతులు లేని పాఠశాలలపై, అర్హత లేని ఉపాధ్యాయులతో నిర్వహించే పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్య ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. కెవిపిఎస్ జిల్లా కమిటీ బృందం జిల్లా కలెక్టర్, డిఇఒను కలుస్తామని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు మొదుంపల్లి శ్రవణ్, జిల్లా ఉపాధ్యక్షుడు కుమ్మరి నవీన్, మహేందర్, శ్రీను తదితరులున్నారు.

# గుడ్ మార్నింగ్ గోదావరిఖనిలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు

గోదావరిఖని, ప్రభాతవార్త.



కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ గుడ్ మార్నింగ్ గోదావరిఖని కార్యక్రమంంలో భాగంగా స్థానిక జవహార్ లాల్ నెహ్రు స్టేడియంలో వాకింగ్ చేసుకుంటూ పలువురిని ఆదివారం పలకరించారు. వారితో మమేకమై వాకింగ్ చేయడం ఆరోగ్యానికి మేలు చేస్తుందని, వాకింత్‌తోపాటు చిన్న చిన్న వామోప్స్, అలాగే ఎక్సర్సైజ్ రోజు దిన చర్యలో భాగం కావాలని, తద్వారా ఆరోగ్యవంతు అవుతారని, అలాగే వారితో పలు అంశాల గురించి మాట్లాడారు. త్వరలో జరుగబోయే ఎన్నికల్లో భారీ మెజారిటీతో రామగుండం ఎమ్మెల్యేగా గెలవబోతున్నారని మార్నింగ్ వాకర్స్ ఆయన పట్ల ఆశాభావం వ్యక్తం చేశారు. అంతేగాకుండా నియోజక వర్గం చుట్టూ పక్కల ఏ ఊరు కెళ్లినా, ఏవీధికి వెళ్లినా, ఏ వాడకెళ్లినా మక్కాన్‌సింగ్ గెలుపు ఖాయం అయ్యిందని, చాయ్ హోటల్స్, ఆటో స్టాండ్, బస్టాండ్‌లలో, రైల్వే స్టేషన్లలో, లేబర్ అడ్డాలో, షాపింగ్ కాం ప్లెక్స్‌లో, కూరగాయ మార్కెట్లలో, గ్రూప్ మీటింగ్‌లలో, ఒక దగ్గరేమిటి ఎక్కడికి వెళ్తే అక్కడ మక్కాన్‌సింగ్‌కు ఓటేయాలని ప్రజలంతా చర్చించుకుంటున్నారని ఆయనకు తెలియజేశారు. ఆయన వెంట కార్పొరేటర్ ముస్తాఫా, నాయకులున్నారు.




# మంథనిలో కొనసాగుతున్న ఇంటింటికి బిజెపి కార్యక్రమం

మంథని - ప్రభాతవార్త



ఇంటింటికి బిజెపి కార్యక్రమం మంథనిలో ఆదివారం పట్టణంలోని 11వ వార్డులో కార్యక్రమాన్ని నిర్వహించారు. పట్టణ అధ్యక్షుడు బూడిద తిరుపతి ఆధ్వర్యంలో నిర్వహించినీ ఈ కార్యక్రమంలో కేంద్ర ప్రభుత్వ ం అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకం కుటుంబానికి అందుతుందనిన గ్రామాల్లో జరిగే అన్ని అభివృద్ధి పనులకు నిధులు కేంద్రప్రభుత్వం ద్వారనే వస్తున్నాయన ఆయన అన్నారు. రానున్న ఎన్నికల్లో బిజెపి అభ్యర్థిగా బరిలో నిలబడుతున్న చందుపట్ల సునీల్‌రెడ్డికి మద్దతుఇచ్చి ఆశీర్వదించాలని ఆయన కోరారు. కేంద్రంలో రాష్ట్రంలో, మంథనిలో బిజెపి అనే నినాదంతో వారు ఇంటింటికి బిజెపి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు భోగోజు శ్రీనివాస్, కొండపాక సత్యప్రకాశ్, రాపర్తి సంతోష్, ఆకుల అరుణ్‌కుమార్, రవి తదితరులు పాల్గొన్నారు.

# రామగుండం ప్రజల సేవలో ముందుండే మక్కాన్‌సింగ్‌ను ఆదరించండి

గోదావరిఖని, ప్రభాతవార్త.



రామగుండం ప్రజల సేవలో ముందుండే కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్‌ను ఈసారి ఆదరించి, ఆశీర్వదించి ఎమ్మెల్యేగా గెలిపించాలని కాంగ్రెస్ నాయకురాలు, ఆయన సతీమణి మనాలీ రాజ్‌ఠాకూర్‌కోరారు. యూత్ కాంగ్రెస్ నాయకులు శేఖర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకురాలు మనాలీ రాజ్‌ఠాకూర్ కుందనపల్లి గ్రామ ప్రజలను, మహిళలనను ఆదివారం ఆమె అప్యాయం పలకరిస్తూ, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వారి ప్రధాన సమస్య పక్కనే ఉన్న బూడిద చెరువు వలన వీచే లాగి దుమారాల వలన బూడిద లేచి గాలిలో కాలుషం వల్ల తాము అనారోగ్యాలకు గురవుతున్నామని, సురక్షిత తాగునీరు కూడా సరఫరా జరగడం లేదని, గ్రౌండ్ వాటర్‌లో ఇతనాల్‌కు సంబంధించిన కెమికల్ అవశేషాలు కలుస్తున్నాయని ఆమెకు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మనాలీ రాజ్‌ఠాకూర్ మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ గెలిపిస్తే సమస్యలు తప్పకుండా పరిష్కరిస్తారని అన్నారు. కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులున్నారు.

# ఆర్థిక సహాయం అందజేత

రామగిరి-ప్రభాతవార్త

రామగిరి మండలంలోని కల్వచర్ల గ్రామంలో గత వారం రోజుల క్రితం చేపల వేటకు వెళ్ళి మరణించిన పోలుదాసరి లక్ష్మణ్ కుటుంబాన్ని ఆదివారం రోజు ముదిరాజ్ మహాసభలు మంథని ఇంచార్జ్ అట్టెం రమేష్ పరామర్శించారు.అనంతరం వారి కుటుంబానికి ప్రగాడ సానుభూతి తెలుపుతూ రెండు వేలు ఆర్థిక సహాయం అందించారు.ఈ సంధర్భంగా అట్టెం రమేష్ మాట్లాడుతూ నిరుపేద కుటుంబానికి చెందిన పోలుదాసరి లక్ష్మణ్ చిన్న వయసులో చనిపోవడం భాధాకరం అన్నారు.మంథని నియోజకవర్గ ముదిరాజ్ కులస్తులకి ముదిరాజ్ మహాసభ అండగా ఉంటుందని తెలిపారు.రాబోయె రోజుల్లో లక్ష్మణ్ కుటుంబానికి ఇంకా ఆర్థిక సహాయం అందిస్తామని తెలిపారు.

# తెల్ల రేషన్ కార్డు ఉన్న లేకున్నా గృహలక్ష్మి పథకం అమలు చేయాలి

**- బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మొలుగూరి సదయ్య**



**జమ్మికుంట, ప్రభాత వార్త:**
తెల్ల రేషన్ కార్డు ఉన్న లేకున్నా గృహలక్ష్మి పథకం అందరికి వర్తించేలా అమలు చేయాలని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మొలుగూరి సదయ్య అన్నారు. జమ్మికుంటలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మొలుగూరి సదయ్య గృహంలో ప్రెస్‌మీట్ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.... బిఆర్ఎస్ ప్రభుత్వం 2014 లో గృహాలు లేని పేదలకు డబుల్ బెడ్ రూమ్‌లు కట్టించి ఇస్తామని ఎలక్షన్‌లో చెప్పారు. 2018 లో సొంత స్థలం ఉండి గృహాలు లేని వారికి ఐదు లక్షల రూపాయలు గృహ నిర్మాణం కు సహాయం చేద్దామని ఎలక్షన్ మేనిఫెస్టోలో పెట్టడం జరిగింది. 2014, 2018 లో ప్రజలను మభ్యపెట్టి ఇచ్చిన మాట నెరవేర్చలేదు. ఇప్పుడు తెలంగాణ ప్రభుత్వం గృహ లక్ష్మి పథకం ప్రవేశపెడుతుంది. వైట్ రేషన్ కార్డు ప్రమాణికంగా కంపల్సరీ అనేది ప్రభుత్వం ప్రకటించింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పాలన పది సంవత్సరాలు అవుతుంది. కానీ తెలంగాణ ప్రభుత్వంలో ఒక వైట్ రేషన్ కార్డు కూడా ఇవ్వలేదు పది సంవత్సరాలలో ఎందరో నూతన జంటలు వివాహాలు చేసుకున్నారని, వారి కుటుంబాలకు నేటి వరకు కూడా వైట్ రేషన్ కార్డు గతంలో వైట్ రేషన్ కార్డు కోసం అప్లై చేసుకున్న ప్రతి ఒక్కరికి వైట్ రేషన్ కార్డు కోసం అప్లై చేసుకున్న ప్రతి ఒక్కరికి వైట్ రేషన్ కార్డు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గృహ లక్ష్మి పథకం అర్హులందరికి వైట్‌రేషన్ కార్డు ఉన్న, లేకున్నా గృహ లక్ష్మి పథకం ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నామని అన్నారు. గతంలో కాంగ్రెస్ లో కౌశిక్ రెడ్డి ఉండగా జమ్మికుంట కొత్త మార్కెట్ వెనుక సైడ్ డబుల్ బెడ్ రూమ్‌లు సందర్శించడం జరిగింది. అప్పుడు కౌశిక్ రెడ్డి నల్ల అద్దాలు పెట్టుకుని పరిశీలిస్తూ డబుల్ బెడ్ రూమ్ అసంపూర్తి నిర్మాణం ఉన్నదని చెప్పడం జరిగిందన్నారు. ఆరోజు నుండి ఈరోజు వరకు నిర్మాణం అంపూర్తిగా ఉందని, పాడి కౌశిక్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర సమితిలో ప్రవేశించి ఎమ్మెల్సీగా, విప్‌గా పదవి పొందడం జరిగింది. అతను కూడా ఈరోజు వరకు డబుల్ బెడ్ రూమ్ లు ఇప్పించడంలో విఫలమైందని అన్నారు. అంటే దీని ఉద్దేశ్యం తెలంగాణ రాష్ట్ర సమితి బిఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ లేని పేదలకు ఇవ్వడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వం డబుల్ బెడ్ ఇవ్వదు అని తెలుస్తుంది. కర్ణాటకలో లాగా తెలంగాణ లో కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే వెంటనే రైతు రుణమాఫీ, గ్యాస్ సిలిండర్ 500 రూపాయలు, రైతులకు రుణమాఫీ, బస్సులలో మహిళలకు ప్రయాణం ఉచితం ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తుందని తెలిపారు. జమ్మికుంట పురపాలక సంఘం పరిధిలోని 30 వార్డులలో జరుగుతున్న నిర్లక్ష్య పనులను పరిశీలించి వార్డు సందర్శన కార్యక్రమం త్వరలో నిర్వహించబోతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బుర్ర కుమార్ గౌడ్, జిల్లా ఫిషర్ మెన్ ప్రెసిడెంట్ బండి మల్లేష్, పొనగంటి రవీందర్, వంగ రామకృష్ణ, పోతుల శ్రీనివాస్, డాక్టర్ మడిపల్లి అశోక్, ఎండి. సలీం, రంజీత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రియల్ ఎస్టేట్ సంఘ భవనానికి భూమి ఇప్పించండి




**గంగాధర ప్రభాతవార్త:**
గంగాధర మండలంలో రియల్ ఎస్టేట్ సంఘ భవనానికి భూమి ఇప్పించాలని రియల్ ఎస్టేట్ కార్యవర్గ సభ్యులు మర్యాదపూర్వకంగా చొప్పదండి సభ్యులు కలిశారు. రియల్ ఎస్టేట్ సంఘ భవనానికి మధురనగర్ గ్రామ పంచాయితీ పరిధిలో ఐదు గుంటల భూమిని ఇప్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ ఏరు మల్లారెడ్డి, వైస్ ప్రెసిడెంట్లు దోమకొండ మల్లయ్య, వేముల లక్ష్మీనారాయణ, ప్రధాన కార్యదర్శి తూల్ల అజయ్, కార్యదర్శులు అదిపెల్లి శ్రీనివాస్, గొలపెల్లి నాగరాజు, ట్రెజరర్ సదాల భాస్కర్, లీగల్ అడ్వైజర్ నందగిరి బుచ్చిరెడ్డి, ఎడుగురాల మహేష్, సభ్యులు గంట కిషన్, మేడి సుభాష్, సరిపెల్లి గంగాధర్, కొక్కుల రాజేశం, తదితరులు పాల్గొన్నారు.

## ధర్మపురిలో గోరింటాకు వేడుకలు



**ధర్మపురి,ప్రభాతవార్త :**
ఆషాఢమాసం సందర్భంగా ధర్మపురి మహిళా కిట్టి పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం మహిళా సభ్యులందరూ గోరింటాకు వేడుకల్ని ఘనంగా నిర్వహించుకున్నారు.స్థానిక మహిళలు మద్ది శారద గృహంలో సమావేశం ఏర్పాటు చేసుకొని వివిధ రకాల డిజైన్లతో గోరింటాకు పెట్టుకున్నారు.సందర్భంగా మహాలక్ష్మి విగ్రహాన్ని ఏర్పాటు చేసుకొని పూజలు నిర్వహించారు.పలువురు మహిళలు మాట్లాడుతూ గోరింటాకు పెట్టుకోవడంతో రోగ నిరోధక శక్తి పెరుగుతుందని,అలాగే ఆషాఢమాసంలో గోరింటాకు పెట్టుకుంటే శుభం జరుగుతుందని నమ్మకం వ్యక్తం చేశారు.

## అసాంఘిక, చట్టవ్యతిరేక పనులు చేస్తున్న వ్యక్తులే లక్ష్యంగా ఆపరేషన్ చబుత్రా

**- గోదావరిఖని వన్‌టౌన్ సిఐ ప్రమోద్ రావు**



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.**
అనవసరంగా అర్ధరాత్రి రోడ్లపై జులాయిగా తిరుగుతూ, అసాంఘిక, చట్టవ్యతిరేక పనులు చేస్తున్న వ్యక్తులే లక్ష్యంగా ఆపరేషన్ చబుత్రా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు గోదావరిఖని వన్‌టౌన్ సిఐ ప్రమోద్ రావు తెలిపారు. పోలీస్ అధికారులు, సిబ్బందితో కలిసి బైక్‌పై శనివారం రాత్రి పెట్రోలింగ్ నిర్వహిస్తూ రాత్రి వేళల్లో ప్రధాన కూడళ్ళు, వీధులు, రోడ్లపై గుంపులు, గుంపులుగా జులాయిగా తిరుగుతూ ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తూ, మద్యం సేవించి రోడ్లపై ద్విచక్ర వాహనాలతో తిరుగుతున్న యువకులను, అనుమానాస్పదంగాతిరుగుతున్న వారిని 68 మంది యువకులను అదుపులోకి తీసుకున్నారు. వారిపై పెట్టి కేసు నమోదు చేసి, కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అకారణంగా ఎలాంటి పని లేకుండా అవసరమైతే తప్ప అర్ధరాత్రి దాటిన తరువాత ఎవరూ కూడా వీధుల్లో తిరగరాదని తెలిపారు. రాత్రి 10గంటల తరువాత ఎవరైనా యువకులు రోడ్లపై విన్యాసాలు చేస్తూ, గుంపులుగా కనబడితే వారిని అరెస్ట్ చేసి వాహనాలను సీజ్ చేస్తామని అన్నారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లల పట్ల జాగ్రత్తగా ఉండి, రాత్రి వేళల్లో ఆ కారణంగా బయటకు వెళ్లకుండా చూడాలని తెలిపారు. కార్యక్రమంలో గోదావరిఖని వన్‌టౌన్ మరో సిఐ ప్రసాద్ రావు, గోదావరిఖని టూటౌన్ సిఐ వేణుగోపాల్, వన్‌టౌన్, టూటౌన్ ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## ఆర్యవైశ్య సంఘం మండల కమిటి ఏకగ్రీవం



**ఓదెల, ప్రభాత వార్త:**
ఓదెల మండలం లో పొత్కపల్లి గ్రామంలో ఆర్యవైశ్య సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నూతన మండలం కమిటి ఎన్నికలు నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా వైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు కోలేటి రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లెంకి లింగమూర్తి, కాల్వ శ్రీరాంపూర్ మండల అధ్యక్షులు రాఘువులు తదితరులు పాల్గొని నూతన మండల కమిటిని నియమించారు. మండల గౌరవ అధ్యక్షులు ఇరుకుల సత్యనారాయణ, మండల అధ్యక్షులుగా చిటికేసి సతీష్, ప్రధాన కార్యదర్శిగా పుల్లూరి శ్రీనివాస్, కడెం సురేష్, ఉపాధ్యక్షులు ఇరుకుల్ల శివ శంకర్, గందె్రి వెంకటేశ్వర్లు, ఇరుకుల్ల శ్రీనివాస్, ట్రెజరీలు ఉప్పుల వెంకటేశ్వర్లు, ఇల్లందుల శ్రీధర్ లను ఎన్నుకోగా అదే విధంగా మండల యువజన సంఘానికి 2వ సారి ఆర్యవైశ్య యూత్ మండల అధ్యక్షులుగా ఎన్నిక ఆయన పుల్లూరి పృథ్వీరాజ్, మండల ప్రధాన కార్యదర్శిగా సముద్రాల నవీన్ ని నియమించారు. వారికి ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరు పేరునా ధన్యవాదములు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.... సంఘం అభివృద్ధి కొరకు ప్రతి ఒక్కరు పాటు పాడాలని వారన్నారు. నూతనంగా కమిటి సభ్యులను శాలువాలతో సన్మానించారు.

## ఆర్థిక సహాయం అందించిన కెకె

**ముస్తాబాద్, ప్రభాతవార్త.**
మండలంలోని ఆవునూరు గ్రామానికి చెందిన చిన్న వనజ అనారోగ్యంతో మరణించగా, వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజక వర్గ ఇన్‌ఛార్జి కెకె మహేందర్ రెడ్డి వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలుపుతూ, వారికి 5వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని ఆదివారం అందించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు ఎస్.రాంరెడ్డి, చిన్ని లక్ష్మారెడ్డి, బత్తుల నవీన్, దావిరెడ్డి అనిల్, నల్ల రాజ్‌కుమార్ తదితరులున్నారు.

## పొత్కపల్లిలో ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం



**ఓదెల, ప్రభాత వార్త:**
ఓదెల మండలంలోని పొత్కపల్లి గ్రామంలో పాడి కౌశిక్ రెడ్డి దిష్టి బొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా మాజీ అధ్యక్షులు పిట్టల తిరుపతి మాట్లాడుతూ.. హుజు రాబాద్ జీవిఎస్ఆర్ యూట్యూబ్ ఛానల్ కు చెందిన కెమెరామెన్ బండి అజయ్ ని కిడ్నాప్ చేసి నానా చిత్రహింసలు పెట్టి ముదిరాజ్ కులాన్ని తిడుతూ పైశాచికంగా ప్రవర్తించిన పాడి కౌశిక్ రెడ్డి వెంటనే బిఆర్ఎస్ పార్టీ నుండి సస్పెండ్ చేసి, ఎమ్మెల్సీ పదవి నుంచి తొలగించి యావత్ ముదిరాజ్‌లకు క్షమాపణ చెప్పాలని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పొత్కపల్లి ముదిరాజ్ కులస్థుల మాజీ ప్రెసిడెంట్ పిట్టల తిరుపతి, వైస్ ప్రెసిడెంట్ బండారి రాము, సిల్వరి రాజేందర్, అక్కల సుధాకర్, బండారి వినోద్, పొత్కపల్లి ముదిరాజ్ కులస్థులు పాల్గొన్నారు.

## ఉత్సాహం ఉల్లాసంగా ఆషాడ మాసం గోరింటాకు వేడుకలు

### అధిక సంఖ్యలో పాల్గొన్న మహిళలు

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**
ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ జగిత్యాల జిల్లా మహిళా విభాగం ఆధ్వర్యంలో ఆషాడ మాస ఉత్సవాల్లో భాగంగా ఆదివారం మెహాంది వేడుకలు అరవింద నగర్‌లో అంగరంగ వైభవంగా జరిగాయి. పట్టణంలోని మహిళలు అధిక సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొని గోరింటాకు అలంకరించుకొని నృత్యాలు ఆటపాటలతో



అలరించారు. ఈ పోటీల్లో గెలిచిన వారికి ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ మహిళా అధ్యక్షురాలు పాల్తేపు అరుణ బహుమ తులు ప్రధానం చేశారు. ఈనాటి కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు పాల్తేపు అరుణ, అనురాధ, శ్రీదేవి, సుజాత, శ్రావ్య, లక్ష్మి, జమున, వసంత, ఉమా, జానకి, పద్మ, లావణ్య, కరుణ, లత, రజని, శోభ, రాధ, విజయ, మధుమతి, అనిత, పాల్తేపు శంకర్, సామాజిక కార్యకర్త తవుటు రామచంద్రం తదితరులు పాల్గొన్నారు.

# గౌడ కులస్తులను లక్ష పథకంలో చేర్చాలి

### - గౌడ సంఘం అధ్యక్షులు పెరుమండ్ల గంగయ్య గౌడ్

**చొప్పదండి ప్రభాతవార్త:**
తెలంగాణ ప్రభుత్వం బిసి కులాలకు చేతి వృత్తుల మీద ఆదారపడిన కులాల అభివృద్ధి కోసం అందించే లక్ష రూపాయల ఆర్థిక సహాయం పథకంలోనికి గౌడ కులస్తులను చేర్చాలని పట్టణ గౌడ సంఘం అధ్యక్షులు పెరుమండ్ల గంగయ్య గౌడ్, నాయకులు చేపూరి సత్యనారాయణ గౌడ్‌లు ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా వారు మాటాడుతూ కులవృత్తులపై ఆదాంపడిన కులాలలో తెలం గాణ లోనే కాకుండా దేశ వ్యాప్తంగా కూడా ప్రమాదకరమైన కల్లుగీసే గీతా వృత్తిని కుల వృత్తిగా చేసుకుని జివిస్తున్న గౌడ కుటుంబాలను లక్ష రూపాయల పథకంలో వర్తింపచేయకపోవడం చాలా



బాదకరమని వారు ఆవేదన చెందారు. గత ఆరవై ఏళ్లగా ప్రభుత్వాలకు కుల వృత్తి ద్వారా ప్రత్యేక్షంగా పన్నులు చెల్లిస్తూ ప్రభుత్వాన్ని పోషించే ఏకైక సంఘం గౌడ సమాజమేనని అన్నారు. గౌడ కులం పట్ల ప్రభుత్వం పక్షపాతం చూపడం సరికాదని అన్నారు. వెంటనే బిసిలకు అందించే లక్ష రూపాయల పథకంలో గౌడ కులస్తులను చేర్చాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## ఉచిత వైద్య శిబిరానికి అనూహ్య స్పందన




**చొప్పదండి ప్రభాతవార్త:**
పట్టణంలోని హరికిషన్ ఇప్పనపల్లి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో అదివారం కరీంనగర్‌లోని సురభి హస్పిటల్, అరూస్ హస్పిటల్ ఎండి డా. జక్కని తిరుపతి, డా. చందన బాల ఆద్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి అనుహ్య స్పందన లభించింది. వాకర్స్ క్లబ్ సభ్యులు పలువురు పట్టణ వాసులు ఈ ఉచిత వైద్య శిబిరంలో పాల్గోని బిపి, షుగర్, కోలస్ట్రాల్, యూరిక్ యాసిడ్, తదితర పరీక్షలను చేశారు. ఉచితంగా మందులను అందించారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ బిపి, షుగర్ లను అదుపులో ఉంచుకుంటే జీవిత ప్రమాణ కాలం మరింత పెరుగుతుందని అన్నారు. వైద్యులు సూచించే సూచనలు పాటించాలని కోరారు. ఈ సందర్బంగా సుమారు 200 మందికి పైగా వైద్య పరీక్షలు చేశారు.

## కాట్నపల్లిలో ఘనంగా పోచమ్మ బోనాలు



**చొప్పదండి ప్రభాతవార్త:**
మండల పరిధిలోని కాట్నపల్లి గ్రామంలో నేతకాని సామాజిక వర్గం ఆద్వర్యంలో ఊరి పోచమ్మ, వాడ పోచమ్మ బోనాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా పలువురు మహిళలు భక్తి శ్రద్దలతో బోనాలకు సంప్రదాయబద్దంగా బోనాలను నెత్తిపై ఎత్తుకుని శోభయాత్రగా పురవీదుల గుండా పోచమ్మ గుడి వరకు వెళ్లి మొక్కులు చెల్లించుకున్నారు. అందరిని అయురారోగ్యాలతో పోచమ్మతల్లి ఉంచి దీవేనలు అందించాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో బండారి యుగేందర్, బండారి శ్రీనివాస్, బండారి శంకరయ్య, బండారి రాజు, దుర్గం శ్రీనివాస్, బండారి పోషయ్య, బండారి వీరయ్య, బండారి మల్లేశం, దుర్గం కనుకయ్య, పాల్గోన్నారు.

## పాడి కౌశిక్ రెడ్డి బహిరంగ క్షమాపణ చెప్పాలి

### ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు పులి నర్సయ్య

**జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :**
ముదిరాజ్‌ల పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి వెంటనే ముదిరాజ్ జాతికి వెంటనే బహిర్గతంగా క్షమాపణలు చెప్పాలని ముదిరాజ్ మహాసభ జగిత్యాల జిల్లా అధ్యక్షులు పులి నర్సయ్య ముదిరాజ్ డిమాండ్ చేశారు. కౌశిక్‌రెడ్డి వ్యాఖ్యలపై ఆదివారం జగిత్యాల జిల్లా కేంద్రంలో ముదిరాజ్ మహాసభ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పులి నర్సయ్య ముదిరాజ్ మాట్లాడుతూ కౌశిక్‌రెడ్డి ముదిరాజ్‌లకు క్షమాపణ చెప్పాలని, లేకుంటే రాష్ట్రవ్యాప్తంగా ఆయనను ఎక్కడా తిరగనివ్వమని హెచ్చరించారు. కార్యక్రమంలో పలువురు ముదిరాజ్ సంఘ నాయకులు, కులస్తులు ఉన్నారు.

## నిరుపేద కుటుంబానికి చేయూత



**చొప్పదండి ప్రభాతవార్త:**
మండల పరిధిలోని కొలిమికుంట గ్రామంలో ఒక నిరుపేద కుటుంబం అనారోగ్యంతో బాదపడుతుండగా మండల పరిధిలోని రుక్మాపూర్ సీతారామ సేవా సమితి, వెంకటేశ్వర సేవా సమితి ఆద్వర్యంలో వారి కుటుంబానికి చేయూతను అందించారు. ఈ మేరకు వారు 5100 రూపాయల నగదును అందించడంతో పాటు 25 కిలోల బియ్యాన్ని అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ దళిత కుటుంబాన్ని ఆదుకోవాలని పలువురు కోరారు.

## స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్‌పై అవగాహాన



**చొప్పదండి ప్రభాతవార్త:**
మండల కేంద్రంలోని మండల పరిషత్ లో డా.బి.ఆర్. అంబేద్కర్ సమావేశ మందిరంలో స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్ 2023పై ఎంపిపి చిలుక రవీందర్ అద్యక్షతన అవగాహాన కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలో చేయాల్సిన పనులను వివరించారు. తడిచెత్త, పొడిచెత్త సక్రమ నిర్వహణ, మురుగునీటి నిర్వహణ తదితర అంశాలపై అవగాహాన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ స్వరూప, ఎంపిఒ రాజగోపాల్, స్వచ్ఛ భారత్ గ్రామీణ్ ప్రతినిధి వేణు ప్రసాద్, పలు గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, మండల కో ఆప్షన్ సభ్యులు షఫిక్ రహ్మాన్ పాషా, మండల విద్యాదికారి అంబటి వేణుకుమార్, ఎపిఒ రాజు, ఎపిఎం నర్మద, పలువురు ఫీల్డ్ అసిస్టెంట్‌లు, కారోబార్‌లు తదితరులు పాల్గోన్నారు.

## తాటిచెట్టు పై నుండి పడి గీత కార్మికుడు మృతి



**ఎలిగేడు,ప్రభాతవార్త :**
ఎలిగేడు మండలం లోకపేట గ్రామానికి చెందిన వ్యలిచాల రాజమౌళిగౌడ్(55) సంవతసరాలు అనే గీతా కార్మికుడు రోజువారి వృత్తిలో భాగంగా తాటిచెట్టు ఎక్కి కల్లు గీస్తుండగా ప్రమాదవశాత్తు మోకుజారి కింద పడడంతో మరణించాడు. సమాచారం అందుకున్న జూలపల్లి ఎస్సై వెంకటకృష్ణ సంఘటన స్థలాన్ని పరిశీలించి, పోస్టుమార్టంకు తరలించారు. రాజమౌళిగౌడ్ నిరుపేద కుటుంబం కావడంతో బీసీ కార్పొరేషన్ ద్వారా తక్షణ సాహాయం అందించాలని గ్రామస్థులు కోరారు.

## పాడి కౌశిక్ రెడ్డిని పార్టీ నుండి సస్పెండ్ చేయాలి



**ఎలిగేడు,ప్రభాతవార్త :**
హుజురాబాద్ ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి ముదిరాజులపై చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో పెద్దపల్లిలో పాడి కౌశిక్‌రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షుడు పిల్లి చంద్రశేఖర్ మాట్లాడుతూ ముదిరాజ్ కులస్థుల మనోభావాలను దెబ్బతీసే విధంగా వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి ని ముఖ్యమంత్రి కేసీఆర్ పార్టీ నుండి సస్పెండ్ చేయాలని లేనిచో రాష్ట్రవ్యాప్తంగా ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో చేపడుతామన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం జూలపల్లి మండల అధ్యక్షుడు జెట్టి సతీష్, ఎలిగేడు మండలాధ్యక్షుడు రాయనవేని శ్రీనివాస్, పూలరేని ముండయ్య, కుమార్, సుంచి రమేష్, శ్రీనివాస్, నరేష్‌లతో పాటు పెద్ద ఎత్తున ముదిరాజ్, కులస్థులు పాల్గొన్నారు.

## కూనారం వ్యవసాయ కళాశాలకు గీట్ల పేరు పెట్టాలి



**ఎలిగేడు,ప్రభాతవార్త :**
కూనారం వ్యవసాయ కళాశాలకు మాజీ ఎమ్మెల్యే గీట్ల ముకుందరెడ్డి పేరు పెట్టాలని బిఆర్ఎస్ నాయకుల ఆర్యవైశ్య సంఘం మండల ప్రధాన కార్యదర్శి తాటిపల్లి సతీష్‌బాబు అన్నారు. ఆదివారం వారు మాట్లాడుతూ వ్యవసాయ కళాశాల రావడానికి ముఖ్యకారణం గీట్ల ముకుంద రెడ్డి అని ఆయన చేసిన సేవను గుర్తించి ప్రభుత్వం గీట్ల ముకుందరెడ్డి వ్యవసాయ కళాశాలగా పేరు పెట్టాలని ఆయన ముఖ్యమంత్రి చంద్రశేఖరరావుకి ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో నారాయణ, సాయి, లక్ష్మణ్, రాజు తదితరులు పాల్గొన్నారు

## నేడు పాఠశాలల బందుకు ఎబివిపి పిలుపు

**చొప్పదండి ప్రభాతవార్త:**
ఈనెల 26న ఎబివిపి రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలల బంద్‌కు పిలుపునిచ్చిందని ఎబివిపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రోషవేణి వేణు అన్నారు. చొప్పదండి మండలంలోని అన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలను స్వచ్చందంగా మూసివేయాలని పిలుపునిచ్చారు. బందుకు అందరు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి మునిగంటి రాజు, సంయుక్త కార్యదర్శులు జాప కుమార్, పిట్టల శ్రీనివాస్, తదితరులు పాల్గోన్నారు.

# ప్రభుత్వం కుల వృత్తులకు ప్రాధాన్యత

## జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

ప్రభుత్వం కుల వృత్తులకు ప్రాధాన్యతనిస్తుందని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్ పేర్కొన్నారు.జిల్లా కేంద్రంలోని నల్లపోచమ్మ ఆలయంలో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా సిద్దిపేటలో జరిగే మహేంద్ర మేదరి సంఘం రాష్ట్ర కార్యవర్గ సమ్మేళనం,ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి వెళ్తున్న వాహనాలను జెండా ఊపి ప్రారంభించారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఆచరించిన ప్రతి కార్యక్రమాన్ని దేశం అనుసరిస్తుందన్నారు.తెలంగాణ రాష్ట్రంలో రైతుబీమా ఇస్తే కేంద్రంలో పిఎం కిసాన్,మిషన్ భగీరథ కార్యక్రమాన్ని హర్ గర్ జల్ పేర్లతో కేంద్రం అనుసరిస్తుందన్నారు.ప్లాస్టిక్ వాడకం పెరిగిపోవడంతో మేదరులు తయారుచేసే ఉత్పత్తులకు ఆదరణ కరువైందని,కానీ ఇళ్లలో జరిగే శుభకార్యాలకు మాత్రం మేదరులు తయారుచేసిన ఉత్పత్తులను వినియోగించడం సంతోషంగా ఉందన్నారు.గతంలో కొందరు మహిళలు బిసి రుణాలు రావడం లేదని తన దృష్టికి తీసుకవచ్చారని,నేడు ముఖ్యమంత్రి కెసిఆర్ కుల వృత్తుల వారు ఆర్థికంగా నిలదొక్కుకునేందుకే బిసి బంధు ప్రవేశపెట్టిన రూ.1 లక్ష ఆర్థికసాయం త్వరలోనే అందజేయనున్నట్లు తెలిపారు.అడవులు అంతరించి పోతున్న తరుణంలో అడవుల సంరక్షణకు ప్రభుత్వం చేపట్టిన హరితహారం కార్యక్రమంలో భాగంగా మేదరుల కులవృత్తులను ప్రోత్సహించేందుకు వెదురు మొక్కలను నాటడం జరుగుతుందన్నారు.జీవో 59తో మేదరులు చాలా ఇబ్బంది పడ్డారని కెసిఆర్ ఆ జీవోను రద్దు చేయడంతో ప్రైవేట్ స్థలాల్లో పెరిగిన వెదురు చెట్లను సైతం ఉపయోగించుకునే అవకాశం దక్కిందన్నారు.గ్రామాల్లోని ప్రజాప్రతినిధులతో కలిసి ఎస్సారెస్పీ కాలువకు ఇరువైపులా ఖాళీ స్థలాల్లో మొక్కలు నాటి ఉపాధి పొందాలని సూచించారు.ఉపాధి హామీ పథకాన్ని ప్రభుత్వం వ్యవసాయ రంగానికి అనుసంధానం చేసిన నేపథ్యంలో మహేంద్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని వెదురు మొక్కలను పెంచాలని సూచించారు.ఈ





కార్యక్రమంలో కౌన్సిలర్ తోట మల్లికార్జున్,కూతురు రాజేష్,మ్యాదరి సంఘం జిల్లా అధ్యక్షుడు ఇందూరి గంగాధర్,ప్రధాన కార్యదర్శి శేర్ల రాజేశం,పట్టణ అధ్యక్షుడు చింతల గంగాధర్,నాయకులు వెల్మారి రాజమురళీ,వేముల సునీల్,పిల్లికిషన్,కనికరం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్ల సంక్షేమానికి కృషి

### జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

ఆటో డ్రైవర్ల సంక్షేమానికి తనవంతు కృషి చేస్తానని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్ అన్నారు.జగిత్యాల జిల్లా కేంద్రంలోని సుమంగళి గార్డెన్స్‌లో డీజిల్ ఆటో సంక్షేమ సంఘం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్ మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం ఆటో డ్రైవర్ల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని టాక్స్‌ను రద్దు చేసిందని తెలిపారు.ఆటో డ్రైవర్లు తప్పనిసరిగా రోడ్డు నిబంధనలు పాటించాలని,లైసెన్స్ ,ఫిట్‌నెస్,ఇన్సూరెన్స్ తదితర అన్ని పత్రాలు కలిగి ఉండాలన్నారు.ఆటో డ్రైవర్ల కోసం ప్రత్యేకంగా లైసెన్స్ మేళా నిర్వహిస్తామని పేర్కొన్నారు.ఆటో డ్రైవర్ల సంక్షేమానికి తనవంతు కృషి చేస్తానన్నారు.తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా జగిత్యాలలో డబుల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణం చేపట్టడం జరిగిందని,ఎమ్మెల్సీ కవిత సహకారంతో రూ.300 కోట్లతో డబుల్ బెడ్‌రూం ఇండ్ల నిర్మాణాలు పూర్తి చేయడం జరిగిందన్నారు.త్వరలోనే జగిత్యాల పట్టణంలోని ప్రతివార్డుకు 30 నుంచి 40 ఇండ్ల చొప్పున అర్హులైన వారికి అందజేయడం జరుగుతుందని తెలిపారు.గృహ లక్ష్మీపథకం కింద నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో రేషన్‌కార్డు ఉన్న అర్హులైన సుమారు 30 నుంచి 40 మంది నిరుపేదలకు త్వరలోనే అందజేయడం జరుగుతుందని అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో ప్రభుత్వ పాఠశాలలు,ప్రభుత్వ ఆసుపత్రులు ఎంతగానో అభివృద్ధి చెందాయని ఆటో డ్రైవర్లు వాటిని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇంచార్జీ చైర్మన్ గోలి శ్రీనివాస్,టిఆర్‌నగర్ కౌన్సిలర్ చాంద్‌పాషా,డీజిల్ ఆటో సంక్షేమ సంఘం అధ్యక్షుడు శెట్టి శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శి ఆరుముళ్ల శ్రీనివాస్,కమిటీ సభ్యుడు గాదె శ్రీనివాస్,ఆర్టీవో సభ్యుడు సుధాకర్‌రావు,నాయకులు దావ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో కూడా డబుల్ ఇంజన్ సర్కార్ ఏర్పడితే మరింత అభివృద్ధి జరుగుతుంది

గుండాల, ప్రభాతవార్త :



కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఏర్పడి 9 సంవత్సరాలు అయిన సందర్భంగా మహాజన్ సంపర్క్ అభియాన్‌లో భాగంగా గడపగడపకు బిజెపి కార్యక్రమంలో మండలంలోని మరిప డిగ గ్రామంలో మండల పార్టీ అధ్యక్షులు మరాఠీ బీరప్ప ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఆలేరు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పడాల శ్రీనివాస్ మాట్లాడుతూ .. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను ప్రజలకు వివరిస్తూ రాష్ట్రంలో కూడా డబుల్ ఇంజన్ సర్కార్ ఏర్పడితే మరింత అభివృద్ధి జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు మదన్‌మోహన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి గంగాపురం రమేష్, కార్యదర్శి నర్సింహా, శక్తి కేంద్ర ఇంచార్జ్ బుక్క చంద్రశేఖర్, మహిళా మోర్చా అధ్యక్షురాలు మల్లేపాక పద్మ, మండల పార్టీ నాయకులు సింగారం ప్రభాస్‌రాజ్, నర్రముల బాలకృష్ణ, కృష్ణ, బూత్ అధ్యక్షులు బోయిని శ్రీను, సామల ఉప్పలయ్య, గ్రామ పార్టీ నాయకులు జగన్, తాటి వెంకన్న, నరేష్, కుమార్, శోభన్, అనిల్, ఉదయ్, వినయ్, మల్లేష్, పార్టీ కార్యకర్తలు, గ్రామప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేసిన ముదిరాజ్ సంఘాలు

తుర్కపల్లి, ప్రభాతవార్త :



ముదిరాజ్ బిడ్డ రిపోర్టర్ అజయ్‌ను అసభ్య పదజాలంతో దూషిస్తూ, దాడి చేసిన ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి దిష్టి బొమ్మను తుర్కపల్లి మండల కేంద్రంలో ముదిరాజ్ సంఘాల ఆధ్వర్యంలో ఆదివారం దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ముదిరాజ్ నాయకులు మాట్లాడుతూ .. ముదిరాజ్ జాతిని దూషించిన పాడి కౌశిక్‌రెడ్డి వెంటనే క్షమాపణ చెప్పాలని, లేదంటే రాష్ట్రంలోని ముదిరాజ్ బిడ్డలందరూ కలిసి నిరసనలు, ధర్నాలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ముదిరాజ నాయకులు ధ్యానబోయిన సత్యనారాయణ,, కరుణాకర్, ఎడమల్ల అంజనేయులు, బోయిని పెద్దరాజు, బోయిని రవీందర్, బోయిని క్రాంతి, సంతోష్, కిరణ్, శశి, భాస్కర్ నితిన్, భారత్, కార్తీక్, ఎర్ర నవీన్, ముదిరాజ్ యువత పాల్గొన్నారు.

## గగన్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌ను ప్రారంభం



చండూరు,25జూన్, ప్రభాతవార్త:

చండూరులో గగన్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌ను ఆదివారం స్థానిక ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి ప్రారంభించారు. ప్రజలకు మెరుగైన వైద్యసేవలను అందించాలని ఈ సందర్భంగా ఆసుపత్రి యాజమాన్యానికి ఎమ్మెల్యే సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తోకల చంద్రకళ వెంకన్న, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు భూతరాజు దశరథ, కౌన్సిలర్లు అన్నపరినత శేఖర్,కోడి వెంకన్న, కొండ్రెడ్డి యాదయ్య, గుంటి వెంకటేశం, బిజెపి నాయకులు దోటి వెంకటేష్ యాదవ్, ఐతరాజు మల్లేష్, బిఆర్ఎస్ నాయకులు, పున్న సైదులు, ఆర్ఎంపి డాక్టర్లు పాల్గొన్నారు.

## వల్లాల పాల సంఘం చైర్మెన్‌గా ఎర్ర శంభులింగారెడ్డి

శాలిగౌరారం 25 ప్రభాతవార్త



వల్లాల పాల ఉత్పత్తిదారుల పరస్పర సహాయక సహకార సంఘం(మదర్ డైరీ) చైర్మెన్‌గా గ్రామానికి చెందిన ఎర్ర శంభులింగారెడ్డి ఏకగ్రీవంగా ఆదివారం ఎన్నికయ్యారు. వల్లాల గ్రామంలోని పాల ఉత్పత్తిదారుల సంఘం భవనంలో ఎన్నికలు నిర్వహించారు. డైరెక్టర్లుగా దొంగరి నాగరాజు(కాంగ్రెస్), జాల భిక్షం(కాంగ్రెస్), కంచర్ల సైదులు(బిఆర్ఎస్) సభ్యులుగా ఎన్నికయ్యారు. ఈ ఎన్నికలకు రాపోలు సుదర్శన్ హాజరై ఎన్నిక ధ్రువపత్రాన్ని ఎర్ర శంభులింగారెడ్డికి అందజేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో పెరుమాండ్ల నరేష్, జంగిలి మారయ్య, జోలం మహేష్, శంభురెడ్డి, ఎల్లంల ప్రమీల రమేష్, జాల సైదులు లక్ష్మి, ఆవుల పవిత్ర గంగయ్య, శ్రీకాంత్, జాల ఉపేందర్, రవి, రమేష్, కారింగుల సైదులు, చలమంద, రమేష్, నర్సింహా, మైల శేఖర్, శంకర్, అంబేద్కర్, దామోదర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం



ఆత్మకూరు(ఎం), ప్రభాతవార్త :

కూరెళ్ళ గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన బండారి గోపి అనారోగ్యంతో మృతిచెందడంతో వారి కుటుంబాన్ని గ్రామసర్పంచ్ భాషబోయిన ఉప్పలయ్య యాదవ్ పరామర్శించారు. అదేవిధంగా బండారి గోపి కుటుంబానికి భాషబోయిన ఉప్పలయ్య రూ.5వేలు, కొమ్ము నరేష్ రూ.2వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఉప్పల నర్సింహా, మోతె యాదిరెడ్డి, కూరెళ్ల రమేష్, సుధాగాని మల్లేష్, కూరెళ్ల మణికుమార్, అచ్చంతల భిక్షం, భాషబోయిన యధమల్లు, బోయిని సత్తమ్మ, దొంతరబోయిన పెద్దలు దండు వెంకటేష్, కూరెళ్ళ నర్సింహా, చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీని బొందపెట్టడమే కాంగ్రెస్ లక్ష్యం

### -కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ధరణి పోర్టల్ రద్దుచేస్తాం

### -గంగిపల్లిలో 200మంది కాంగ్రెస్‌లో చేరిక

### -జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కవ్వంపల్లి





*మానకొండూర్, ప్రభాతవార్త :*

రాష్ట్ర ప్రభుత్వం పదేళ్ళుగా ప్రజలను మోసంచేస్తూ పాలక కొనసాగిస్తున్న బిఆర్ఎస్ పార్టీని బొందపెట్టడమే కాంగ్రెస్ లక్ష్యమని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని గంగిపల్లి గ్రామంలో సొసైటీ డైరెక్టర్ వాల అంజిత్‌రావుతో పాటు బిఆర్ఎస్, బీజేపీ పార్టీల కార్యకర్తలు, నాయకులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ సమక్షంలో చేరారు. ముందుగా గ్రామానికి విచ్చేసిన ముఖ్య అతిథులకు జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సంపత్‌గౌడ్, రవీంద్రచారి ఆధ్వర్యంలో డప్పు చప్పుళ్లతో కోలాటాలతో ఘనస్వాగతం పలికారు. అయ్యప్ప ఫంక్షన్‌హాల్లో ఏర్పాటు చేసిన సమావేశంలో పలు పార్టీలో నుండి కాంగ్రెస్ పార్టీలో విచ్చేసిన వాల అంజిత్‌రావుతో పాటు పలువురికి డాక్టర్ కవ్వంపల్లి పార్టీ కండువ కప్పి స్వాగతించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ నీళ్ళు, నిధులు నియామకం పేరుతో ప్రజలకు మాయమాటలు చెప్పి పబ్బం గడుపుతునన్నాడని ఆరోపించారు. తెలంగాణ వచ్చి పదేళ్లు గడుస్తున్న యువతకు ప్రభుత్వ ఉద్యోగం కల్పించిన దాఖాలాలు లేవని మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రాజెక్టుల పేరుతో దోపిడి చేస్తున్నారని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం కేసీఆర్ కుటుంబం, బిఆర్ఎస్ నేతలు ఎంతో అభివృద్ధి చెందారన్నారు. ప్రైవేట్ ఆసుపత్రులకు, పాఠశాలలకు రాష్ట్ర ప్రభుత్వమే ప్రోత్సహిస్తుందన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో, ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన సౌకర్యాలు లేక నాణ్యమైన విద్య, వైద్యం అందక పేద ప్రజలు రోడ్డున పడుతున్నారని తెలిపారు. మానకొండూర్ నియోజకవర్గంలో రోడ్లు మరమ్మత్తులు నోచుకోక ప్రజలు ఇబ్బంది పడుతున్న ఎమ్మెల్యే పట్టించుకోవడంలేదని ఆరోపించారు. మానకొండూర్ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ఆట పాట అమ్మాయిలతో జల్సాలు చేయడమే తప్ప అభివృద్ధి చేయడం చేతకాదన్నారు. ఎమ్మెల్యే రసమయి బాలకిషన్‌కు నియేజకవర్గ ప్రజలు రెండుసార్లు ఓట్లేసి గెలిపిస్తే ప్రజల సమస్యలను పట్టించుకోని చేతకాని దద్దమ్మ అని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపల్లెల్లో బెల్టు. వైన్స్ షాపులకు ప్రోత్సహిస్తుందన్నారు. 3మాసాలలో ఎన్నికలు రాబోతున్నాయని కేసీఆర్ ప్రభుత్వాన్ని, ఎమ్మెల్యే రసమయి బాలకిషన్‌ను ఓడించి ఇంటికి పంపించాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో పేదప్రజల అభివృద్ధి కోసం అసైన్డ్ భూములను పంపిణీ చేశామన్నారు. 60ఏళ్ల కాంగ్రెస్ పాలనలో దేశం ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ధరణి పోర్టల్ రద్దు చేస్తామని నిరుద్యోగులకు లక్షలాది ఉద్యోగాలు కల్పిస్తామని ఇచ్చిన ప్రతిహామీని నెరవేర్చుకుంటామని తెలిపారు. కాంగ్రెస్‌పార్టీ గెలిస్తేనే ముఖ్యమంత్రి కేసీఆర్, బిఆర్ఎస్ నేతల అహంకారం తగ్గుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకుడు డాక్టర్ అనురాధ, మండల అధ్యక్షుడు నందగిరి రవీంద్రాచారి, ఎంపీటీసీ చలిగంటి సంపత్, గట్టు రజితశ్రీధర్, రామిడి తిరుమల్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, గసికంటి సంపత్, మర్రి ఓదెలు, ముక్కెర సతీష్, మహిళ మండల అధ్యక్షురాలు దేవేంద్ర, మండల నాయకులు ఎడ్ల శ్రీధర్, అపరాజు శ్రీనివాస్, చారి, కొండ్ర సురేష్, తాళ్లపల్లి సంపత్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి దిష్టి బొమ్మ దహనం...

*తిమ్మాపూర్:*

బిఆర్ఎస్ ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన జర్నలిస్టును నిర్భందించి, ముదిరాజ్ కులాన్ని తీవ్ర అసభ్య పదజాలంతో ధూషించడాన్ని వ్యతిరేకిస్తూ ముదిరాజ్ సంఘం నాయకుల ఆద్వర్యంలో మండలంలోని పోరండ్ల గ్రామంలో పాడి కౌశిక్ రెడ్డి దిష్టి బొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి ముదిరాజ్‌కులస్తులకు వెంటనే క్షేమాపన చెప్పాలని డిమాండ్ చేశారు.

## దంత సమస్యల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### ప్రముఖ దంత వైద్యురాలు సృజన సూచన

*జగిత్యాల,ప్రభాతవార్త :*



దంత సమస్యల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అప్పుడే రోగాలు దరిచేరవని జగిత్యాలకు చెందిన ప్రముఖ దంత వైద్యురాలు సిహెచ్ సృజన సూచించారు. ఆదివారం జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం మల్లన్నపేట గ్రామంలో జగిత్యాలకు చెందిన డా. సృజన దంత వైద్యశాల ఆధ్వర్యంలో ఉచిత దంత వైద్య శిబిరం నిర్వహించారు. పేషంట్‌లను చూసి వారికి మందులనూ డాక్టర్ సృజన ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డా. సృజన మాట్లాడుతూ దంత సమస్యలను నిర్లక్ష్యం చేయరాదని, ప్రతి ఆరు నెలలకోసారి దంత వైద్యులను సంప్రదించి పరీక్షించుకోవాలని సూచించారు. గతంలో ఇంట్లో శుచి, రుచికరమైన మంచి పోషకాలతో కూడిన ఆహారాన్ని వండేవారని దాంతో ఆరోగ్యకరమైన భోజనం తానేవారమని ఆమె గుర్తు చేశారు. ప్రస్తుత యాంత్రిక జీవన విధానం వల్లఇంట్లో కాకుండా ఎక్కువ శాతం బయటి మసాలాలతో కూడిన ఆహారం తింటున్నారని, దానివల్ల నోటి, దంత సమస్యలు తలెత్తే ప్రమాదముందని, చిరు తిగుళ్లకు దూరంగా ఉండాలని డా. సృజన ప్రజలకు సూచించారు. నోటి ఆర్యోగమే మహాభాగ్యమని, దంత సమస్యలను ఆలస్యం చేయకుండా దంత వైద్యులను సంప్రదిస్తే అనేక రకాలైన వ్యాధులను నివారించవచ్చని తెలిపారు. తమ వద్దకు వస్తే అతి తక్కువ ఖర్చుతో వైద్యం అందిస్తామని తెలిపారు.

## అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన సుడా చైర్మన్ జివిఆర్

*మానకొండూర్, ప్రభాతవార్త :*

మండల కేంద్రంలో ఆదివారం రాజీవ్‌నగర్ కాలనీలో మాలసంఘం ప్రహారిగోడ నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సుడా చైర్మన్ జివి. రామకృష్ణారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ నిధులద్వారా 5లక్షల రూపాయలతో ప్రహారీగోడ నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ తాళ్లపల్లి శేఖర్‌గౌడ్, ఎంపీపీ ముద్దసాని సులోచనశ్రీనివాస్‌రెడ్డి, ఎంపీటీసీలు ఉండింటి సులోచనశ్యామన్, పిట్టల కవితమధు, వార్డు సభ్యులు దుబ్బసి అవినాష్, మాలసంఘం అధ్యక్షుడు ఉండింటి అశోక్, ప్రధాన కార్యదర్శి ఉండింటి ఆంజనేయులు, సంఘం సభ్యులు ఇస్కుల్ల ఆంజనేయులు, వేల్పుల రవి పాల్గొన్నారు.



## దైవ దర్శనానికి వెళ్లి వస్తుండగా ప్రమాదం..

### ఆగిఉన్న ట్రాక్టర్‌ను ఢీ కొన్న తుపాన్ వాహనం..

*తిమ్మాపూర్:ప్రభాతవార్త :*





కాలేశ్వరం దైవ దర్శనానికి వెళ్లి తిరిగి హైదరాబాద్ వెళుతున్న 15 మంది ఉన్న తుపాన్ వాహనం డ్రైవర్ అతివేగంగా, అజాగ్రత్త గా నడుపుతూ తిమ్మాపూర్ మండలం కొత్తపల్లి గ్రామ శివారులో ఆగి ఉన్న ట్రాక్టర్‌ను ఢీకొట్టింది .ఎల్ యం డి ఎస్సై ప్రమోద్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం ఈ ఘటనలో డ్రైవర్ కంచర్ల రవితో సహ తుఫాన్‌లో ప్రయానిస్తున్న సోమయ్య లక్ష్మి, భాగ్యమ్మ, సత్యనారాయణ ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. వెంటనే వీరిని అంబులెన్స్‌లో చికిత్స కొసం కరీంనగర్ హాస్పిటల్‌కి తరలించి ట్రాపిక్ అంతరాయం లేకుండా చేశారు. ప్రమాద సంఘటనపై ఎల్ యం డి ఎస్సై దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## ఎంపివిడో మల్లారెడ్డి మృతి తీరని లోటు

*జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :*

జగిత్యాల జిల్లా బీర్‌పూర్ ఎంపిడివో కరివేదా మల్లారెడ్డి మృతి పంచాయతీ రాజ్ శాఖకు తీరనిలోటని జగిత్యాల జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ దావ వసంతసురేష్ అన్నారు. సీనియర్ జర్నలిస్టు భీర్‌పూర్ ఎంపిడివో కరివేద మల్లారెడ్డి వడదెబ్బ తగిలి కరీంనగర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ రెండు రోజుల క్రితం మరణించారు. మల్లారెడ్డి చిన్న కుమారుడు విదేశాల్లో ఉన్నందున మల్లారెడ్డి అంత్యక్రియలు ఆదివారం నిర్వహించారు. సీపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి, జగిత్యాల జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ దావ వసంత, జగిత్యాల అదనపు కలెక్టర్ మంద మకరంద్, తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు బోయిని అశోక్, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు, హుస్నాబాద్ మాజీ వైస్ ఎంపిపి గడిపె మల్లేష్, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు అయిలేని సంజీవరెడ్డిలు మల్లారెడ్డి భౌతికయాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంత, అదనపు కలెక్టర్ మకరంద్, మాజీ ఎమ్మెల్యే వెంకట్‌రెడ్డిలు కుటుంబ సభ్యులను ఓదార్చి సానుభూతి తెలిపారు. ఎంపిడివో మల్లారెడ్డి జ్యాపకాలను సిపిఐ నేత చాడ వెంకట్‌రెడ్డి గుర్తు చేసుకుంటూ ఆయన మృతి హుస్నాబాద్ ప్రాంతానికి తీరనిలోటని అన్నారు. మల్లారెడ్డి మృతి పాత్రికేయ రంగానికి



తీరనిలోటుజగిత్యాల ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు ఎన్నం కిషన్‌రెడ్డి

ఎంపిడివో కరివేద మల్లారెడ్డి మృతి పంచాయతీ రాజ్‌శాఖలోనే కాకుండా పాత్రికేయ రంగంలోనూ సేవలందించారని ఆయన మృతి పాత్రికేయ రంగానికి తీరనిలోటని జగిత్యాల ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు ఎన్నం కిషన్‌రెడ్డి అన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా హుస్నాబాద్ ప్రాంతానికి చెందిన మల్లారెడ్డి 1985 నుండి కొన్ని సంవత్సరాల పాటు ఉదయం, ఆంధ్రప్రభ దినపత్రికల్లో పాత్రికేయుడిగా పనిచేసిన మల్లారెడ్డి ఆదర్శంగా నిలిచాడని కొనియాడారు. బీర్‌పూర్ ఎంపిడివోగా పనిచేస్తున్న మల్లారెడ్డి ఆ పదవికే వన్నె తెచ్చారని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. మల్లారెడ్డి మృతిపట్ల కిషన్‌రెడ్డితో పాటు పాత్రికేయులు గుండేటి రాజు, తిరునగరి శ్రీనివాస్‌లు సంతాపం ప్రకటించి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.

# బిఆర్ఎస్ ప్రభుత్వంలోనే గ్రామాలు అభివృద్ధి

## పోచమ్మ బోనాల ఉత్సవాలలో పాల్గొన్నా మంత్రి కొప్పుల

**పెగడపల్లి, ప్రభాతవార్త :** బిఆర్ఎస్ ప్రభుత్వంలోనే గ్రామాలలో అభివృద్ధి పథకాలు అందిస్తున్నాయని రాష్ట్ర ఎస్సీ సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. మండలంలోని లింగాపూర్ గ్రామంలో జరుగుతున్న పోచమ్మ బోనాల ఉత్సవాలలో పాల్గొన్నారు. అనంతరం గ్రామంలో వెల్మ, మున్నూరు కాపు సంఘం భవన నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి ఈశ్వర్ మాట్లాడుతూ తెలంగాణలో బోనాల ఉత్సవాలను ప్రభుత్వం ఘనంగా నిర్వహిస్తుందన్నారు. పోచమ్మ తల్లి దీవెనలతో రాష్ట్రంలోని పల్లెలు అభివృద్ధి పథంలో నడుస్తున్నాయన్నారు. రాబోయే రోజులలో కూడ గ్రామస్తులు అంతా కలిసికట్టుగా ఉండి కేసీఆర్ ప్రభుత్వానికి అండగా ఉండాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ కాసుగంటి రాజేంధర్ రావు, ఎంపీపీ గోలి శోభ సురేంధర్ రెడ్డి, పెగడపల్లి, నందగిరి, నంచర్ల సింగల్‌విండొ చైర్మన్లు వోరుగంటి రమణరావు, కర్ర భాస్కర్ రెడ్డి, మంత్రి వేణుగోపాల్, మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ రాజు అంజనేయులు, సర్పంచ్‌లు బొడ్డు తార శంకర్, కోరుకంటి రాజేశ్వర్ రావు,



ఉప్పులంచ లక్ష్మన్, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు లోక మల్లారెడ్డి, ప్రధాన కార్యదర్శి బండి వెంకన్న, నాయకులు ఇరుగురాల ఆనందం, పూల్లురి సత్యనారయణ, మడిగల తిరుపతి, షేక్ షఖీల్, సోల్లేటి సంతోష్, కాశెట్టి సత్తయ్య, కాశెట్టి విరేశం, రాజశేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఖరీఫ్‌లో పత్తి విత్తనాల కొరత

- ఇబ్బందులు పడుతున్న రైతులు - రూ.800ల ప్యాకేట్, రూ.1600లకు విక్రయం
- రైతులను దోచుకుంటున్న వ్యాపారులు - విక్రయదుకాణాల పై కొరవడిన పర్యవేక్షణ
- ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న వ్యాపారులు

**కోనరావుపేట,ప్రభాతవార్త:** ఖరీఫ్ సీజన్‌లో పత్తి విత్తనాల కొరత రైతులను వెంటాడుతోంది. సీజన్ ప్రారంభం కావడంతో రైతులు భూములను చదును చేసుకోని, దుక్కులు దున్ని సిద్ధం చేసుకున్నారు. తొలకరి జల్లు పలకరించే సమయానికే పత్తి విత్తనాలు విత్తేందుకు రైతులు సర్వం సన్నదమయ్యారు. మృగశిర కార్తె ప్రారంభంలోనే కొంత మంది రైతులు పత్తి విత్తనాలు నాటారు. కానీ పత్తి విత్తనాలు కొనుగోలు చేసేందుకు వ్యాపారుల వద్దకు వెళ్లడంతో పత్తి విత్తనాల కొరత తీవ్రంగా ఉందనీ,విత్తనాలు లేవని చెప్పడంతో గత్యంతరం లేకపోవడంతో అధిక ధరలకు పత్తివిత్తనాలు కొనుగోలు చేసినట్లు రైతులు ఆరోపిస్తున్నారు. బిల్లు మాత్రం ప్యాకేట్ ధర వేసి, రైతుల నుంచి మాత్రం ధర కంటే డబుల్ వసూల్ చేస్తున్నారని రైతులు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే గత సీజన్‌లో పత్తి పంట దిగుబడులు రాక, ఆశించినంతగా మద్ధతు ధరల లభించకనష్టపోయిన రైతులకు, ఈ యేడాది పత్తి విత్తనాలు కొనడం భారంగా మారింది. కొంత మంది రైతులు పత్తిని విక్రయించకుండా ఇండ్లలోనే నిల్వ చేశారు. కోనరావుపేట మండలంలో వరి పంట తర్వాత ప్రధాన పంట పత్తి పంటను సాగు చేసుకుంటూ రైతులు జీవనం సాగిస్తున్నారు. మెట్టప్రాంతం కావడంతో అధికంగా పత్తి పంటను సాగు చేస్తున్న రైతుల అసరాను క్యాష్ చేసుకునేందుకు వ్యాపారులు చూస్తున్నారు. విత్తనాలు, ఎరువులు విక్రయించే దుకాణాల పై ఎప్పటికప్పుడు పర్యవేక్షించాల్సిన అధికారులు అటువైపు కన్నెత్తిచూడడం లేదు. దీనిని అసరా చేసుకున్న వ్యాపారులు ఇష్టారాజ్యంగా విక్రయాలు చేపడుతున్నారు. ప్రతి సీజన్‌లో వ్యాపార దుకాణాలను తనిఖీలు చేయాల్సిన అధికారులు పట్టించుకోవడం లేదని రైతులు ఆరోపిస్తున్నారు. ఇదే అదునుగా పత్తి విత్తనాల కొరత ఏర్పడడంతో మార్కెట్‌లోకి నకిలీ పత్తి విత్తనాలు వచ్చే ప్రమాదం ఉందని రైతులు భయాందోళనకు గురిఅవుతున్నారు. మొదటి సారి నాటిన పత్తి విత్తనాలు మొలకెత్తకపోడంతో, రెండోసారి విత్తనాలు నాటేందుకు సిద్ధంగా ఉన్నారు. కానీ విత్తనాల కొరత ఏర్పడడంతో ఇప్పటికే నష్టపోయిన రైతులకు, అధిక ధరలకు కొనుగోలు చేయాలంటే అప్పుల పాలయ్యే పరిస్థితి నెలకొంది. ఇప్పటికైనా రైతుల నుంచి అధిక ధరలకు పత్తి విత్తనాలు విక్రయించే వారి పై అధికారులు చర్యలు తీసుకోవాలని మండల రైతుల కోరుతున్నారు.



# వయోధికులకు ప్రభుత్వం ఆసరా

## - సీనియర్ సిటిజన్స్ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** సీనియర్ సిటిజన్స్(వయో వృద్ధుల) సంక్షేమం,రక్షణ కోసం ప్రభుత్వం ఆసరాగా ఉందని,వయోధికుల సంరక్షణ చట్టాన్ని పకడ్బంధీగా అమలు చేస్తుందని తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి,జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్ కోరారు.ఆదివారం జగిత్యాల పట్టణంలోని ఆ సంఘ కార్యాలయంలో ప్రపంచ వయోధికుల వేధింపుల నివారణ వారోత్సవాల సందర్భంగా వయోధికుల రక్షణ,పోషణ సంక్షేమ చట్టం అనే అంశంపై వివిధ సంఘాల ప్రతినిధులకు అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా హరి అశోక్‌కుమార్ మాట్లాడుతూ చట్టంలోని సెక్షన్-21 ప్రకారం వయోధికుల ప్రాణాలకు,ఆస్తులకు పోలీసు శాఖ సంపూర్ణ రక్షణ కల్పించాలని,అందులో భాగంగా ప్రతి పోలీస్ స్టేషన్‌లో సీనియర్ సిటిజన్స్ ప్రతినిధులు,స్టేషన్ అధికారితో కూడిన వాలంటరీ కమిటీ ఏర్పాటు చేయాలన్నారు.చివరి మజిలీలో అవస్థలు,అనారోగ్యంతో ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.నిరాదరణకు గురైన వయోధికులైన తల్లిదండ్రులు సంబంధించిన రెవెన్యూ డివిజన్ అధికారికి ఫిర్యాదు చేస్తే వారి సమస్య పరిష్కారం అవుతుందన్నారు.ఆర్డీవో తీర్పును పాటించక పోతే 3 నుంచి 6 నెలల జైలు శిక్ష విధించే వీలుందన్నారు.రాష్ట్రంలో వృద్ధులకు దేశంలో ఎక్కడాలేని విధంగా ఆసరా పెన్షన్లు ఇస్తుండగా,ఆ వృద్ధులు సీఎం కెసిఆర్‌ను పెద్ద కొడుకు అంటూ కొనియాడుతున్నారని పేర్కొన్నారు.మంత్రి కొప్పుల ఈశ్వర్ చొరవతో ప్రభుత్వం తరపున వృద్ధాశ్రమం నిర్మిస్తున్నారని,వయోధికుల వైద్య సేవలు కోసం సంచార వైద్యశాఖ ఏర్పాటు చేశారని,డే కేర్ సెంటర్ ఏర్పాటుకు రాష్ట్ర సంక్షేమ శాఖ డైరెక్టర్‌కు మంత్రి ఆదేశాలు జారీ చేశారని,త్వరలో ఏర్పాటు అయ్యే అవకాశం ఉందన్నారు.రాష్ట్రంలో తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు పి.నర్సింహారావు



ఆధ్వర్యంలో 33 జిల్లాలో వయోధికులకు తమ అసోసియేషన్ అండగా ఉంటుందన్నారు.జిల్లాలో రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్, ఎమ్మెల్సీ ఎల్.రమణ,ఎమ్మెల్యేలు సంజయ్‌కుమార్, కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు, సుంకె రవిశంకర్,రమేష్‌బాబు,జిల్లా పరిషత్ చైర్మన్ దావ వసంత,తదితర ప్రజా ప్రతినిధులు తమ అసోసియేషన్‌కు సహకారాన్ని అందిస్తున్నారని కృతజ్ఞతలు తెలిపారు.ఈ సదస్సులో జిల్లా ఉపాధ్యాక్షులు పిసి హన్మంత్‌రెడ్డి,ఎ ండి యాకుబ్,బొల్లం విజయ్,ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం, మహిళా కార్యదర్శి బి.కరుణ,ప్రజా పక్ష సమితి జిల్లా కన్వీనర్ సిరిపురం మహేంధర్,యువజన సంఘాల జెఎసి జిల్లా అధ్యక్షుడు కూసరి అనిల్‌కుమార్,మహిళా జెఎసి జిల్లా అధ్యక్షురాలు కసన్త్రారి శ్రీమంజరి,మాజీ వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ బండారి విజయ్,బిసి జెఎసి లీగల్ సెల్ కన్వీనర్ క్యాస రఘునందన్‌రెడ్డి,రిటైర్డ్ ఫారెస్ట్ అధికారులు వి.పురుషోత్తంరావు, పి.అశోక్‌రావు, మండలాల, గ్రామాల సీనియర్ సిటిజన్స్, వివిధ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి వుషు పోటీలకు ఎంపికయిన కొత్తపల్లి క్రీడాకారిణి

**గంభీరావుపేట, ప్రభాతవార్త:** ఈ నెల 26 నుండి జులై 1 వరకు మహారాష్ట్రలోని పూనేలో జరిగే సీనియర్స్ జాతీయ స్థాయి వుషు పోటీలకు గంభీరావుపేట మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన సాయికృప క్రీడాకారిణి ఎంపికయినట్లు వుషు కోచర్ విక్రమ్ తెలిపారు. వీరితో పాటు జిల్లాకు చెందిన మరో ముగ్గురు శ్రీనివాస్, శ్రీధర్, శ్రీనివాస్ క్రీడాకారులు జాతీయ స్థాయికి ఎంపికయినట్లు వివరించారు. ఎంపికయిన క్రీడాకారులను ఆయన అభినందించారు.



# ముదిరాజ్‌లకు పాడి కౌశిక్ రెడ్డి క్షమాపణ చెప్పాలి

**గోదావరిఖని, ప్రభాతవార్త:** ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి ముదిరాజ్‌లకు వెంటనే క్షమాపణ చెప్పాలని తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ రావుల జగదీశ్వర్ ప్రసాద్ ముదిరాజ్ డిమాండ్ చేశారు. ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి ఇటీవల హుజూరాబాద్‌లో ఏర్పాటు చేసిన అమరవీరుల స్థూపం ఆవిష్కరణలో కెసిఆర్ పథకాలు ఈ ప్రాంతం వారికి అందడం లేదని ప్రశ్నించిన సందర్భంగా చిత్రీకరించిన బండి అజయ్ అనే జర్నలిస్టును తన ఇంటికి గుండాలతో పలిపించుకొని నానా తిట్లు తిడుతూ, కొడుతూ, పిడి గుద్దుల కొట్టి, నీది ఏ కులం రా అని... ముదిరాజ్ కులమారా అని ముదిరాజ్ జాతిని మొత్తంగా తిట్టడం జరిగిందని ఆరోపించారు. ఈ వియంలో తెలంగాణ ముదిరాజ్ మహాసభ తీవ్రంగాఖండిస్తుందని, సిఎం కెసిఆర్, మంత్రి కెటిఆర్, భారాసా పారీ , పోలీస్, జ్యూడిషియల్ వ్యవస్థ సుమోటోగా తీసుకొని కేసు ఫైల్ చేసి పూర్తి న్యాయ విచారణ చేపట్టి నిందితుడుపాడి కౌశిక్ రెడ్డిని వెంటనే బర్త్ రఫ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో డాక్టం రావుల జగదీశ్వర్ ప్రసాద్, రాయశెట్టి రాజమల్లయ్య, దారబోయిన సతీష్, కాట కుమారస్వామి, గుండా కుమార్, భద్రయ్య, పి.రాజేందర్, శంకర్, శ్రీనివాస్ తదితరులున్నారు.

# కాంగ్రెస్‌తోనే అన్ని వర్గాలకు న్యాయం



**గోదావరిఖని, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని పార్టీ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ అన్నారు. 6వ డివిజన్ సప్తగిరి కాలనీలో ఆదివారం ఏర్పాటుచేసినకార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా డివిజన్‌కు చెందిన సుమారు 200 మంది కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. కాగా వారి మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పాలనలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలం అయ్యాయని, రానున్న ఎన్నికల్లో మళ్లీ కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు, నాయకులు మహంకాళి స్వామి, మారెల్లి రాజిరెడ్డి, గట్ల రమేష్, నజీమ్, పోశాల తిరుపతి, లక్ష్మిపతి, హారిఫ్, కదిర్ పాషా, సత్యప్రసాద్, రసమల్ల కిరణ్, పీక అరుణ్ తదితరులున్నారు.

# పభుత్వం అందించే సంక్షేమ పథకాలు ప్రజలలోకి తీసుకెళ్లాలి

**పెగడపల్లి - ప్రభాతవార్త :** ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు ప్రజలలోకి తీసుకెళ్లాలని జడ్పీటీసీ కాసుగంటి రాజేంధర్ రావు, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు లోక మల్లారెడ్డి అన్నారు. మండలంలోని సుద్దపల్లి గ్రామంలో ఆదివారం గ్రామ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సమావేశంలో నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు ప్రజలలోకి తీసుకెళ్లాలని, కార్యకర్తలు ఐక్యతతో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునాచ్చారు. ప్రతిపక్షాల తప్పుడు ప్రచారాలను తిప్పికొట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో నందగిరి సింగల్‌విండొ చైర్మన్ కర్ర భాస్కర్ రెడ్డి, పాల్, మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ రాజు అంజనేయులు, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బండి వెంకన్న, నాయకులు తోట మోహన్ రెడ్డి, పూల్లురి సత్యనారయణ, తిర్మని నర్సింహ రెడ్డి, సురేంధర్ రావు, ఉప్పులంచ లక్ష్మణ్, నేరెళ్ల గంగాధర్, చంద్రమౌళి, రమణారెడ్డి, షేక్ షకీల్, నలువాల లక్ష్మణ్, రాజశేఖర్ గౌడ్, సోల్లేటి సంతోష్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

